ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 140 పేజీలు : 10+4 వెల : 6.50


**ఖలిస్థాన్ టైగర్‌ఫోర్స్ చీఫ్** కెనడాలో కాల్చివేత

**నేపాల్‌లో వరదల బీభత్సం:** ఐదుగురు మృతి

5లో

## 'రా' చీఫ్‌గా రవిసిన్హా



**న్యూఢిల్లీ, జూన్ 19:** కేబినెట్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారి రవిసిన్హాను పరిశోధన విశ్లేషణ విభాగం(రా) చీఫ్‌గా కేంద్రం నియమించింది. ప్రస్తుతం చీఫ్‌గా ఉన్న సామంత్ గోయల్ ఈనెల30వ తేదీకల్లా పదవీకాలం పూర్తి కావస్తుండటంతో వైదొలుగుతున్నారు. 1988 బ్యాచ్ ఛత్తీస్‌గడ్ కేడర్ ఐపిఎస్ అధికారి అయిన సిన్హా ప్రస్తుతం ఈవిభాగంలో సెకండ్ ఇన్ కమాండ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా గడచిన ఏడేళ్లుగా ఆపరేషన్ డివిజన్‌ను ≫2

## కందుకూరు దాకా 'మెట్రో' కూత



సోమవారం తుమ్మలూరు సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

### శంషాబాద్, మహేశ్వరం మీదుగా ఏర్పాటు చేస్తాం: సిఎం కెసిఆర్ హామీ

**మహేశ్వరం నియోజకవర్గానికి 160 కోట్ల నిధులు మంజూరు.. మెడికల్ కాలేజీ కూడా..**

కాంగ్రెస్ వల్లే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల్లో జాప్యం

తుమ్మలూరు వద్ద హరితోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కెసిఆర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 19, (ప్రభాతవార్త):** రంగారెడ్డి జిల్లా ప్రాణధాయకమైన పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకం ఎప్పుడో పూర్తి అయ్యేదని, ఈ ప్రాజెక్టు పూర్తి కాకుండా కాంగ్రెసోళ్లే సుప్రీం కోర్టుకు వెళ్లడంతో జాప్యం జరిగిందని తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన పాలమూరు రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల పథకాన్ని కట్టి తీరుతామని,రాబోయే రోజుల్లోమహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు సహితం నీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చా రు. మళ్లీ అధికారంలోకి మనమే వస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్‌అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మ లూర్ వద్ద తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ≫2

**ఈసారి పోడు రైతులకూ 'రైతుబంధు'** 26 నుంచి నిధులు విడుదల 3లో

రైతులకు నీటి కోసం ఎంత ఖర్చయినా పర్వాలేదు: సిఎం 7లో



## తెలంగాణ వర్సిటీ ఇన్‌ఛార్జ్ విసిగా నవీన్ మిట్టల్

### రేపో, మాపో ఉత్తర్వులు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ విశ్వవిద్యాలయం(టియూ) ఇన్‌ఛార్జ్ ఉపకులపతిగా సీనియర్ ఐఎఎస్ అధికారి నవీన్ మిట్టల్‌ను నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వం జారీ చేయనున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ దాచేపల్లి రవీందర్ గుప్తాను రెండేళ్ల క్రితం మే 24, 2021న నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ ≫2

### దశాబ్ది ఉత్సవాల సందర్భంగా

## ఉద్యోగులకు డిఎ పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్19:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఒక డిఏ మంజూరు చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి హారీశ్‌రావు ప్రకటిం చారు. ఈ మేరకు పింఛన్లు,ఉద్యోగుల మూలవేతనంపై 2.73శాతం డిఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. 2022 జనవరి నెల నుంచి పెరిగిన డిఏ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పెరిగిన డిఏ జూన్ నెల వేతనంతో ≫2

## అవినాష్ రెడ్డికి 'సుప్రీం' తాఖీదులు

### వివేకా హత్య కేసులో సునీతా రెడ్డి పిటిషన్‌పై విచారణ



**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి సుప్రీం కోర్టు తాఖీదులు జారీ చేసింది. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడాన్ని డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టులో సవాల్ చేయడం తెలిసిందే. సునీతా రెడ్డి పిటిషన్‌ను సోమవారం నాడు సుప్రీం కోర్టు విచారించి ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు వినిపించాలని ధర్మాసనం అవినాష్ రెడ్డికి నోటీ సులు జారీ చేసింది. సిబిఐకి కూడా దీనిపై నోటీసులు జారీ అయ్యాయి. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను జూలై మూడవ తేదీకి వాయిదా వేసింది. ఇదిలావుండగా వివేకా హత్య కేసు విచారణను సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు ప్రకారం జూన్ 30వ తేదీలోపు పూర్తి చేయాల్సి వుంది. ఈ కేసు విచారణను హైదరాబా ద్ సిబిఐ నిర్వహిస్తుండడం తెలిసిందే. ఇప్పటికే గడువు పెంచిన సుప్రీం కోర్టు చివరగా రెండు నెలల క్రితం దీనిపై జూన్ 30వ తేదీ డెడ్‌లైన్‌గా విధించడం తెలిసిందే. ఈ లోగా కేసు విచారణను పూర్తిచేసి ఛార్జిషీట్ కూడా దాఖలు చేయాల్సి వుంది. సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు ఇంకా 11 రోజులే మిగిలి వుంది. ఈ లోపు వివేకా హత్య కేసు విచారణను సిబిఐ ఎట్టి పరిస్థితుల్లో అయినా పూర్తి ≫2

## 22న ఇంటింటికి బిజెపి

### ఒకే రోజు 35లక్షల కుటుంబాలను కలవనున్న నేతలు

**రాష్ట్రస్థాయి నేతలంతా తమ నియోజకవర్గాల్లో ప్రజల వద్దకు..**

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలనను పూర్తిచేసుకున్న నేపథ్యంలో బిజెపి ఈనెల 22న ఇంటింటికి బిజెపి పేరుతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. అందులో భాగంగా తెలంగాణలో ఒక్కరోజే 35 లక్షల కుటుంబాలను కలిసేలా కార్యాచరణ రూపొందించింది. పోలింగ్ బూత్ అధ్యక్షుడి మొదలు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాలలో ప్రజలను కలవనున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నాం 1గంటల వరకు ఇంటింటికి బిజెపి పేరుతో ప్రజలతో మమేకం కానుంది. రాష్ట్రంలో బిజెపికి 35 వేల పోలింగ్ బూత్ కమిటీలు ఉన్నాయి. ప్రతి పోలింగ్ కమిటీ అధ్యక్షుడు తమతమ పోలింగ్ కేంద్రం పరిధిలో ఈనెల 22న వంద కుటుంబాలను కలిసి నరేంద్రమోడి పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించడంతో పాటు ప్రజలకు కలిగిన మేలును వివరించనున్నారు. ఈ సందర్భంగా ప్రచురించి ≫2




# కందుకూరు దాకా 'మెట్రో' కూత



సోమవారం తుమ్మలూరులో మొక్కను నాటుతున్న సీఎం కెసిఆర్

≫ మంత్రుల ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి, సబితాఇంద్రారెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ.. హరిత హారం పథకం ద్వారా మొక్కల పెంపకంతో తెలంగాణ సస్యశ్యామలంగా మారిందన్నారు. మన రాష్ట్రం 2014లో వరి ధాన్యం సాగులో 15వ స్థానంలో ఉండగా 2023లో దేశంలోనే మొదటి స్థానానికి చేరుకుందన్నారు. అటవీ సంరక్షణ కోసం రాష్ట్రంలో అటవీ ప్రాంతాల్లో 25 పారెస్టు పోలీస్‌స్టేషన్లను ఏర్పాటుచేస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలతో పాటు రెండు మున్సిపాల్టీలకు, రెండు మున్సిపాల్ కార్పోరేషన్లకు కలిపి 160 కోట్ల నిధులు మంజూరు చేశారు. 65గ్రామ పంచాయతీలకు 15 లక్షల చొప్పున ప్రకటించారు. తుక్కుగూడ, జల్‌పల్లి రెండు మున్సిపాలిటీలకు 25 కోట్ల చొప్పున 50 కోట్లు కేటాయించారు. అదేవిధంగా మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పోరేషన్లకు 50 కోట్ల చొప్పున 100 కోట్లు కేటాయించారు. కృష్ణ జలాల కేటాయింపుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు వివాదం కొనసాగుతున్నప్పటికీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కృష్ణా జలాల పంపిణీలో అంతరాయం ఏర్పడితే గోదావరి నుంచి కూడా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మంచినీరు అందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. గోదావరి జలాలను గండిపేట, హిమాయత్‌కు తరలించి వికారాబాద్, షాద్‌నగర్ తదితర ప్రాంతాలకు తరలిస్తామన్నారు. రాష్ట్రంలో 100 కోట్ల ప్రత్యేక నిధులతో ప్రతి ఒక్కరికి పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. 170 అర్బన్ పార్కులు ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో 276 కోట్ల మొక్కలు నాటడం జరిగిందని, చైనా, బ్రెజిల్ దేశాలకు దీటుగా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా మొక్కలు నాటుతున్నామని కేసీఆర్ తెలిపారు. గతంలో మన రాష్ట్రం విడిపోయే సమయంలో రకరకాలుగా మాట్లాడిన వారికి నేడు తెలంగాణ రాష్ట్రం ఆయా రంగాల్లో అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరును అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే గ్రామపంచాయతీల్లో నర్సరీలు, మున్సిపల్‌లో నర్సరీలు, అర్బన్ ప్రాంతాల్లో నర్సరీలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటితో పాటు, ప్రధాన రహదారులు, పార్కులలో చెట్లను నాటుతున్నామన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పారెస్టు అధికారులు, ఆయా శాఖల అధికారుల పనితీరు ఎంతో అభినందనీయమని ముఖ్యమంత్రికేసీఆర్ కొనియాడారు. ఈ సంవత్సరంలో సహితం గ్రామపంచాయతీలకు నర్సరీల పెంపకానికి నిధులు కేటాయిస్తామని ఆయన ప్రకటించారు. ఇటీవల కొంత మంది వ్యక్తుల దాడి మరణించిన పారెస్టు అధికారి భార్యకు డిప్యూటీ తహశీల్దార్ పోస్టును ఇచ్చారు. గతంలో సహితం రూ.50లక్షల పరిహారం కూడా అందజేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్, సుదీర్‌రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దయానంద్ గుప్త, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, కెఎస్‌రత్నం, జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆయా శాఖల అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిఆర్ఎస్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ మొదలైంది: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ మొదలైందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ ఎస్, బిజెపి నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలానికి చెందిన నేతలు, కార్యకర్తలు చేరారు. పెద్ద గోల్కొండ గ్రామ బిఆర్ ఎస్ సర్పంచ్ లక్ష్మయ్య వార్డు సభ్యులు, ఎస్‌ఎఫ్‌ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆనంద్, జిల్లా కమిటీ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు ఆత్మగౌరవంతో బతకాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చ లేదన్నారు. హామీలు ఇచ్చి మరిచిపోవడం కెసిఆర్‌కు అలవాటు అన్నారు. అం దుకే కెసిఆర్‌ను సెలవు ఇచ్చి ఆయన్ను ఫాంహౌజ్‌కే పరిమితం చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కెసిఆర్‌కు చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామన్నారు. ఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరదాం అన్నారు. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజల్లో ఉండాలన్నారు. ప్రజలు ఈ సారి కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ప్రజల్లో ఉన్న వాళ్లకే సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామన్నారు. కష్టపడే వారికి పార్టీలో గౌరవం అని, రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 269153
2nd Prize Rs.7000/- 19203
3rd Prize Rs.3500/-
17910 18365 19724 22653 23249
35928 51100 70432 79850 93415
4th Prize Rs.200/-
0377 1385 3305 3490 6651 7029 8033
8756 9082 9190
5th Prize Rs.100/-
1654 5251 6168 6652 6675 7710 9016
9114 9145 9853
6th Prize Rs.50/-
0004 1221 2803 4366 6151 7897 9509
0028 1339 2883 4434 6181 7946 9576
0135 1398 2973 4637 6248 8089 9631
0371 1536 3128 4736 6254 8186 9723
0429 1687 3130 4856 6291 8193 9729
0581 1739 3290 4988 6638 8259 9787
0628 2053 3382 5092 6737 8355 9808
0712 2077 3465 5274 7001 8425 9868
0817 2089 3721 5294 7067 8720 9884
0844 2119 3945 5414 7423 8743 9912
0901 2311 3965 5460 7426 8802
0914 2615 4052 5568 7499 8827
0984 2629 4065 5601 7689 9150
0995 2684 4283 5887 7763 9445
1017 2718 4329 5996 7881 9468

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 184237
2nd Prize Rs.7000/- 42245
3rd Prize Rs.3500/-
08553 14859 22068 26538 36135
50777 54124 54502 54590 95611
4th Prize Rs.200/-
1417 1697 2248 2985 6032 6115 7182
7673 8487 9002
5th Prize Rs.100/-
1671 2758 2902 3118 3204 3429 5525
7229 7922 9557
6th Prize Rs.50/-
0032 1546 2949 4752 6470 8016 9277
0108 1548 3295 4806 6547 8022 9406
0175 1623 3728 4817 6813 8023 9424
0293 1761 3735 5379 6835 8064 9487
0422 1763 3782 5873 7093 8069 9511
0542 1855 3871 6173 7100 8090 9619
0610 1928 4009 6181 7116 8380 9877
0704 2129 4076 6192 7163 8667 9962
0752 2183 4127 6221 7196 8668 9978
0787 2325 4190 6262 7260 8690 9990
0808 2533 4316 6277 7631 8751
0830 2609 4317 6306 7752 8753
0920 2692 4400 6314 7885 8919
1235 2745 4426 6416 7906 8980
1530 2856 4729 6452 7935 9135

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:19/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 914319
2nd Prize Rs.7000/- 64920
3rd Prize Rs.3500/-
06934 07448 15135 17841 33932
39471 40739 46833 62417 77317
4th Prize Rs.200/-
2074 2296 2611 4477 4719 5648 5879
6525 6996 8388
5th Prize Rs.100/-
0547 0971 2428 4643 4963 5309 5896
6048 8400 9478
6th Prize Rs.50/-
0016 1848 3136 4221 5788 7768 8810
0159 2031 3169 4332 5919 7804 9401
0293 2037 3293 4366 5950 7853 9443
0315 2051 3300 4434 6133 7876 9610
0563 2117 3307 4483 6160 8020 9644
0577 2340 3327 4565 6358 8076 9666
0609 2487 3366 4861 6416 8101 9669
0655 2544 3425 5220 6667 8137 9901
0694 2575 3587 5273 7088 8204 9926
0878 2598 3646 5302 7219 8228 9975
0916 2716 3660 5495 7329 8237
0994 2787 3795 5540 7685 8238
1257 2867 3808 5572 7753 8326
1740 2998 4103 5698 7754 8733
1776 3066 4124 5704 7761 8762

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 247798
2nd Prize Rs.7000/- 72633
3rd Prize Rs.3500/-
04036 13261 33638 43837 43890
47150 47945 62789 87504 99369
4th Prize Rs.200/-
0241 0980 4741 5052 6592 6707 7765
8344 8695 9183
5th Prize Rs.100/-
1125 1503 2497 2540 3724 5740 8083
9395 9410 9514
6th Prize Rs.50/-
0148 1488 3026 4507 6143 7436 8758
0294 1520 3088 4709 6147 7442 8804
0337 1534 3181 5090 6165 7477 8969
0438 1541 3186 5228 6236 7517 9045
0598 1700 3196 5422 6354 7713 9085
0858 1917 3208 5493 6395 7715 9217
0904 1950 3257 5511 6448 7775 9402
0998 1974 3316 5537 6563 7911 9428
1067 2348 3358 5577 6605 7922 9491
1128 2673 3505 5582 6709 8099 9839
1131 2775 3579 5734 6719 8105
1196 2853 3867 5929 6882 8308
1226 2869 4201 5994 6891 8334
1286 2882 4263 6013 6949 8608
1400 2928 4472 6122 7373 8636

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 636405
2nd Prize Rs.7000/- 65572
3rd Prize Rs.3500/-
11452 20740 27950 38944 56288
58552 59156 77836 79334 79551
4th Prize Rs.200/-
0718 1332 1361 1790 2878 2978 5595
7808 8424 8579
5th Prize Rs.100/-
0373 1628 1837 2274 2816 3195 3327
3955 4470 8924
6th Prize Rs.50/-
0196 2011 3286 4833 6271 7654 8823
0240 2403 3370 5230 6325 7728 8897
0326 2440 3531 5259 6345 7768 8971
0339 2603 3542 5283 6386 7783 9009
0738 2642 3555 5379 6498 8242 9225
0808 2691 3650 5412 6503 8371 9275
0877 2833 3710 5420 6555 8493 9313
0902 2903 3745 5514 6588 8512 9550
0956 2915 4115 5543 6646 8555 9743
1113 2942 4371 5738 6652 8598 9943
1151 2947 4419 5980 6737 8712
1352 3010 4500 6051 7034 8734
1467 3211 4606 6119 7088 8798
1504 3214 4672 6120 7271 8805
1795 3274 4730 6123 7387 8814

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 233846
2nd Prize Rs.7000/- 91671
3rd Prize Rs.3500/-
29139 47872 48227 56265 59648
73896 81798 84917 92294 95083
4th Prize Rs.200/-
1711 3412 3541 3665 3921 4815 6552
7308 7911 9772
5th Prize Rs.100/-
0436 0978 1529 2524 3131 3381 4693
5457 8244 8656
6th Prize Rs.50/-
0057 1522 3353 4845 6769 7741 9292
0145 1546 3484 5169 6824 7749 9410
0195 1810 3557 5219 6882 7758 9414
0339 1819 3663 5300 6906 7773 9476
0412 1999 3713 5431 6979 7789 9477
0445 2029 3817 5602 6991 8015 9582
0676 2468 4137 5687 7094 8258 9641
0730 2595 4192 5813 7113 8362 9712
0734 2679 4468 5815 7186 8659 9774
0764 2748 4517 5840 7332 8684 9874
0995 2798 4655 5956 7356 8748
1042 2902 4656 5994 7445 8844
1104 2923 4733 6060 7474 8849
1275 2968 4745 6136 7659 8888
1333 3223 4792 6729 7663 9237

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 414173
2nd Prize Rs.7000/- 56662
3rd Prize Rs.3500/-
03470 07614 14947 16260 48805
53782 55695 63917 81218 85917
4th Prize Rs.200/-
0483 0859 0953 1918 2279 2479 2579
2676 3854 4268
5th Prize Rs.100/-
1234 1296 2359 3450 6061 6208 6294
7158 7162 8655
6th Prize Rs.50/-
0093 1290 3081 4778 6186 7263 9176
0122 1647 3101 4811 6280 7403 9225
0266 1754 3781 4870 6295 7605 9267
0303 1939 3820 5108 6306 7715 9272
0416 2144 3921 5242 6382 7865 9389
0425 2219 4034 5272 6483 8046 9624
0517 2252 4055 5379 6588 8049 9678
0585 2367 4122 5508 6609 8419 9886
0600 2517 4308 5554 6693 8696 9901
0616 2598 4487 5631 6695 8765 9980
0624 2623 4568 5770 6718 8926
0770 2727 4586 5882 6944 9066
0828 2758 4600 6042 7060 9103
1198 2961 4631 6063 7215 9123
1289 3035 4774 6119 7226 9131

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 744477
2nd Prize Rs.7000/- 39517
3rd Prize Rs.3500/-
18665 25687 43094 44968 49926
56973 59176 81939 86520 89970
4th Prize Rs.200/-
1412 1632 2127 3502 5681 5887 6225
6908 8007 8713
5th Prize Rs.100/-
1140 1702 1792 1799 1889 2095 2455
2500 8770 9331
6th Prize Rs.50/-
0043 1747 2799 4198 5480 7486 9362
0263 1759 3256 4202 5584 7490 9440
0293 1766 3310 4455 5608 7770 9464
0394 1858 3464 4723 5936 7784 9468
0486 1879 3515 4840 6094 8012 9469
0495 1972 3561 4984 6105 8029 9482
0624 2029 3564 5070 6142 8230 9490
0632 2036 3703 5125 6192 8301 9564
0932 2044 3727 5130 6227 8415 9852
1011 2123 3912 5219 6593 8511 9890
1107 2218 3947 5273 6622 8845
1256 2270 3965 5278 7289 9135
1364 2461 4089 5285 7291 9165
1453 2554 4123 5309 7376 9275
1497 2642 4139 5347 7478 9289

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 336486
2nd Prize Rs.7000/- 28655
3rd Prize Rs.3500/-
00623 07480 21431 30930 60980
67109 74216 75695 79099 81167
4th Prize Rs.200/-
2219 3050 5190 6228 7080 7293 7498
8884 9502 9505
5th Prize Rs.100/-
1138 2507 3741 3881 4219 5575 6020
6072 6585 8769
6th Prize Rs.50/-
0089 1378 2816 4611 5806 7328 8422
0090 1427 2914 4612 5911 7349 8497
0143 1581 2996 4766 5944 7415 8543
0264 1667 3025 4797 5962 7508 8766
0296 1679 3129 4832 5989 7517 8880
0381 1739 3204 4873 6018 7618 8972
0408 1828 3330 4893 6143 7640 9105
0417 1884 3439 5006 6313 7641 9365
0599 1938 3849 5145 6341 7771 9690
0600 1998 3865 5158 6379 7919 9931
0721 2006 3909 5191 6402 8079
0787 2105 4172 5247 6581 8109
1029 2111 4370 5441 6765 8247
1081 2280 4428 5477 6927 8377
1310 2374 4604 5532 7095 8403

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 845729
2nd Prize Rs.7000/- 37357
3rd Prize Rs.3500/-
01809 03377 10633 13443 27694
37710 39005 41488 44090 93854
4th Prize Rs.200/-
1371 1582 1826 3833 4796 4884 6012
6581 7657 9217
5th Prize Rs.100/-
0970 4636 4734 4816 7129 7802 7910
8187 9846 9982
6th Prize Rs.50/-
0010 1688 2893 4397 5899 7052 8919
0019 1804 3031 4581 5924 7070 8929
0039 1813 3079 4589 5929 7353 9016
0111 1993 3095 4809 6151 7396 9049
0178 2063 3383 4859 6204 7613 9342
0210 2298 3434 5063 6209 7643 9398
0230 2329 3542 5075 6409 7646 9578
0298 2455 3576 5340 6528 7688 9722
0550 2467 3679 5406 6555 7734 9801
1108 2546 3699 5543 6662 7864 9946
1163 2585 3926 5625 6701 8112
1292 2685 4028 5711 6874 8184
1408 2719 4153 5765 6888 8228
1410 2736 4354 5771 6909 8458
1600 2785 4368 5875 7030 8589

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 952978
2nd Prize Rs.7000/- 85241
3rd Prize Rs.3500/-
17541 28430 28946 39211 41722
52184 63812 74205 85909 96305
4th Prize Rs.200/-
0536 0561 1111 5081 6632 7372 7729
8245 9503 9937
5th Prize Rs.100/-
0238 0751 2165 2439 3181 3194 5646
5722 7311 8652
6th Prize Rs.50/-
0078 2131 3405 4911 6397 7126 8776
0181 2158 3409 5092 6409 7159 9139
0333 2171 3474 5123 6539 7327 9184
0358 2206 3614 5148 6628 7338 9210
0440 2365 3633 5238 6642 7494 9276
0455 2455 3657 5272 6695 7590 9492
0607 2683 3937 5473 6713 7833 9567
0826 2738 3939 5720 6885 8301 9583
0945 2773 3958 5742 6894 8307 9711
1167 2919 4021 5828 6898 8337 9977
1407 3090 4075 5842 6919 8407
1494 3096 4199 6003 6938 8456
1808 3179 4537 6036 6951 8481
1873 3387 4642 6196 6992 8495
2042 3388 4836 6332 7067 8614

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 173132
2nd Prize Rs.7000/- 51643
3rd Prize Rs.3500/-
16498 27466 38287 49605 51176
62815 73570 84423 95463 95978
4th Prize Rs.200/-
2961 3196 4269 5879 7892 7943 8948
9103 9859 9966
5th Prize Rs.100/-
0104 0602 3003 3239 3602 4156 4422
4630 7430 9525
6th Prize Rs.50/-
0052 1820 2579 3988 5468 7426 8571
0094 1902 2616 4046 5472 7523 8593
0250 1939 2711 4088 6024 7660 8898
0351 1940 2955 4387 6045 7715 9308
0483 2042 3037 4418 6151 7716 9450
0577 2216 3054 4487 6161 7836 9454
0717 2233 3176 4766 6205 7992 9595
0727 2288 3227 4810 6282 8007 9618
0758 2405 3383 4880 6658 8131 9885
0969 2442 3606 4914 6712 8216 9962
1360 2463 3620 4923 6830 8292
1361 2522 3767 5132 7135 8439
1384 2525 3776 5176 7167 8444
1733 2531 3833 5190 7182 8451
1740 2553 3944 5299 7403 8523

# మిగతా 146మందిపైనా 'ఉపా' ఉపసంహరించాలి

## నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొ.హరగోపాల్




**హైదరాబాద్, జూన్ 19,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పౌర ప్రజాస్వామిక హక్కులు కాలరాయబడుతూ ,ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి నిర్బంద చట్టాలను ప్రభుత్వాలు ఎడాపెడిగా ఉపయోగిస్తున్నాయని నిర్బంద వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొ.జి.హరగోపాల్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తాడ్వాయి కేసులో 6గురిపై మాత్రమే 'ఊపా' కేసు ఎత్తివేశారని మిగితా 146మంది కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా ప్రజాసంఘాల నాయకులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేసి ఉపా చట్టాన్ని రద్దు చేయాలన్నారు. రాజ్యాగంలోని ఆర్టికల్19 ప్రకారం లభించిన భావప్రకటన స్వేచ్ఛను హరిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీని రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. చట్టబద్దంగా, రాజ్యాంగ పరిధిలో పనిచేసే వ్యక్తులను, సంస్థలను ఇబ్బందిపెట్టేందుకు 'చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం' ఊపాను పనిముట్టుగా వాడుతున్నారన్నారు. ఈనేపథ్యంలోనే ఊపా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా హక్కుల రక్షణకై ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తూ జూన్ 21 నుంచి 25వరకు సిఎం,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులకు వినతిపత్రాలు, జూన్ 26నుంచి 29వరకు జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తామని 30న హైదరాబాద్‌లో ప్రజాస్వామిక వాదులు,రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలతో బహిరంగసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కో కన్వీనర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,ఎం.రాఘవాచారి, కె.రవిచందర్, ప్రొఫెసర్ పద్మజా షా, నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వర్సిటీ ఇన్‌ఛార్జ్ విసిగా నవీన్ మిట్టల్

≫ యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం యూనివర్సిటీలో పలు వివాదస్పద నిర్ణయాలను వీసీ తీసుకున్నారు. రెండేళ్ల కాలంలో సుమారు 5 మంది రిజిస్ట్రార్లు మారారు. కొద్ది రోజుల క్రితం కూడా వీసీకి, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కి మధ్య గొడవ జరుగుతూనే ఉంది. ఈసీలో ఎక్కువ మంది వీసీ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నారు. యూనివర్సిటీలో కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించే క్రమంలో అవినీతి జరిగిందని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈసీ తరపున యూనివర్సిటీలో జోక్యం చేసుకోవల్సి వచ్చింది. వీసీ లేకుండానే ఈ మధ్య వర్సిటీ ఈసీ జరిగింది. అందులో ఒక ప్రొఫెసర్‌కు రిజిస్ట్రార్‌గా బాధ్యతలు ఇవ్వాలని ఈసీ నిర్ణయించింది. ఈసీ నిర్ణయించిన వ్యక్తిని కాదని వీసీ మరొక ప్రొఫెసర్‌ను రిజిస్ట్రార్‌గా నియమించారు. దీతో బాధ్యతలు తీసుకునే క్రమంలో ఇద్దరి మధ్య పోటీ జరిగింది. ఇలా ఈసీకి, వీసీకి మధ్య అంతరం పెరుగుతూనే వస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం వీసీ ఏకంగా ఒక ప్రైవేటు డిగ్రీ కాలేజీకి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రూ. 50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. దీంతో వీసీని ఏసీబీ కోర్టు ముందు హాజరుపరచి తరువాత కోర్టుకు తీసుకెళ్లారు. వీసీని అరెస్టు చేసి కోర్టుకు తరలించి 48 గంటలు దాటిపోయింది. ఎవరైనా ఏసీబీ కేసులోగానీ ఇతర ఏ కేసులో గానీ అరెస్టు అయి కోర్టుకు వెళితే సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి సస్పెండ్ అయినట్టుగానే భావించాల్సి ఉంటుందని సర్వీస్ నిబంధనలు చెబుతున్నాయని యూనివర్సిటికీ చెందిన సీనియర్ ప్రొఫెసర్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వీసీగా ఉన్న రవీందర్ గుప్తా జైలుకెళ్లి 48 గంటలు దాటిపోయిన నేపథ్యంలో అతను ఆటోమేటిక్‌గా సస్పెండ్ అయినట్టుగానే భావించాల్సి వస్తుంది. కాబట్టి ప్రస్తుతం ఉన్న వీసీ జైలుపాలైన నేపథ్యంలో యూనివర్సిటీకి కొత్తవారిని ఇన్‌ఛార్జ్ వీసీగా నియమించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో యూనివర్సిటీలో జరుగుతున్న అన్ని విషయాలు అవగాహన ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్‌కు తెలంగాణ యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ వీసీగా నియమించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నవీన్ మిట్టల్‌ను ప్రస్తుతం ఏదో ఒక యూనివర్సిటీ వీసీకి అదనపు బాధ్యలు ఇస్తే.. వారి తీసుకోవచ్చు లేదా.. వ్యతిరేకించవచ్చు. ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితుల్లో వీసీలు ఎవరు కూడా తెలంగాణ యూనివర్సిటీకి ఇన్‌ఛార్జ్ వీసీగా వెళ్లడానికి సిద్ధపడక పోవచ్చు. కాబట్టి యూనివర్సిటీ గురించి పూర్తి అవగాహన ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్‌కు ఇన్‌ఛార్జ్ వీసీగా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఒకటి, రెండు రోజులోలన వెలువడే అవకాశం ఉన్నట్టు తెలిసింది.




మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై సోమవారం న్యూఢిల్లీలో నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

# అవినాష్ రెడ్డికి 'సుప్రీం' తాఖీదులు

≫ చేయాల్సి వుంది. ఇదే విషయాన్ని సోమవారం వివేకా తనయ సునీతారెడ్డి తరపు న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా సుప్రీం కోర్టుకు గుర్తు చేశారు. అవినాష్‌కి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను ఈలోగా రద్దు చేయాలని ఆయనకోరారు. అయితే సిద్దార్థ్ లూ థ్రా అభ్యర్థను సుప్రీం కోర్టు పరిగణలోకి తీసుకోకుండా విచారణను వాయిదా వేయడంతో పాటు దీనిపై చీఫ్ జస్టిస్ బెంచ్ ముందు లిస్ట్ చేయాలని ఆదేశించింది.

# ఉద్యోగులకు డిఎ పెంపు

≫ కలిపి ఇవ్వనున్నట్లు ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో 7.28 లక్షల మంది ఉద్యోగులు,పింఛనర్లకు లబ్ది చేకూరనున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. డిఎ పెంపుతో రాష్ట్ర ప్రభుత్వంపై నెలకు రూ.81.18 కోట్లు, ఏడాదికి రూ.974.16 కోట్ల భారం పడనుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పెంచిన డిఎ ప్రకారం రూ.1380 కోట్ల ఏరియర్స్‌ను ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

# రైతుల చెంతకే రైస్ మిల్లులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

## రూ. 2 వేల కోట్ల ఖర్చుతో బృహత్ కార్యక్రమం.. త్వరలో సిఎం కెసిఆర్ శంకుస్థాపన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్19:** వరి ధాన్యాన్ని బియ్యం, నూనె వంటి పలు రకాల ఉత్పత్తులుగా మార్చె ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను జిల్లాల వారీగా ఏర్పాటు చేస్తామని, వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకున్న తెలంగాణ రైతాంగాన్ని తమ ఉత్పత్తులను విశ్వవిఫణిలో విక్రయించి మరిన్ని లాభాలు అర్జించే స్థాయికి చేరుస్తామనీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. ఈ దిశగా, వరి ధాన్యాన్ని ప్రాసెసింగ్ చేసే ప్రపంచ ప్రఖ్యాత రైస్ మిల్ కంపెనీ జపాన్‌కు చెందిన సటేక్ కార్పొరేషన్ ప్రతినిధులతో సోమవారం సచివాలయంలో సిఎం కెసిఆర్ చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసనరిస్తున్న వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణలో వరి ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగి, దేశంలో నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నది. ఈ నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా,వారు పండించిన పంటకు లాభాలను ఆర్జించి పెట్టె మార్కెటింగ్ విధానాలను అమలు చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రైతాంగానికి ప్రభుత్వ శుభవార్తను అందించింది. రైతుల కష్టాలను తొలగించేందుకు ఇప్పటికే వారికి అందుబాటులోకి పంట కొనుగోలు కేంద్రాలను తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పండిన పంటకు లాభాలార్జించి పెట్టేందుకు రైస్ మిల్లులు వంటి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను మరిన్నింటిని అందుబాటులోకి తేనున్నది. ఈనేపథ్యంలో సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్‌లో విశ్వవిపణిలో వరి ధాన్యం నుంచి తయారు చేసే పలు రకాల ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను అనుసరించి మార్కెట్‌ను విస్తరించే బాధ్యత కూడా కార్పొరేషన్ చేపట్టడం వంటి కీలక నిర్ణయాలను సిఎం కెసిఆర్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో తీసుకున్నారు. తద్వారా రాష్ట్రంలో పండే వరి పంటను మార్కెట్ చేయడం ద్వారా రైతులను శావుకారులుగా మార్చే బృహత్ కార్యాన్ని సివిల్ సప్లైస్ శాఖ చేపట్టనున్నది. ఏర్పాటు చేయనున్న రైస్ మిల్లులకు అనుసంధానంగా రైస్ బ్రాన్ ఆయిల్ ఉత్పతి చేసే మిల్లులను కూడా ఏర్పాటు చేయనున్నారు. అదే సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న ధాన్యపు నిల్వల కోసం మరిన్ని గోదాములను ఈ మిల్లులకు అనుసంధానంగా నిర్మిస్తారు. ప్రతి జిల్లాలో గంటకు 60 టన్నులు,120 టన్నుల బియ్యాన్ని ఆడించే అత్యంత ఆధునిక సాంకేతికతో కూడిన రైస్ మిల్లులను ఏర్పాటు చేయనునున్నామని సిఎం కెసిఆర్ వివరించారు. దాదాపు రెండు వేల కోట్లకు పైగా ఖర్చుకానున్న ఈ బృహత్ కార్యానికి ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరలో శంకుస్థాపన చేయనున్నారు.

## వారం - వర్జ్యం

**20-6-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె మృగశిర
విదియ ఉ.10-57; పునర్వసు రా.09-06
వర్జ్యం ఉ.08-02 ల 09-46
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** సామాన్య ధన లాభం.కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. వృత్తి రంగాల్లో వున్నవారికి ఆశాజనకం.

**కర్కాటకం:** విలువైన వస్తువులు కొనుగోలు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**సింహం:** పదోన్నతి సూచనలున్నాయి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**ధనుస్సు:** ప్రశాంతత కరువవుతుంది. సామాన్య ధన లాభం.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగం లభిస్తుంది.

**మీనం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'రా' చీఫ్‌గా రవిసిన్హా

≫ కూడా పర్యవేక్షిస్తున్నారు. సిక్కు ఉగ్రవాదం, మణిపూర్‌లో జాతుల వైరం వంటి తక్షణ సవాళ్లమధ్య ఆయన రాచీఫ్‌గా నియమితులయ్యారు. సామంత్ తర్వాత రెండేళ్లపాటు రవి ఈ పదవిలో కొనసాగుతారు. జమ్ము కాశ్మీర్, ఈశాన్యం, వామపక్ష విభాగం ఉగ్రవాదం వంటి అంశాల్లో మంచి అవగాహన ఉన్న అధికారి. రా విభాగంకు సమాంతరంగాపనిచేస్తున్న ఇంటెలిజెన్స్ బ్యూరో దేశీయ నిఘా వ్యవహారాలుచూస్తుంది. తెరవెనుక ఆపరేషన్లతో నడిచే ఈ విభాగాన్ని సిన్హా బ్యాచ్‌మేట్ తపన్‌డేకా పర్యవేక్షిస్తున్నారు. ఐబికి సుదీర్ఘకాలంగా ఆయనే చీఫ్‌గా ఉన్నారు. రా విభాగంలో ఆధునిక టెక్నాలజీని జోడించి రహస్యసమాచారం సేకరించడంలో అందెవేసిన చేయిగా మారారు. మానవ వనరులతోపాటు టెక్నాలజీనికూడాజోడించి సమాచార విశ్లేషణలో సంస్కరణలు తీసుకువచ్చారని చెపుతున్నారు. అత్యంత సాదాసీదాగా కనిపించే రవిసిన్హా ఇంటెలిజెన్స్ విభాగంలో అత్యంత ప్రతిష్ట కలిగిన వ్యక్తి. జమ్ముకాశ్మీర్; ఈశాన్యం, వామపక్ష ఉగ్రవాదం వంటి అంశాల్లో ఆయనకు మంచి అనుభవం ఉందని చెపుతున్నారు. ప్రస్తుత చీఫ్ సామంత్‌కుమార్‌గోయల్ 1984 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. పంజాబ్‌కేడర్‌నుంచి వచ్చారు. పదవీకాలం పూర్తికావడంతో ఈనెల 30వ తేదీ దిగిపోతున్నారు. 2001లో చేరిన ఆయన సుదీర్ఘకాలం పనిచేసారు. 2019లో ఏజెన్సీ చీఫ్ బాధ్యతలుచేపట్టారు. రెండుసార్లు పదవీకాలం పొడిగించారు. రావిభాగానికి నాలుగేళ్ల పనిచేసారు. బాలాకోట్ వైమానికదాడుల ప్రణాళికలో కీలకంగా వ్యవహరించారు. పుల్వామా దాడికి ప్రతిగా 2019లో జరిగిన బాలాకోట్ దాడుల వ్యూహకర్త అని సీనియర్ అధికారులు చెపుతుంటారు.

# ఇంటింటికి బిజెపి

≫ కరపత్రాలను ఇంటింటికి పంచనున్నారు. దీంతో పాటు స్టిక్కర్లను అంటించనున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని చైతన్యపురి, విద్యానగర్ కాలనీలలో పర్యటించనున్నారు. స్వయంగా ఇంటింటికి వెళ్లి మోడి ప్రభుత్వ విజయాలను, ప్రజలకు జరిగిన మేలును వివరించడమే కాకుండా కరపత్రాలను సైతం అందజేయనున్నారు. అట్లాగే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహా రాష్ట్రానికి చెందిన జాతీయ నాయకులు, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపిలంతా ఆ రోజు తమతమ నియోజకవర్గాలలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పర్యటించి ఒక్కొక్కరు వంద కుటుంబాలను కలవనున్నారు. మహాజనసంపర్క్ యాత్రలో భాగంగా ఈనెల 22 నుంచి 30వ తేది వరకు ఇంటింటికి బిజెపి పేరుతో బిజెపి నాయకులు, కార్యకర్తలంత తెలంగాణలోని ప్రతి కుటుంబాన్ని కలిసి నరేంద్రమోడి పాలనను వివరించడంతో పాటు ప్రచురించిన కరపత్రాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సాహిత్య పురస్కారానికి డాక్టర్ ఎన్ గోపి ఎంపిక



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 19:** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారానికి ఆచార్య ఎన్ గోపి ఎంపికయ్యారు. సాహిత్యంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన సాహితీమూర్తులకు భారత జాగృతి ఈ అవార్డు ఇవ్వనుంది. అవార్డును ఈ సంవత్సరం ప్రారంభించగా తొలి అవార్డును ఎన్ గోపి అందుకోనుండటం విశేషం. గోపి ఇప్పటికే 56 పుస్తకాలు రచించగా అందులో 26 కవితా సంకలనాలు, 7 వ్యాస సంకలనాలు, 5 అనువాదాలు కాగా మిగతావి ఇతరాలు ఉన్నాయి. వారి రచనలు అన్ని భారతీయ భాషలలోకి అనువాదం అవడంతో పాటు జర్మన్, పర్షియన్,రష్యన్ వంటి భాషల్లోకి అనువాదం అయ్యాయి. వీరు తెలుగు యూనివర్సిటీకి వీసీగా వ్యవహరించడంతో పాటు కాకతీయ,ద్రవిడ యూనివర్సిటీలకు ఇన్‌చార్జి వీసీగా సేవలందించారు. జూన్ 21న ఉదయం ఆబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో జరిగే కార్యక్రమంలో భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఇతర పెద్దల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయనున్నారు.

## భారత్ విమానయాన రంగంలోకి అమెరికా దిగ్గజం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన ఎస్ఎస్ ఏవి యేషన్ సంస్థ భారతదేశంలో తమ సేవలు అందించేందుకు సన్నద్ధమైంది. ఏమియేషన్ రంగంలో ప్రయాణికులకు సరికొత్త అనుభూతులు కలిగించే విధంగా ఎస్ఎస్ ఏవి యేషన్ ప్రణాళికలు రూపొందించింది. ఈ నేపథ్యంలో భారతదేశంలో తమ సేవలు అందించేందుకు ఇక్కడి ట్రూజెట్ సంస్థలో 85శాతం వాటాను కొనుగోలు చేసింది. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎస్ ఏవియేషన్ సంస్థ చైర్మన్ డాక్టర్ మొహమ్మద్ అలీ, వైస్‌చైర్మన్ ఈశాఅలీ, ట్రూజెట్ వ్యవస్థాపకుడు వి.ఉమేష్ పాల్గొని రెండు సంస్థల ఒప్పందం,వ్యాపార విస్త రణలపై తమ అభిప్రాయాలను తెలిపారు. ఈసందర్భంగా చైర్మన్ డాక్టర్ మొహమ్మద్ అలీ మాట్లాడుతూ భారత్‌లో తాము సేవలు ప్రారంభించే తరుణంలో ముందుగా డొమెస్టిక్ సెక్టార్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. మెట్రోనగరాలైన న్యూఢిల్లీ, కోల్‌కతా, హైద రాబాద్‌లలో తొలుత ప్రారంభం అవుతాయని ఆ తర్వాత దేశంలోని అన్ని మహానగ రాలకు విస్తరిస్తామన్నారు. ఏ320 ఏయిర్‌బస్‌లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉంటాయని భారత ఆకాశమార్గాలల్లో వాతావరణం, ఎయిర్‌ట్రాఫిక్‌లకు అనుకూలంగా ప్రయాణించే టెక్నాలజీని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు.

## మీ సహనం, నిజాయితీ అందరిలో స్ఫూర్తి

### రాహుల్‌కు జన్మదిన వేడుకులు తెలిపిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దేశ ప్రజల కోసం మీరు చేస్తున్న అలుపులేని పోరాటం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మీ సహనం, నిజాయితీ అందరిలో స్ఫూర్తి నింపుతూనే ఉండాలన్నారు. మీరు ఎల్లప్పుడు సుఖ సంతోషాలు, ఆరోగ్యంతో ఉండాలని ఆశిస్తున్నట్ల ట్వీట్ చేశారు.

## రేపటి నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మూల్యాంకనం ప్రారంభం

### నేటితో బ్రిడ్జి కోర్సు పరీక్షలు పూర్తి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగియడంతో రేపటి(బుధవారం) నుంచి మూల్యాంకనంను ప్రారంభించనున్నారు. ఈ నెల 12 నుంచి 17 వరకు ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలు జరగగా.. సోమవారం బ్రిడ్జి కోర్సు పరీక్షలు జరిగాయి. మంగళవారంతో అవి కూడా ముగియనున్నాయి. దీంతో బుధవారం నుంచి జవాబుపత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో జనరల్ క్యాంపులతోపాటు ఒక ఒకేషనల్ విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం కేంద్రాన్ని కొనసాగించనున్నారు. మూల్యాంకనాన్ని జులై మొదటి వారంలో పూర్తి చేయనున్నారు. జులై రెండో వారంలో ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించడం లేదు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 933 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 2,70,583 మంది విద్యార్థులు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,41,742 మంది కలిపి మొత్తంగా 4,12, 325 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా విద్యాదినోత్సవం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నేడు(మంగళవారం) విద్యా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి తన నియోజకవర్గంలో ఉదయం 'మన ఊరు- మన బడి' కార్యక్రమంలో పూర్తి చేసిన పాఠశాలను ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొననున్నారు. విద్యా దినోత్సవం సందర్భంగా నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అల్పాహారంగా రాగి జావను అందించనున్నారు. అలాగే ఇప్పటికే 'మన ఊరు- మన బడి' పథకంలో మొదటి విడతలో పూర్తయిన 1000 ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించనున్నారు. నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రార్థనా సమయానికి ముందు విద్యార్థులకు పావులీటర్ రాగి జావను అందించనున్నట్టు మంత్రి తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలోని 28,606 పాఠశాలల్లోని 25,26,907 మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. 'మన ఊరు- మన బడి', 'మన బస్తీ-మన బడి' కింద సకల వసతులతో ఆధునీకరించిన 1000 ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారం భించనున్నారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 16,27,457 మంది విద్యార్థులకు మూడేసి చొప్పున వర్క్ బుక్స్‌ను, 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 12,39,415 మంది విద్యార్థులకు సబ్జెక్టుకు ఒక్కో నోట్‌బుక్‌ను అందిం చనున్నారు. 20వేల మంది ఉపాధ్యాయులకు లాప్‌ట్యాప్‌లను రవీంద్రభారతి కార్యక్రమంలో అందించనున్నారు. 1600 పాఠశాలల్లో నిర్మితమైన 4,800 డిజిటల్ తరగతులను ప్రారంభిస్తారు. విద్యాదినోత్సవంలో భాగంగా విద్యా రంగంలో సాధించిన విజయాలను వివరిస్తారు. రాష్ట్ర అవత రణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 10వేల గ్రంథా లయాలను ప్రారం భిం చేందుకు ఏర్పాట్లు చేశారు. రూ. 190 కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 26 లక్షల మంది విద్యార్థులకు రూ. 150 కోట్లతో ఒక్కో విద్యార్థికి రెండేసి జతల యూనిఫామ్స్‌ను కూడా ఇవ్వనున్నారు.

> **మధ్యాహ్నం రవీంద్రభారతిలో రాష్ట్ర కార్యక్రమం**
> **నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారంగా రాగిజావ**
> **'మన ఊరు-మన బడి'లో పూర్తయిన 1000 పాఠశాలలు ప్రారంభం**

# మైలార్‌దేవ్‌పల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

### ఇద్దరు యువకులు అరెస్ట్ .. ఇంజక్షన్లు స్వాధీనం

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 19, ప్రభాతవార్త :** ఎటువంటి మెడికల్ లైసెన్స్ లేకుండ అక్రమంగా డ్రగ్స్‌కు సంబంధిన ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు మంగలవారం అరెస్ట్ చేశారు. ఇద్దరు నింధితులు నుంచి మెఫెంటెర్మైన్ సల్ఫైటె ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. మంగల్‌హాట్ ప్రాంతానికి చెందిన నితిష్ సింగ్ (35) ఆసిఫ్‌నగర్‌లో జిమ్ నిర్వహిస్తున్నాడు. కాగా మంగళ్‌హాట్‌కు చెందిన రాహుల్ (30)తో కలిసి నితీష్‌సింగ్ డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. 18న మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని దుర్గానగర్ చౌరస్తా వద్ద నితీష్,రాహుల్ కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందటంతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శైలజరాణి,మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధులు కలిసి నితీష్‌ను పట్టుకున్నారు. కాగా రాహుల్ పరారీలో ఉన్నాడు. నిందితుడు నుంచి 126 మెఫెంటీర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లు, సిరంజీలు, ఒక వివో స్మార్ట్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణగుట్ట బార్కస్‌కు చెందిన సోహెల్ నహిదీ (30) జిమ్‌ను నిర్వహిస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో వట్టెపల్లి రైల్వే గేటు సమీపంలో డ్రగ్స్ విక్రయించటానికి ప్రయత్నిస్తున్న సమయంలో పహిదీని పోలీసులు పట్టు కున్నారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నింధితుడు అహ్మద్ ఖురేషీ అక ్కడ నుంచి పరారీ అయ్యాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న బ్యాగులో ఉన్న 61 మెఫెంటీర్మైన్ సల్ఫైట్ ఇంజక్షన్స్ వైల్స్ (ఫింక్) 61,మెఫెంటీర్మైన్ సల్ఫైట్ ఇంజక్షన్స్ వైల్స్ ఆకుపచ్చ 101,ఏడు మెఫెంటీర్మైన్ సల్ఫైట్ ఇంజక్షన్లను పోలీసులు స్వాధీనం చేసుకుకున్నారు. మెఫంటెర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్ మూడు వందల రూపాయలకు కొనుగోలు చేసి 700 నుంచి 1000 రూపాయలు వరకు విక్రయిస్తున్నారు. వైద్యులు సూచనలు మేరకు ఈ ఇంజక్షన్లు వాడాలి. కాగా ఈ ఇంజక్షన్ వల అదనపు సామర్ధ్యంతో ఎక్కువ సమయం వరకు జిమ్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇంజక్షన్ తీసుకోవటం వల్ల రక్త ప్రసరణ పెరిగి గుండెపోటుతో జిమ్‌చేసే వారు హఠాత్తుగా మరణించే ప్రమాదం ఉంది. కాగా డ్రగ్స్ విక్రయిస్తున్న నితీష్ సింగ్,సోహెల్ నహిదీని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మీడియా సమావేశంలో రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సిఐ మధుతోపాటు పలువురు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి కేసు వివరాలను వెల్లడిస్తున్న దృశ్యం

# 26 నుంచి రైతుబంధు నిధుల విడుదల

### ఈసారి పోడు రైతులకూ 'రైతుబంధు' : కెసిఆర్ నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 19:** అన్నదాతలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రాష్ట్రంలోని అర్హులైన రైతుల ఖాతాల్లో వానాకాలం పంట పెట్టుబడి కింద రైతుబంధు నిధులను జూన్ 26 నుంచి జమ చేయనున్నట్లు రాష్ట్ర సర్కార్ వెల్లడించింది. రైతుబంధు నిధుల విడుదలకు సంబంధించి సోమవారంనాడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాలు జారీ చేశారు. రైతుబంధు నిధులను రాష్ట్ర రైతాంగానికి ఎప్పటిలాగే నేరుగా వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని, అందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈమేరకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సిఎం కెసిఆర్ ఆదేశించారు. తక్కువ విస్తీర్ణం ఉన్న వారితో ప్రారంభించి రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని వారి బ్యాంకుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

**ఈసారి పోడు రైతులకూ రైతుబంధు**

ఈసారి పోడు రైతులకూ రైతుబంధు ఇవ్వాలని సిఎం నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 24 నుంచి గిరిజనుల పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో పట్టాల పంపిణీ కార్యక్రమం పూర్తయిన అనంతరం,పట్టాలు పొందిన రైతులకు రైతుబంధు అందేలా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. ఈ సీజన్‌లో పంట పెట్టుబడి సాయం కింద రైతులకు రూ.7500 కోట్లకు పైగా సాయం అందించనున్నారు. పోడు పట్టాల పంపిణీ అనంతరం సాయం మొత్తం పెరగనుంది.

రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు,రైతుల ఆదాయం సమకూర్చేందుకు, అప్పుల ఊబిలో అన్నదాతలు కూరిపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి 2018-19 ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకం(రైతుబంధు) అమలు చేయాలని ప్రతిపాదించింది. ప్రతి సీజన్‌లో రైతుకు ఎకరానికి రూ.5వేలు వారి ఖాతాలో వేస్తుంది. ఇప్పటి వరకు 10 విడుతలుగా రాష్ట్రంలో ఉండే రైతులకు రూ.65వేల కోట్లు ఇచ్చినట్లు ప్రభుత్వం వెల్లడించింది. రైతుబంధు పథకాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో కర్షకులకు ప్రతి విడతలో కచ్చితంగా నగదు జమా అయేట్లుగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటఉుంది. కరోనా సమయంలోను రైతుబంధు పథకం నిలిపివేయలేదు.



రాష్ట్ర బిజెపి మోర్చా అధ్యక్షురాలు గీత మూర్తిని అడ్డుకుంటున్న పోలీసులు

## బాసర ఆర్‌జెకెయూటి వద్ద బిజెపి మహిళా మోర్చా నిరసన

### తల్లిదండ్రులను వర్సిటీలోకి అనుమతించని పోలీసులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో పియూసి రెండవ సంవత్సరం పరీక్షలు పూర్తైయ్యాయని సోమవారం విద్యార్థులను తీసుకెళ్లడానికి వచ్చిన తల్లిదండ్రులను లోపలికి అనుమతిని ఇవ్వలేదు. తల్లిదండ్రులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారికి మద్దతుగా అదే సమయంలో యూనివర్సిటి వద్దకు చేరుకున్న రాష్ట్ర బిజెపి మోర్చా అధ్యక్షురాలు గీత మూర్తి, బిజెపి నాయకులు బారీకేడ్లను తోసుకొని యూనివర్సిటిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పోలీసులు ఉన్నది విద్యార్థులకు కాపలాగానా లేకపోతే అరెస్టులు చెయ్యడానికా అని ప్రశ్నించారు. ముందుగా యూనివర్సిటి విద్యార్థులు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. యువ మోర్చా నాయకురాలిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరివెంట నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలుమంగ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రజిని వైద్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సామ భూలక్ష్మీ, జిల్లా ప్రధాన కార్య దర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసిమ్మె రాజు, బాసర మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కిషన్, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నోరు జారిన ఆదిలాబాద్ ఎంపి సోయం బాపూరావు

### దుమారం రేపుతున్న వ్యాఖ్యలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** సోమవారం జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడిన మాటలు దుమారం లేవుతున్నాయి. ఎంపీ ల్యాడ్స్ నిధులను అందరిలాగా నేను దుర్వినియోగం చేయలేదని, చెబుతూనే ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు కట్టుకోవడానికి ఉపయోగించుకున్నానని ఎంపీనైన నాకు సరైన నివాస గృహం లేకుంటే ఎలా సమాజంలో చులకనై పోతానని, అదేవిధంగా నా కుమారుని వివాహానికి కొంత ఉపయోగించుకున్నానని బాహాటంగా చెప్పడం, అభివృద్ధి పనుల కోసం నిధులను పంచకపోవడం వాస్తవమేనని చెప్పాడు. నాలా నిజాతీయిగా ఎవరు బయటకు చెప్పరని ఆయన మాట్లాడడము చర్చనీయాంశమైంది. నేను అందరిలా కాదు నిజాయితీపరుడనని చెప్పే ప్రయత్నం చేయడం గమనార్హం. నేను తప్పు చేశానని చెప్పకనే చెప్పడం కొసమెరుపు.

## మరికొంతమంది కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ!

### త్వరలో ఉత్తర్వులు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కాలేజీల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న మరికొంత మంది అధ్యాపకులను క్రమబద్దీకరించే అవకాశాలున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గతంలో ఇంటర్, డిగ్రీ కళాశాలల కమిషనర్లు కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్దీకరణకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించారు. వాటిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం మే, జూన్ మాసాల్లో ఇంటర్, పాలిటెక్నిక్, కళాశాల విద్యలో 3897 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్దీకరించింది. వారంతా రెగ్యులర్ అధ్యాపకులుగా మారిపోయారు. అయితే కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న వారిలో సరైన అర్హతలు లేని కారణంగా కొంత మందిని క్రమబద్దీకరించలేదు. కొంతమంది డిస్టెన్స్‌లో డిగ్రీ చదివిన వాళ్లున్నారు. అంతే కాకుండా బయటి రాష్ట్రాల స్టడీసెంటర్లు రాష్ట్రంలో ఉండగా వాటిల్లో చదివిన వారు ఉన్నారు. వీరే కాకుండా కొన్ని పోస్టులు మంజూరు లేకుండా లెక్చరర్లను నియమించారు. మరికొన్నింటి విషయంలో మంజూరైన పోస్టు సబ్జెక్టు ఒకటి ఉంటే మరో సబ్జెక్టు బోధించే అధ్యాపకులు పనిచేస్తునానరు. ఇక డిగ్రీ కాలేజీ అధ్యాపకులకు నెట్, స్లెట్, పీహెచ్‌డీ తప్పనిసరి కాగా.. ఈ అర్హతలు లేని వారిని నియమించారు. తాజాగా వారు ఈ అర్హతలను సాధించాడు. వీరందరి వివరాలను ఆయా శాఖ అధికారులు ప్రభుత్వాని తిరిగి పంపించారు. ప్రభుత్వం ఆమోదిస్తే వారిని సైతం క్రమబద్దీకరించే అవకాశం ఉన్నట్టు విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

## దేశంలో రెండో అతిపెద్ద బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ బరోడా

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** బ్యాంక్ ఆఫ్ బరోడా దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకుల్లో రెండో అతి పెద్దదిగా అవతరించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో లక్ష కోట్ల రూపాయలు దాటింది. సోమవారం దీనికి చెందిన షేర్లు 3 శాతం ఎక్కువ జంప్‌చేసి 194.85కు చేరుకున్నాయి. దీంతో లక్ష కోట్ల రూపాయల మార్కెట్ విలువతో బ్యాంక్ ఆఫ్ బరోడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తర్వాత మైలురాయిని దాటిన భారత దేశపు రెండవ ప్రభుత్వరంగ బ్యాంకుగా గుర్తింపు తెచ్చుకుంది.

## ఐటి కార్యాలయాల్లో బాంబులంటూ ఫోన్ చేసిన వ్యక్తి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఇంకం టాక్స్ కార్యాలయాల్లో బాంబులు పెట్టినట్లు, వీటిని తొలగించాలంటే తనకు కోటి రూపాయలు ఇవ్వాలని కంట్రోల్ రూంకు ఫోన్ చేసిన వ్యక్తిని నాంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు సోమవారం మీడియాకు వెల్లడించారు. గుంటూరులోని జిన్నా టవర్‌లో ఓ ప్లాట్‌లో వుంటున్న జైని రాధాకృష్ణ (43) ఒంటరి వాడు. ప్రస్తుతం వంట మనిషిగా వున్న ఇతను గతంలో బియ్యం వ్యాపారం చేసి నష్టపోయాడు. దీంతో మద్యానికి బానిసగా మారాడు. ఈ కారణంగా కుటుంబానికి దూరమై ఒంటరిగా వుంటున్నాడు. అయితే అతనికి వున్నట్లుండి హైదరాబాద్‌లోని ఇంకం టాక్స్ అధికారుల నుంచి కోటి రూపాయలు వసూలు చేయాలని అనిపించింది. ప్రజల నుంచ భారీగా పన్నులు వసూలు చేసే ఈ శాఖ అధికారుల వద్ద దండిగా డబ్బులు వుండివుంటాయని భావించిన ఇతను వారి నుంచ కోటి రూపాయలు వసూలు చేయాలని భావించాడు. అనంతరం ఈ నెల 11వ తేదీన అతను హైదరాబాద్‌కు వచ్చి హయత్‌నగర్‌లోని ఓ దేవాలయంలో బస చేశాడు. ఈ సమయంలోనే అతను అర్ధరాత్రి వేళ 100కు ఫోన్‌చేసి నగరంలోని కవాడిగూడ, గాంధీనగర్, సికింద్రాబాద్‌లలో గల ఇంకంటాక్స్ కార్యాలయాలలో బాంబులు పెట్టినట్లు ఫోన్ చేశాడు. వీటిని తొలగించాలంటే తనకు కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీనిపై వెంటనే అప్రమత్తమైన పోలీసులు మూడు ప్రాంతాలలో తనిఖీలు చేయగా ఫేక్ కాల్‌గా తేలింది. దీని తరువాత ఈ ఫోన్ చేసిన వ్యక్తి గురించి ఆరా తీయగా రాధాకృష్ణగా తేలింది. ఇతన్ని ఆదివారం రాత్రి నాంపల్లి పోలీసులు హయత్‌నగర్‌లో అరెస్టు చేసి సోమవారం రిమాండుకు తరలించారు.



ఇన్‌కంటాక్స్ కార్యాలయాల్లో బాంబు వుందంటూ ఫోన్ చేసిన రాధాకృష్ణ (ఫైల్)

# కానిస్టేబుల్ భర్తీలు.. ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు షాక్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో భాగంగా చివరి అంకంగా జరుగుతున్న సర్టిఫికేట్ల పరిశీలనలో ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు షాక్ తగిలింది. 2018లో నిర్వహించిన భర్తీలో ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు పదవ తరగతి పాస్ అయి ఇంటర్ చదివి ఫెయిల్ అయినా సరే ఉద్యోగాలకు అర్హులుగా పరి గణించగా ఈసారి దీనికి భిన్నంగా అందరు కచ్చితంగా ఇంటర్ పాస్ అయి వుండాల్సిందేనని నిబంధన రావడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర వ్యాప్తం గా కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికై సర్టిఫికేట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థుల్లో చాలా మందికి ఈ విషయం తెలియక పోవడంతో సర్టిఫికేట్ల పరిశీలన కేంద్రాలలో అక్కడి అధికారులతో వాదనలకు దిగుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు కచ్చితంగా ఇంటర్ పాస్ అయి వుండాలనే నిబంధన వుంటే తమ నుంచి దరఖాస్తులు ఎందుకు తీసు కున్నారని, ఫీజులు ఎందుకు వసూలు చేశారని, దేహదారుఢ్య, క్రీడాంశల పోటీలు ఎందుకు నిర్వహించారని ఈ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు వారి తల్లిదండ్రు సర్కారును ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీలో కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల ఎంపిక చివరి అంకంలో కూడా రగడ తప్పడం లేదు.

కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు ఇంటర్ కచ్చితంగా పాస్ అయివుండాలనే నిబంధన వుండేది కాదు. ఈ కేటగిరీల అభ్యర్థులు ఇంటర్ ఫెయిల్ అయినా కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు అర్హులయ్యేవారు. అయితే ఈసారి ఇచ్చిన నోటిఫికేషన్‌లో అన్ని కేటగిరీల వారు కచ్చితంగా ఇంటర్ పాస్ అయివుండాలని నిబంధన విధించారు. ఈ విషయాన్ని నోటిఫి కేషన్ జారీ చేసే సమయంలో అధికారులు పేర్కొన్నారు కూడా. దరఖాస్తుల స్వీకరణలో పోలీసు వెబ్‌సైట్‌లో ఇంటర్ ఫెయిల్ అయిన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థుల దరఖాస్తులను రిజెక్ట్ చేసే ఆప్షన్‌ను ఉంచకపోవడంతో ఈ కేటగిరీలకు చెందిన రెండు లక్షల మంది వరకు అభ్యర్థులు కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో సుమారు లక్ష మంది ఇంటర్ ఫెయిల్ అయిన వారున్నట్లు అంచనా. వీరిలో 50 వేల మంది వరకు దేహదారుఢ్య, క్రీడాంశాల పోటీలకు ఎంపిక కాగా ఇందులో నుంచి సుమారు 20 వేల మంది వరకు అభ్యర్థులు తుదిరాత పరీక్షల్లో ఉత్తీర్ణులై సర్టిఫికేట్ల పరిశీలన వరకు వచ్చారు. ఇంటర్ ఫెయిల్ అయి తుదిరాత పరీక్షలో ఉత్తీర్ణులైన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులను ఆయా కేంద్రాలలోని అధికారులు అనర్హులుగా ప్రకటించి పంపిచి వేస్తున్నారు. దీనిపై పలుచోట్ల ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులతో పాటు వారి తల్లిదండ్రులు అధికారులతో వాదనలకు దిగుతుండడం కనిపించింది.

అయితే ఈ విషయంలో సర్టిఫికేట్ల పరిశీలన కేంద్రాలలోని కొందరు అధికారులు అభ్యర్థులకు, వారి తల్లిదండ్రులకు వాస్తవాలు వివరించకుండా తలబిరుసుగా సమాధానాలు చెబుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు కచ్చితంగా ఇంటర్ పాస్ అయివుండాలనే నిబంధన విధించినపుడు వారి నుంచి దరఖాస్తులు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు కోర్టులను ఆశ్రయించేందుకు రెడీ అవుతున్నారు.

> **ఇంటర్ పాస్ అయితేనే అర్హులంటున్న అధికారులు**
> **దరఖాస్తులు ఎందుకు తీసుకున్నారు? దేహదారుఢ్య, క్రీడాంశాల పోటీలు ఎందుకు నిర్వహించారంటున్న అభ్యర్థులు**

**నిబంధనల ప్రకారమే భర్తీలు :**

**పోలీసు నియామక మండలి చైర్మన్**

ఇదిలావుండా ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు కానిస్టేబుల్ పోస్టుల ఎంపికకు కచ్చితంగా ఇంటర్ పాస్‌అయి వుండాలనే నిబంధన ఈసారి నుంచి అమలయ్యిందని, ఈ విష యాన్ని నోటిఫికేషన్‌లోనే స్పష్టంగా వివరించామని పోలీసు నియామక మండలి చైర్మన్ శ్రీనివాస రావు వెల్లడించారు. సర్టిఫికేట్ల పరిశీలన కేంద్రాలలో కొన్నిచోట్ల రాత పరీక్షలో ఉత్తీర్ణులైన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు ఇంటర్ ఫెయిల్ అయినందున వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదనే దానిపై ఆయన 'ప్రభాతవార్త'కు వివరణ ఇచ్చారు.


**తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్**
4వ అంతస్తు, పొదుపు భవన్, హైదరాబాద్ కలెక్టరేట్ కాంప్లెక్స్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్ 500001
ఫోన్ నెం: 040-23205367, ఇ-మెయిల్: ee-hyd-tspcb@telangana.gov.in

**పర్యావరణ ప్రజాభిప్రాయ ప్రకటన**

భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEF & CC) యొక్క నోటిఫికేషన్ No. S.O.1533(E) తేది: 14 సెప్టెంబర్, 2006తో అనుగుణంగా మరియు దాని తదుపరి సవరణలు 13.10.2006 & 26.10.2006 ప్రకారము ప్రతిపాదిత ప్రాజెక్ట్ M/s. శ్రీ ఐ. రామకృష్ణ, 10.117 హెక్టార్లు గని తవ్వకంలో రఫ్ స్టోన్ & రోడ్ మెటల్ ఖనిజాలను సేకరించేందుకు కోసం పర్యావరణ బహిరంగ విచారణను ప్రతిపాదించాము. క్వారీ లీజు ఎల్.ఒ.ఐ ను డైరెక్టర్ మైన్స్ & జియాలజీ తెలంగాణ ప్రభుత్వం వైడ్ నోటీస్ నెం.2901/QL/RR/2018 తేది 26.09.2018న 20 సంవత్సరాల కోసం నోటీస్ జారీ చేశారు. ప్రతిపాదిత గని లీజు సిద్దాపూర్ గ్రామం, కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం సర్వే నెంబర్ 361లో రఫ్ స్టోన్ & రోడ్ మెటల్ ఉత్పత్తి సామర్థ్యం 1,44,495 m³/ సంవత్సరం కోసం ముందస్తు ఏర్పాటు చేయడానికి ముందస్తు పర్యావరణ అనుమతి పొందడంలో భాగంగా EIA నివేదికను తయారు చేయడానికి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (TOR) లెటర్ నెం. SIA/TG/MIN/33723/2019 Dated 07.06.2021 న పొందారు. పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEFCC) భారత ప్రభుత్వం (GOI) పర్యావరణ (రక్షణ) చట్టం 1986 ప్రకారం ప్రజాభిప్రాయం ఉండాలని తేది 14 సెప్టెంబర్ 2006న S.O.1533 నోటిఫికేషన్ జారీ చేయబడినది. అందువల్ల పర్యావరణ ప్రజాభిప్రాయం ఉండాలని ప్రతిపాదించారు. ప్రాజెక్ట్ వారు అందించిన ప్రాజెక్ట్ కార్యకలాపాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

| | | |
|---|---|---|
| 1 | సంస్థ యొక్క చిరునామా | M/s. శ్రీ ఐ. రామకృష్ణ, సర్వే నెంబర్ 361, లీజు సిద్దాపూర్ గ్రామం, కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం |
| 2 | ప్రాజెక్టు పేరు | M/s. శ్రీ ఐ. రామకృష్ణ, 10.117 హెక్టార్లు, రఫ్ స్టోన్ & రోడ్ మెటల్ మైనింగ్ ప్రాజెక్ట్ సర్వే నెం.361 వద్ద, సిద్దాపూర్ గ్రామం, కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం |
| 3 | సర్వే సంఖ్యలతో ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క స్థానం | సర్వే నెం.361 వద్ద, సిద్దాపూర్ గ్రామం, కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం |
| 4 | చిరునామా & ఫోన్ సంబర్లతో సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు | శ్రీ ఐ. రామకృష్ణ సాయి వంశీ నివాసం, యూనిట్:1, ప్లాట్ నెం.125, రోడ్ నెం.11, జూబ్లీహిల్స్, ఎస్‌బిఐ బ్యాంక్ దగ్గర, హైదరాబాద్-500033 ఫోన్ నెంబర్: 701266966 |
| 5 | పర్యావరణ సలహాదారు పేరు | M/s. రైట్‌సోర్స్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ ప్రై.లి. లిమిటెడ్, ప్లాట్ నెం.203, 5-36/203, ప్రశాంతినగర్, ఐడిఏ కూకట్‌పల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఫోన్ నెంబర్: 9849391244 Email: info@rightsource.co.in |
| 6 | ప్రాజెక్ట్ యొక్క మూలధన వ్యయం (మొత్తం) | రూ.70.00 లక్షలు |
| 7 | కార్యాచరణ రేఖ మరియు సామర్థ్యం | M/s. శ్రీ ఐ. రామకృష్ణ, 10.117 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గనిలో రఫ్ స్టోన్ & రోడ్ మెటల్ ఉత్పత్తి సామర్థ్యం-1,44,495 m³/ సంవత్సరం కోసం పూర్తిగా ఉపరితల మెకనైజ్ గని తవ్వకం |
| 8 | పర్యావరణ ప్రజాభిప్రాయం యొక్క తేదీ/సమయం/వేదిక | తేది 20.07.2023 ఉదయం 11.00 గంటలకు ప్రతిపాదిత క్వారీ లీజు ఏరియా ప్రాంగణంలో సర్వే నెంబర్ 361, లీజు సిద్దాపూర్ గ్రామం, కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం |
| 9 | ఎగ్జిక్యూటివ్ సారాంశం (తెలుగు & ఇంగ్లీష్) & ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క ముసాయిదా EIA నివేదిక లభించు ప్రదేశము: 1. కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా. 2. రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా. 3. జనరల్ మేనేజర్ కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, రంగారెడ్డి జిల్లా. 4. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయం, జిల్లా పరిషత్, రంగారెడ్డి జిల్లా. 5. సభ్య కార్యదర్శి కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు, పర్యావరణ భవన్ ఎ-3, పారిశ్రామిక వాడ, హైదరాబాద్-500018. 6. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, నిసర్గ భవన్, తిమ్మయ్య రోడ్, 7వ డి మెయిన్ రోడ్, శివానగర్, బెంగళూరు, కర్ణాటక-560079. 7. ప్రాంతీయ అధికారి, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ కార్యాలయం, పర్యావరణ మంత్రిత్వశాఖ అటవీ మరియు వాతావరణ మార్పు, తెలంగాణ ప్రభుత్వం, 3వ అంతస్తు, అరణ్య భవన్, సైఫాబాద్, హైదరాబాద్. 8. పర్యావరణ, అటవీ సైన్స్ & టెక్నాలజీ శాఖ కార్యాలయం, ప్రభుత్వం, తెలంగాణ, 4వ అంతస్తు, డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ, సెక్రటేరియట్, హైదరాబాద్. 9. జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కార్యాలయం, జోనల్ కార్యాలయం, 6-3-1219, బ్లాక్-సి, వార్డ్ నెం.91, ఉమా నగర్, నియర్ కంట్రీ క్లబ్, బేగంపేట, హైదరాబాద్-500016. 10. పర్యావరణ అధికారి కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం, 4వ అంతస్తు, పొదుపు భవనం, హైదరాబాద్ కలెక్టరేట్ కాంప్లెక్స్, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001. 11. తహశీల్దార్ కార్యాలయం, కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా. 12. గ్రామ పంచాయతీ కార్యాలయం, సిద్దాపూర్ గ్రామం, కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా. 13. ఎగ్జిక్యూటివ్ సారాంశం (తెలుగు & ఇంగ్లీష్) అందుబాటులో ఉండే గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలు, రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, కుదవర్ల తండా, JP దర్గ, పుల్లగుంట తండా, నేరెగూడ భద్రపల్లి, కొడిచెర్ల & చింతలగుట్ట తండా. | |

సూచనలు: ప్రతిపాదిత ప్రాజెక్టు ద్వారా ప్రభావితమయ్యే అవకాశం ఉన్న ప్రాజెక్ట్ సైట్/సైట్లలో ఉన్న బోనఫైడ్ నివాసితులు, పర్యావరణ సమూహాలు మరియు ఇతరులతో సహా అన్ని వ్యక్తుల నుండి నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 30 రోజుల్లోపు ప్రజల అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరాలు ఆహ్వానించబడతాయి. పైన పేర్కొన్న వారందరూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు యొక్క సంతకం చేసిన అధికారికి వ్రాతపూర్వక సూచనలు/అభ్యంతరాలు సమర్పించవచ్చు మరియు పైన పేర్కొన్న తేదీ, సమయం మరియు వేదికపై బహిరంగ విచారణలో కూడా పాల్గొనవచ్చు.

స్థలం: హైదరాబాద్
తేది: 19.06.2023
సం/- పర్యావరణ అధికారి,
తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్
DIPR.No.3376-PP/CL/Advt/1/2023-24, తేది: 19.06.2023

వార్త

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

- కన్ఫూషియస్

# బాల్యం బందీ ఇంకెన్నాళ్లు?


చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని స్థిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మాట ఇచ్చే ముందే అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు ఉన్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? తదితర అంశాలు అన్నీ పరిశీలించుకొని మాట ఇవ్వాలి. ఇక చట్టాలు చేసేటప్పుడు మరింత లోతుగా ఆలోచించి అధ్యయనం చేసి రూపొందించాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలనే కాదు చట్టాలను కూడా త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. సవరణలకు అంతేలేదు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. కానీ ఆశించిన మేరకు ప్రయోజనం చేకూరడం లేదు. చట్టాలు, నిబంధనలు రూపొందించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. ఈ పరిస్థితి ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా కూడా బాలకార్మిక వ్యవస్థను అంతకంతకు పెరుగుతున్నదనే చెప్పొచ్చు.ఐక్యరాజ్యసమితి బాలలనిధి (యునిసెఫ్) లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2020 నాటికి దాదాపు పదిహేడు కోట్లమంది బాలకార్మికులున్నట్లు అంచనా వేసింది. కొవిడ్ విజృంభణ తర్వాత అది మరింత పెరిగిందనే చెప్పొచ్చు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఎప్పటికప్పుడు పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నది. ఐఎల్ఓలో మొత్తం 187 సభ్యదేశాలున్నాయి. గత యేడాది దక్షిణాఫ్రికాలోని దర్బన్‌లో జరిగిన ఐఎల్ఓ ఐదో ప్రపంచ సదస్సులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధించి ప్రపంచ దేశాలు చర్యలు తీసుకోవాలని తీర్మానానికి ఆమోదం తెలిపాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా చూసినా భారత్‌లో పరిశీలించినా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఆచరణలో త్రికరణశుద్ధి కన్పించకపోవడంతో ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదనే విమర్శలను కొట్టివేయలేం. ఫలితంగా ఆటపాటలతో, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాదిమంది బాలబాలికల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదునుపెట్టి కొత్త చట్టాలను తీసుకువచ్చామని భారత్‌లో అటు రాష్ట్రాల పాలకులతో పాటు కేంద్ర పాలకులు పదేపదే ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గంలో, ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా చాలామంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాల మీద ఏదోరాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్‌కలాం తదితర పెద్దలెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. నేటి బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మికవ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగంలోని 39'ఇ' అధికరణ కూడా బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. లేత వయసులో ఉన్న చిన్నపిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగనిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు అవకాశంఉన్న పరిశ్రమలు, గనులువంటిప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరోచట్టాన్ని తీసుకువచ్చారు. అయినా అంతగా ప్రయోజనం చేకూరకపోవడంతో 1994లో ఆందోళన చెందిన కేంద్ర పాలకులు పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండువేలసంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని అధికారికంగానే ప్రకటించారు. అవికూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్న చట్టాలతో బాలకార్మికులవ్యవస్థ నిషేధాన్ని అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006లో మరొక చట్టాన్ని తీసుకువచ్చింది. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. ఒక్కవిషయం పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. ఏ తల్లిదండ్రులు తమపిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితి అనేది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదలిపెట్టి చట్టాలుచేస్తున్నాం, నిర్ణయాలు తీసుకుంటున్నాం అంటూ కాలం గడుపుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే.

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.



లాంగ్‌ఫెలో

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

## ప్రజావాక్కు



### పోలవరంపై దృష్టి సారించండి

ఆంధ్రుల జీవనాడిగా పేరొంది జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొంది, విభజనవరంగా రూపుదాల్చి ఎనిమిదేళ్లు గడిచినా పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనం. విభజన పర్వంలో ఎపికి కేంద్రం ఇచ్చిన వరాలలో చెప్పుకోదగ్గది పోలవరం మాత్రమే. అయినా ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తయ్యేందుకు కేంద్రం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వలన ప్రాజెక్టు పూర్తవడంలో జాప్యంఅవుతోంది. మళ్లీ ఇటీవల ప్రాజెక్టు ఎత్తుపై, మార్పులపై, ఎగువ కాపర్ డ్యాంపై చర్చలు మొదలయ్యాయి. మరోపక్క తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలకు కొదవ లేదు. ఆఖరికి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకంస్థాయి చర్చను తీసుకురావడం దురదృష్టకరం. రకరకాల కారణాలతో ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతోంది. ప్రధాన డ్యాంతోపాటు ఎడమకాలువ, ఇతరపనుల్లో జాప్యం జరుగుతోంది. నిర్మాణం ఆలస్యమయ్యే కొద్దీ ధరల భారం పెరుగుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపు

తెలంగాణ రాష్ట్రంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సర్కారు నిబంధనలు లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగా నడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంశోచనీయం. ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు యధేచ్ఛగా ఫీజులదందా కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్నా తమకేమీ పట్టనట్లుగా విద్యాశాఖ అధికారులు ఉంటున్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బకాయిలు ఎందుకు పెరుగుతున్నాయి?

రాష్ట్ర ఆదాయం బాగుందని జిఎస్టీ వసూళ్లు పెరిగాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. అదే నిజమైతే దాదాపు అన్ని శాఖల్లోనూ బకాయిలు ఎందుకు పేరుకుపోతున్నాయి? ఉద్యోగుల జీత భత్యాలు చెల్లింపులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి? గ్రామ పంచాయతీ నిధులు నిబంధనలకు విరుద్ధంగా ఎందుకు మళ్లించారు? రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు విరుద్ధమైన గణాంకాలను కాగ్ నివేదికలు వెల్లడిస్తుంటే మంత్రిగారి ప్రకటనలకు విశ్వసనీయత ఎక్కడ?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### భద్రతా మండలి ప్రక్షాళన

ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమేశాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించివాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్ పవర్ దేశాలు చేసుకోవచ్చు. కానీ మిగతా దేశాల వద్ద అణు ఆయుధాలు ఉండకూడదు. వీటితోపాటు పది తాత్కాలిక సభ్యదేశాలు కూడా ఉంటాయి. వాటికి వీటో అధికారం ఉండదు. కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలుతమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి. ఒక్క దేశం తిరస్కరించిన ఆ తీర్మానం చెల్లదు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్, జపాన్, జర్మనీ బ్రెజిల్ దేశాలు జి-4కూటమిగా ఏర్పడ్డాయి. వీటిచేరికను వ్యతిరేకిస్తూ కొన్ని దేశాలు కాఫీ క్లబ్ కూటమిగా ఏర్పడ్డాయి. భద్రతా మండలిని విస్తరింపచేసి జి-4 కూటమి వంటి దేశాలను శాశ్వత దేశాలుగా చేర్చుకొని తీర్మానాల మెజారిటీని 2/3వంతుఉండేలా చూడాలి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### సాక్స్ ఉద్యోగాలని క్రమబద్ధీకరించండి!

ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్‌ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించి ఆదుకోవాల్సిందిగా సదరు ఉద్యోగులు కోరుతున్నారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ పరిధిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా ప్రతి నెలనెల నిరంతరం సుమారు రెండులక్షల50వేల కుటుంబాలకు సేవలుఅందిస్తున్నారు. వంద శాతంకేంద్రప్రభుత్వ నిధులతో నడుస్తుంది. 2014లోనే జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి వీరిని రెగ్యులర్ చేసుకోవచ్చని రాష్ట్రాలకు నిరభ్యంతర పత్రం జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి రెగ్యులర్ చేస్తే 400 మంది వరకు అయ్యే అవకాశం ఉంటుంది.

-టేకి సురేష్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా

### మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగురాష్ట్రాలలో సులభలోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ, ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఉపాధి కల్పించకుండా ఉచితాలెందుకు?

*యేడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని పదవీకాలం తొమ్మిది సంవత్స రాలు పూర్తయింది. అలా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఇప్పటికీ మనదేశంలో 18 కోట్లమంది ఉద్యోగస్తులు వివిధ పనులు చేస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడేవారు. వారి ఆదాయాలు పెరిగేవి. వస్తుసేవల డిమాండ్ పెరిగేది. ప్రభుత్వాలకు పన్నుల రాబడి ఉండేది. అప్పులు చేసి ప్రజలకు ఉచితాలు ఇచ్చే అవసరం లేకుండాపోయేది. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగుశాతం మాత్రమే శ్రామికులు పనిచేస్తుండగా అధికారిక ప్రైవేట్ రంగంలో ఐదు శాతం మాత్రమే శ్రామికులు ఉన్నారు. అల్ట్రా క్యాపిటల్ లిస్ట్ అమెరికాలో కూడా ప్రభుత్వరంగంలో మొత్తం దేశ శ్రామికులలో 15 శాతం శ్రామిక శక్తి కలిగి ఉంది.*



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

డెమోక్రసీ నుంచి ప్లూటోక్రసీ వైపుగా భారత్ వెళుతున్నందున పాలకులు ప్రజలకు ఏమి ఇవ్వాలో దిక్కుతోచక ఉచితాలే శరణ్యమైనాయి. స్వావలంబన దిశగా నడవాల్సిన దేశ ప్రజలు ఉచితాల కోసం ఎగబడి ఈ దేశ పాలకులను ఎన్నుకోవలసిన దౌర్భాగ్యపరిస్థితి ఏర్పడింది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, తగినంత మోతాదులో అందిస్తే మానవ వనరులను అభివృద్ధిపరిస్తే దీనిపై ప్రభుత్వ వ్యయం బాగా పెరిగితే ఉద్యోగితను పెంపొందించి వస్తు వసేలు ఉత్పత్తి అధికంగా జరిగినప్పుడు ఉచితాల కోసం ఎవరూ వెంపర్లాడరు. నేడు మనదేశంలో స్థూలజాతీయ ఉత్పత్తిలో ఆరోగ్యంపై 1.15 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరుగుతున్నది. దీనిని 2.5 శాతానికి పెంచగలిగితే ఆ మేరకు ఆరోగ్యంపైన ప్రభుత్వ పెట్టుబడులు ఉంటే ఆరోగ్యంగా ప్రజలు ఉండగలరు. అదే విధంగా విద్యపై నేడు ప్రభుత్వం 3.1 శాతం మాత్రమే స్థూల జాతీయోత్పత్తిలో నిధులు కేటాయిస్తున్నారు. దీనిని ఆరు శాతానికి పెంచగలిగితే మానవ వనరుల అభివృద్ధి గణనీయంగా పెరిగి ఉద్యోగిత ఉత్పత్తులు అధికంగా జరగడం వలన ఉచితాల కోసం ఎవరూ వెంపర్లాడరు. విద్య, వైద్య రంగాలపై పెట్టుబడుల వలన మానవ వనరుల అభివృద్ధే కాకుండా ఉద్యోగాలు, ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయి. అప్పుడు ఉచితాల కోసం ఎవరు ఎదురుచూడరు. ఆర్థిక వ్యవస్థకు మరొకవైపు పారిశ్రామిక రంగం ఎంతో ముఖ్యం. ఒకప్పుడు ప్రపంచ దేశాలన్నీ పారిశ్రామిక వస్తు ఉత్పత్తి భారీగా చేసి పారిశ్రామిక రంగాన్ని వేగంగా అభివృద్ధి పరిచినందున అగ్రగామి దేశాలుగా ఆవిర్భవించాయి. నేడు మన దేశం వివిధ దేశాల నుంచి పారిశ్రామిక వస్తువులు, యంత్రాలు, యంత్రపరికరాలు ఎలక్ట్రిక్ వస్తువులు తదితర వాటిని యేటా 90వేల కోట్ల డాలర్ల మేరకు దిగుమతి చేసుకుంటున్నాం. వీటిని దేశంలోని ప్రభుత్వ పెట్టుబడులతో మన యువత సాంకేతిక నైపుణ్యంతో ఉత్పత్తి చేయగలిగితే ఆ మేరకు దేశ ఆదాయాలు అనగా 90వేల కోట్ల డాలర్లు యేటా మిగులుతాయి. యువత కూడా ఉపాధి పొందుతుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో యువత పారిశ్రామిక రంగ అభివృద్ధికి పాటుపడుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 2047 నాటికి 35 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మనదేశం ఉంటుంది. ఈ విధంగా యువతను ఉపయోగించుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పిస్తే దేశం పారిశ్రామికీకరణ జరగడమే కాకుండా నిరుద్యోగం పోయి, ఆదాయం పెరిగి ప్రభుత్వాలకు టాక్స్‌ల రూపంలో ఆదాయాలు కూడా పెరుగు తాయి. దీనికి భిన్నంగా మన యువత ఐటి రంగంవైపు పరుగులు తీస్తున్నది. దీనికి కారణం టెక్ కంపెనీలు ప్రపంచాన్ని ఏలుతు న్నాయి. ఆ దేశం ఈ దేశం అని ఆధిపత్యం చెప్పుకునే రోజులు పోయాయి. సాంకేతిక పరిజ్ఞానాధిపతులు రాజ్యాలకు అధిప తులు అంటే ఆశ్చర్యమే లేదు. ఉదాహరణకు ఐదు టెక్ కంపెనీల సంపద విలువ 4100 బిలియన్ డాలర్లు. ఇది దేనికి సమానం అంటే ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ స్థూల జాతీయోత్పత్తికి కన్నా కొంత ఎక్కువనే చెప్పాలి. వాటి సంపద అంటే డేటా, దాని ఉపయోగం. డేటానే వాటి ముడిసరుకు అదే నేడు ప్రపంచ దేశాలను పాలిస్తున్నది, శాసి స్తున్నది. ప్రపంచ దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలైన సిఈఒలు కూడా మానవారే. విదేశీ విశ్వవిద్యాలయాల్లో లక్షల కోట్లు ఖర్చు పెట్టి చదువుతున్నది మనవారే. లక్షల కొలది ఈ దేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలలో స్థిరపడిపోతున్నది




మానవాళ్లే. ఈ విధంగా మనం మానవ వనరులు ఈ దేశానికి ఉపయోగపడే విధంగా లేకుండా భారతదేశ సంపదను వృథా చేస్తున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రైన్ అంటున్నాం. ఆనాడు వలస పాలనలో జరిగిన ఎకనామిక్‌డ్రైన్ కన్నా నేడు జరుగుతున్న బ్రెయిన్ డ్రైవ్ అధికంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. బ్రిటిష్ వలస పాలనలో ఎకనామిక్ డ్రైన్ వలన అన్ని రకాలుగా వెనుకబడిపోయిందని మనకు తెలిసింది. ఇప్పుడు మానవ వనరుల ద్వారా మనదేశాభి వృద్ధి జరగవలసిన పరిస్థితులలో మన మానవ వనరులు వలస బాట పట్టడం శోచనీయం. ఉద్యోగాలు లేక నేడు వలసబాటలో దేశ యువత పరుగులు పెడుతున్నారు. వలస పాలన నుంచి మన పాలన వచ్చిందని సంబరపడినా మన బతుకులు బాగు పడతాయని భావించడం జరిగింది. ఇప్పుడు ఉపాధి కోసం ఉద్యోగిత కోసం వలసపోవడం దేశ ప్రజలకు తప్పనిసరిగా మారింది. లక్షల కొలది ప్రజలు ఈ దేశ పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. విదేశాలలో స్థిరపడిపోతున్నారు. ఇది ఈ దేశానికి నేడు పట్టిన అధోగతి. 2011 నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వాన్ని వదులుకున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రైన్ అంటారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో కావాల్సిన విద్యాసౌకర్యాలు లేక విదేశీ విద్యకు పరుగులెత్తడం వాళ్లు అక్కడే స్థిరపడిపోవడం కూడా దేశానికి జరుగుతున్న మరొకనష్టం. 2024 నాటికి 1.8 మిలియన్ భారతీయులు 85 బిలియన్ డాలర్లు విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే ఈ మేరకు ఈ దేశ ఆదాయం ఎటుపోతుందో గమనించగలరు. విదేశాలలో ఎక్కువగా ఉద్యోగాలు, ఆదాయాలు లభించడం వలన బ్రెయిన్ డ్రెయిన్ జరుగుతున్నది. ఈ దేశంలో ఆర్థిక వ్యవస్థ గిగ్ ఎకనామీగా అంటే ఫలానా పనికి ఇంత డబ్బు అని పనులు గుత్తకు ఇవ్వడం జరుగుతున్నది. ఉపాధి అవకాశాలు కాని జీతభత్యాలు గాని పర్మినెంట్ లేనందు వలన వాటికి చట్టబద్ధత లేనందున ఇంకా ఇక్కడ పని చేసుకుంటే ఏముంది అనే ధోరణిలా వలస బాటలో దేశ పౌరులు ఉండడం శోచనీయం. 2021 నుంచి 77 లక్షల మంది గిగ్గు వర్కర్స్ ఈ దేశంలో ఉన్నారు. ప్రస్తుతం దేశంలో 17 కోట్లమంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని ఒక అంచనా. యేడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని పదవీకాలం తొమ్మిది సంవత్సరాలు పూర్తయింది. అలా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఇప్పటికీ మనదేశంలో 18 కోట్లమంది ఉద్యోగస్తులు వివిధ పనులు చేస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడేవారు. వారి ఆదాయాలు పెరిగేవి. వస్తుసేవల డిమాండ్ పెరిగేది. ప్రభుత్వాలకు పన్నుల రాబడి ఉండేది. అప్పులు చేసి ప్రజలకు ఉచితాలు ఇచ్చే అవసరం లేకుండా పోయేది. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగుశాతం మాత్రమే శ్రామికులు పనిచేస్తుండగా అధికారిక ప్రైవేట్ రంగంలో ఐదు శాతం మాత్రమే శ్రామికులు ఉన్నారు. అల్ట్రా క్యాపిటల్ లిస్ట్ అమెరికాలో కూడా ప్రభుత్వరంగంలో మొత్తం దేశ శ్రామికులలో 15 శాతం శ్రామిక శక్తి కలిగి ఉంది. సామ్యవాద తరహా సమాజం అని చెప్పుకునే భారతదేశంలో నిరుద్యోగం ఇంత ప్రబలంగా ఉండడం ప్రజల దగ్గర ఆదాయాలు లేకుండా పోవడం వారు ఉచితాల వైపు ఆశించడం ప్రజా నాయకులు ప్రజలను ఉచితాల వైపు మరలించడం దయనీయ పరిస్థితి. ఉచితాల కోసం ఓట్లు? దేశం ఆర్థిక అభివృద్ధి ఎవరికి అవసరం లేదా? ముఖ్యంగా సమ్మిళిత వృద్ధిని, ప్రజల స్వయం సమృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టలేవా? ప్రభుత్వాలు ఓట్ల కోసం నగదు బదలీలపై దృష్టి పెట్టి ఆర్థిక అభివృద్ధి పథకాలన్నీ కనుమరుగైపోతున్నాయి. ప్రజలు ఉచితాలతో ఆత్మగౌరవం లేకుండా స్వయం ఉపాధి సంపాదన పనిపాట లేకుండా బతకాలని అనుకుంటారా? ఆర్థిక అభివృద్ధి లేకుండా ఆదాయాలు, పన్నులు లేకుండా ఉద్యోగిత ఉత్పత్తులు లేకుండా ప్రభుత్వాలు మాత్రం ఉచితాలకోసం అయ్యే వ్యయం ఎక్కడ నుంచి తేగలవు. ఎలా ఈ ఉచితాలను కొనసాగించగలవు? ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి మంత్రులు, ముఖ్యమంత్రులు అయిపోతే ఆ తరువాత దేశ ఆర్థిక పరిస్థితి దేశ భవిష్యత్తును ఎవరు కాపాడగలరు? ●

# బిసిలను ప్రసన్నం చేసుకుంటేనే అధికారం!

దండ్రు కుమారస్వామి

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల సందడి మొదలైంది. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసీపీ పార్టీలు అధికారం నిలబెట్టుకోవడానికి బిసిలను ప్రసన్నం చేసుకోవాలని భావిస్తూ ఉన్నాయి. అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో పథకాలను బిసిల కోసం తీసుకుని వచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని తీసుకుని రాబోతున్నట్లు బిఆర్ఎస్ అధిష్ఠానం ఇప్పటికే హింట్ ఇచ్చేసింది. ఆరు నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండడంతో ఇక్కడి ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అత్యధిక ఓటర్లున్న బిసిలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. సగానికిపైగా ఓటర్లు బిసిలే కావడంతో అధికారంలోకి వచ్చేందుకు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు బిసి నినాదాన్ని ఎత్తుకున్నాయి. బిఆర్ఎస్ బిసిల కోసం భారీగా నిధులు కేటాయిస్తూ ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసింది. బిసి కులాలకు చెందిన 11 ఫెడరేషన్లతోపాటు ఎంబిసిలోని 30 కులాలకు చెందిన ఒక్కొక్కరికి సబ్సిడీపై లక్ష రూపాయల రుణం ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. దీనికోసం రూ.2వేల కోట్లుకేటాయించినట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఇప్పటిదాకా ప్రభుత్వం తరపున ఎలాంటి లబ్ధిపొందని బిసిలకు ఈ రుణాలు పొందే అవకాశం ఉంది. పైగా లక్ష రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం కూడా లేదని ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.99 కోట్ల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. వీరిలో 1.61 కోట్ల ఓటర్లు బిసిలే ఉన్నారు. బిసి జనాభా 54 శాతం ఉంది. ప్రతి నియోజకవర్గంలో ఏపార్టీ గెలవాలన్నా బిసిల ఓట్లే కీలకం కానున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే అన్నిపార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తెలంగాణలో సత్తా చాటాలని అనుకుంటున్న బిజెపి కూడా పలు విషయాలపై దృష్టి పెట్టింది. బిజెపి ఏకంగా బిసి డిక్లరేషన్‌ను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో బిసి కమిషన్లు రాజ్యాంగ హోదా కల్పిస్తామని, బిసి జనాభా ఆధారంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని ప్రకటించింది. విదేశాల్లో చదువుకునే స్టూడెంట్స్ అందరికీ పరిమితి లేకుండా ఆర్థిక



సహాయం అందిస్తామని తెలిపింది. నామినేటెడ్ పదవుల్లో బిసిలకు పెద్దపీట వేస్తామని, ఎన్నికల్లో పోటీపడలేని, గెలవలేని బిసిల్లోని చిన్నకులాలకు ప్రాధాన్యత ఇస్తామని డిక్లరేషన్‌లో బిజెపి పేర్కొనడం విశేషం. గత ఎన్నికల్లో బిసి ఓటర్లే బిఆర్ఎస్‌కు అండగా నిలిచారు. వారిని ఆకర్షించడానికి తమవైపు తిప్పుకోవడానికి బిజెపి చేసిన ప్రయత్నం సక్సెస్ అవుతుందో లేదో కాలమే నిర్ణయిస్తుంది. తెలంగాణను తెచ్చిందే తామని చెప్పుకునే కాంగ్రెస్ బిసి ఓట్లను సంపాదించాలనే పనిలో పడింది. నల్గొండలో బిసిల సదస్సు ఏర్పాటు చేస్తామని పార్టీ సీనియర్ లీడర్ ప్రియాంక గాంధీచేతుల మీదుగా బిసి డిక్లరేషన్ ప్రకటిస్తామని పార్టీ ఎంపి ఇప్పటికే చెప్పారు. బిసి డిక్లరేషన్‌లో రాష్ట్రంలోని బిసిలను తమవైపు తిప్పుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పార్టీలన్నీ సామాజిక వర్గాల వారీగా ఓట్లను సొంతం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. వెనుకబడిన వర్గాల మద్దతు తమదేనని వైసీపీ గర్వంగా చెబుతూ ఉంది. 2019 ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాలను సాధించడానికి ఆ వర్గమే కారణం. ఇప్పటికే వైసీపీ చీఫ్, సిఎం జగన్‌మోహన్ రెడ్డి, జయహో బిసి ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఎపి ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన ప్రాధాన్యంపై ఫోకస్ పెట్టారు. 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావాలంటే బిసిలు కీలకమని జగన్మోహన్ రెడ్డి భావిస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కూడా బిసిల ఓటు బ్యాంకును కోల్పోవడానికి సిద్ధంగా అయితే లేదు. గత ఎన్నికల్లో వారి ఓటుబ్యాంకు కోల్పోయిన టిడిపి ఈ ఎన్నికల్లో మాత్రం సత్తా చాటాలని అనుకుంటూ ఉంది. బిసిలకు కేవలం హామీలు ఇచ్చి మోసం చేయాలని అనుకుంటే సరిపోదు. రాజ్యాధికారంలో బిసిలను భాగస్వామ్యం చేయాలి. బిసిలకు సీట్లు ఇస్తేనే ఏ పార్టీ అయినా మనుగడ సాధించగలదు. ఆ విధంగా ముందుకు వస్తేనే ఏపార్టీకి అయినా బిసిలు భవిష్యత్తును ఇవ్వగలరు. కేవలం ఎన్నికల ముందు గొప్ప గొప్ప హామీలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం ప్రతి ఒక్కపార్టీ చేసేదే. స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి బిసిలను అదే విధంగా మోసం చేస్తూనే ఉన్నారు. బిసిలు మోసపోతూ ఉన్నారు. పల్లకీ మోయడానికి వారు పరిమితమయ్యారని అర్థంఅవుతూనే ఉంది. ఈ ఎన్నికల్లో అయినా బిసిలకు అందుకు తగ్గట్టుగా సీట్లుఇస్తారని, ఆయాస్థానాల్లో ప్రజాప్రతినిధులుగా బిసిలేఉంటారని ఆశిద్దాం. ●

# దయనీయ స్థితిలో శరణార్థులు!

బుర్ర మధుసూదన్ రెడ్డి

అకారణంగా తమ తప్పు ఏమీ లేకున్నా బలవంతంగా అమాయక ప్రజలు యుద్ధాలు, తీవ్ర సంక్షోభాలు, హింసాత్మక ఘటనలు లేదా ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా తమ స్వస్థలాలు వదిలి తాత్కాలిక ఆశ్రయాలను పొందడం అనాదిగా, అమానవీయంగా జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి 20 మంది ప్రజలు శరణార్థులుగా తమ నివాసాలు వదిలి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇతర దేశాలు, ప్రాంతాలకు వలస వెళ్లడం జరుగుతున్నది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 70.8 మిలియన్ల శరణార్థులు ఉన్నారని, వీరిలో 30 మిలియన్లు 18 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారే అని తెలుస్తున్నది. కుల, మత, జాతి, జాతీయత, సంస్థల్లో సభ్యత్వం, యుద్ధాలు, సంక్షోభాలు, ఇతర ప్రదేశాల్లో ఆశ్రయం కోరడంలాంటి కారణాలతో సాధారణ జనులు శరణార్థులుగా మారడం జరుగుతుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మూలంగా నేటికీ 8.2 మిలియన్ల శరణార్థులు పలు పొరుగు దేశాలకు వలస వెళ్లడం విచారకరం. ఇలాంటి శరణార్థులు అనేక అవస్థలు పడుతూ, అమానవీయ దుర్భర జీవితాలను గడపడం మనందరం విన్నాం. శరణార్థులు విద్య, వైద్యం, కనీస అవసరాలు లాంటి వసతులకు బహుదూరంగా బతకడం గమనించిన ఐరాస 20 జూన్ 2001న 50వ శరణార్థుల సదస్సు నిర్వహించడం జరిగింది. దానికి గుర్తుగా ప్రతి యేటా 20జూన్ రోజున ప్రపంచ శరణార్థుల దినం పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. ఎలాంటి శరణార్థులకైనా కనీస మావన హక్కులను కల్పిస్తూ ఆరోగ్య భద్రత, పోషకాహార సరఫరా, పిల్లలకు విద్య, మానసిక ఆరోగ్యం లాంటి వసతులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ, ప్రజల కనీస కర్తవ్యంగా తీసుకోవాలి. యూయన్ రెఫ్యూజీ ఏజెన్సీ (ఐరాస శరణార్థుల ఏజెన్సీ) ద్వారా వైద్య ఆరోగ్య భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, మానసిక ఆరోగ్యం, గౌరవ జీవనోపాధి, సంపూర్ణరక్షణ జీవన ప్రమాణాల పెంపుదల విద్యావసతుల సహానుభూతితో కల్పిస్తూ వారి మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రపంచశరణార్థుల దినం 2023నినాదంగా ఇంటికి దూరంగా మరో గృహం అనే అంశాన్ని తీసుకొని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. శరణార్థుల పిల్లలకు సరైన విద్యావసతులు కల్పించడం, వారి భవితను నిర్మించే యజ్ఞంలో పాలు పంచుకోవడం



జరగాలి. ప్రపంచ శరణార్థుల దినం వేదికగా శరణార్థుల పిల్లలకు పలు వినోద కార్యక్రమాలు, వైద్యశిబిరాలు, ఆటల పోటీలు, ఆత్మవిశ్వాసం నింపే సదస్సులు, వారి సమస్యలపట్ల విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. శరణార్థులను మానవీయ కోణంలో చూస్తూ జనజీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవడం, వారి సమగ్రాభివృద్ధికి దోహదపడడం జరగాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. శరణార్థులను దేశ, ప్రాంతం నుంచి బహిష్కరించడం చేయకుండా ఆ వర్గాలకు కనీస పని, గృహ వసతి, విద్య, వైద్యం, మానవ హక్కులు, స్వేచ్ఛ లాంటివి కల్పించాలి. భారతదేశ ప్రభుత్వం శ్రీలంక తమిళులు, 1947 దేశ విభజన బాధితులు, భారత పునాదులు కలిగిన మైనారిటీలు, 1971 బంగ్లాదేశ్ మారణహోమ బాధితులను చట్టరీత్యా శరణార్థులుగా అంగీకరించడం జరిగింది. భారతదేశ పుణాదులు కలిగిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు లాంటి వారిని కూడా శరణార్థులుగా భావిస్తున్నారు. ఇండియాకు వలసల ద్వారా చేరిన విదేశీయులు తమ దేశానికి తిరిగి వెళ్లకుండా చట్టవ్యతిరేకంగా అక్రమ వలసదారులుగా మనదేశంలోనే తిష్ట వేయడం జరుగుతున్నది. వీరిని చట్టవ్యతిరేక శరణార్థులుగా గుర్తిస్తున్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, మేఘాలయ ప్రాంతాల్లో11.3 మిలియన్ల బంగ్లాదేశ్ హిందువులు ఇండియాలో శరణార్థులుగా చేరారని తెలుస్తున్నది. ప్రతి యేటా ఐదువేల మంది హిందువులు పాకిస్థాన్ నుంచి శరణార్థులుగా ఇండియా చేరుతున్నారని, 1950 - 2020 మధ్యకాలంలో 3.5 లక్షల పాకిస్థాన్ హిందువులు, ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హర్యానా ప్రాంతాలకు చేరి జీవిస్తున్నారని అంచనా. గత దశాబ్దకాలంలో 99 శాతం అఫ్ఘానిస్థాన్ హిందూ, సిక్కులు, భారత్‌కు శరణార్థులుగా చేరడం జరిగింది. 2020-2050 మధ్యకాలంలో యేడాదికి 6.9మిలియన్ల బంగ్లాదేశీయులు ఇండియాకు అక్రమవలసదారులుగా వస్తారని అంచనా వేస్తున్నారు. ఇటీవల యమన్మార్‌లో జరిగిన మిలిటరీ దాడితో చట్టవ్యతిరేకంగా అధిక సంఖ్యలో అక్రమ వలసదారులు చేరుతున్నారని తెలుస్తున్నది. పొరుగుదేశాల నుంచి అక్రమవలసలు అరికట్టే నిర్దిష్ట చట్టాలు నేటికీ లేకపోవడం విచారకరం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన సిటిజన్ అమెండ్మెంట్ యాక్ట్ సిఏఏ కూడా విదేశీ అక్రమవలసలను అరికట్టలేకపోయిందని తెలుస్తున్నది. భారత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కఠిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చి ఇరుగుపొరుగు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, మయన్మార్ లాంటి దేశాల నుంచి అక్రమ వలసలను నిర్దాక్షిణ్యంగా అరికట్టని యెడల భారత దేశంలో జనాభా విస్ఫోటనం జరిగి పేదరికం, అశాంతి పెరుగుతాయని గమనించాలి. ●

# దేశంలో కరోనా తాజా కేసులు-63, మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 63 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,543 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,737 మంది కోలుకోగా 1910 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,896 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,675కి చేరగా,80,20,978మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,866కి చేరింది.అందులో 68,33,807మంది కోలుకున్నారు. 71,938మంది మరణించారు.



# చెన్నైలో రెండు బస్సులుఢీ

## నలుగురు మృతి, 70 మందికి గాయాలు

**చెన్నై, జూన్ 19:** తమిళనాడులో ఘోరరోడ్డుప్రమాదం సంభవించింది. రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో నలుగురు చనిపోయారు. ఈ ప్రమాదంలో 70 మందికిపైగా గాయపడ్డారు. కడలూరు జిల్లా నెల్లికుప్పం సమీపంలోని పట్టంబాక్కం వద్ద సోమవారం ఈప్రమాదంజరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కడలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కడలూరు పన్రుటి మధ్య రెండు ప్రైవేటు బస్సులు పరస్పరం ఢీకొన్నాయి. ముందుగా ఒక బస్సు టైరు పగిలిపోవడంతో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులు నుజ్జునుజ్జయినట్లు తెలుస్తోంది. ఘటనపై స్పందించిన సీఎం స్టాలిన్ మృతుల కుటుంబాలకు రూ రెండులక్షలు గాయ పడిన ఒక్కొక్కరికీ 50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పెళ్లి పీటలపై నుంచి వధువును లాక్కెళ్లిన పోలీసులు

**తిరువనంతపురం, జూన్19:** వధువు మెడలో వరుడు తాళకట్టడానికి కొద్ది క్షణాల ముందు మండపంలోకి పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. వధువును బలవంతంగా పీటలపై నుంచి లాక్కెళ్లి కోర్టుకు తీసుకెళ్లారు. ఇంతకీ ఆ పెళ్లిని పోలీసులు ఎందుకు ఆపారు? అంటే కోవలం ప్రాంతానికి చెందిన అల్ఫియా, అఖిల్ ప్రేమించుకున్నారు. మతాలు వేరవడంతో కుటుంబసభ్యులు వీరి బంధాన్ని అంగీకరించలేదు. దీంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయి స్థానిక ఆలయంలో పెళ్లి ఏర్పాట్లు చేసుకున్నారు. సరిగ్గా తాళికట్టే సమయానికి పోలీసులు ఆలయానికి వెళ్లారు. అల్ఫియాను బలవం తంగా అక్కడి నుండి కోవలం పోలీస్‌స్టేషన్‌కు తీసు కొచ్చారు. తాను రానని అల్ఫియా అరుస్తుండగా ఆమెను బలవంతంగా ఓ ప్రైవేట్ వాహనంలోకి ఎక్కించారు. వరుడు అఖిల్ ఆమెదగ్గరకు వెళుతుంటే పోలీసులు అతడిని అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో కేరళ పోలీసులతీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై అలప్పుళ జిల్లా సీనియర్ పోలీస్ అధికారి మాట్లాడుతూ అల్ఫియా కనిపించకుండా పోయినట్లు తమకు ఫిర్యాదు అందిందని, దీనిపై తాము దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఆమె పెళ్లి చేసుకుంటుందని తెలిసి అక్కడకు వెళ్లాము. కోర్టు ఆదేశాల మేరకు ఆమెను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టామని చెప్పారు.



# క్షిపణుల వర్షం కురిపించిన రష్యా

## 1000 మందికిపైగా ఉక్రెయిన్ సైనికులు హతమయ్యారని వెల్లడి

**క్యీవ్, జూన్ 19:** రష్యా అధీనంలో ఉన్న డొనెట్స్క్‌లో పదేపదే దాడులుచేసి రెచ్చగొట్టినందుకు రష్యాకు తీవ్ర ఆగ్రహం వచ్చింది. భారీ క్షిపణులతో విచక్షణా రహితంగా దాడిచేసి వెయ్యిమందికిపైగా ఉక్రెయిన్ బలగాలను బలితీసుకుంది. ఈమేరకు రష్యా రక్షణశాఖ ప్రకటన విడుదల చేసింది. రష్యా అధీనంలో ఉన్న ప్రాంతాలను ఒక్కొక్కటిగా తిరిగి స్వాధీనం చేసుకునే పనిలో ఉన్న ఉక్రెయిన్‌కు భారీ స్ట్రోక్ ఇచ్చింది పుతిన్ సైన్యం. కొద్దిరోజులు క్రితం రష్యా స్వాధీనం చేసుకున్న డొనెట్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సాయుధులు కనీసం 35 సార్లు దాడులు చేసారు. దీనితో విసుగు చెందిన రష్యా బలగాలు భారీ మిస్సైళ్లతో విరుచుకుపడి ఉక్రెయిన్ బలగాలపై దాడిచేసింది. ఈ భారీ విధ్వంసంలో కనీసం వెయ్యిమంది ఉక్రెయిన్ సైనికులు నాశనమై ఉంటారని అంచనా. గత కొంతకాలంగా క్యీవ్ సైన్యం డొనెట్స్క్‌లోని జనావాసాలమీద దాడులుచేస్తూ వాటిని రష్యా చేసిందని ఆరోపించే ప్రయత్నం చేస్తోందని, అందుకే వారికి బుద్ధిచెప్పాలన్న ఉద్దేశ్యంతోనే ఈనిర్ణయం తీసుకున్నట్లు రష్యాశాఖ చెపుతోంది. ఈప్రమాదంలో ఒకేరోజు భారీగా ప్రాణనష్టం జరిగిందని ఉక్రెయిన్ వర్గాలు కూడా ప్రకటించాయి.

# నేపాల్‌లో వరదల భీభత్సం

## ఐదుగురు మృతి, 28 మందికిపైగా గల్లంతు

**ఖాట్మండు, జూన్ 19:** హిమాలయ దేశం నేపాల్‌లో గత కొన్నిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనితో వరదలు సంభవించాయి. వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. వరదల్లో ఇప్పటివరక ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 28 మందికిపైగా గల్లంతయినట్లు అధికారులు ప్రకటించారు. తూర్పునేపాల్‌లో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. చైన్‌పుర్‌మున్సిపాలిటీ నాలుగు ప్రాంతంలో హేవా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీనితో సూపర్‌హేవా హైడ్రోపవర్‌ప్రా జెక్టు వద్ద వరదలు సంభవించి అక్కడపనిచేసే కార్మికులు గల్లంతయ్యారు. అధికారులు సహాయక చర్యలుచేపట్టారు. చైన్‌పూర్ పంచఖపన్ మున్సిపాలిటీల్లో కొండచరియలు విరిగిపడి హేవా నది ప్రవాహాన్ని అడ్డుకున్నాయి. దీనితో వరదలు




సంభవించినట్లు అధికారులు తెలిపారు. వరదలకు పలు ప్రాంతాల్లో ఇళ్లు కొట్టుకుపోయాయి. దేశంలోకి గత బుధవారం రుతుపవనాలు ప్రవేశించాయి. దీనితో రానున్న రోజుల్లో నేపాల్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు అంచనావేస్తున్నారు. నదుల్లో నీటిమట్టంపెరగడంతో సమీపప్రాంతాలప్రజలకు అధికారులు హెచ్చరికలు జారీచేసారు. వరద సంబందిత మరణాలపై నేపాల్‌ప్రధాని పుష్పకుమార్ దహాల్ దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలుచేపట్టాలని అధికారులు ఆదేశించారు.

# ఇంటి అద్దె భరించలేక విమానంలో ఉద్యోగానికి..

## అవాక్కయిన నెటిజన్లు

**వాషింగ్టన్, జూన్19:** ఖరీదైన ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయాల్సి వచ్చినప్పుడు అక్కడి ఇంటి అద్దెలు భరించడం చాలాకష్టం. అందుకే చాలా మంది కష్టమైనా సరే రెంట్‌తక్కువ ఉంటుందని సుదూర ప్రాంతాలనుంచి ఆఫీసులకు వెళుతుంటారు. బండిమీదో, బస్సులోనో గంటల తరబడి ట్రాఫిక్ ను దాటుకుంటూ విధులకు చేరుకుంటారు. అయి తే అమెరికాలో ఓ అమ్మాయి మాత్రం ఇంటి అద్దె లు భరించలేక వందలమైళ్లు ప్రయాణం చేస్తోంది. అదికూడా విమానంలో. వినడానికి విడ్డూరంగా ఉన్నా ఇది నిజం! సౌత్ కరోలినాలోని కార్లెస్టన్ ప్రాంతానికి చెందిన 21ఏళ్ల సోఫియా సెలెంటానో యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియాలో చదువుతోంది. వేసవి సెలవులకు కార్లెస్టన్‌కు వచ్చిన ఆమెకు న్యూజెర్సీలోని ఒగిలివ్ హెల్త్ అనే అడ్వర్టైజింగ్ సంస్థలో సమ్మర్ ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం లభించింది. అయితే న్యూజెర్సీలో ఇంటి అద్దెలు చాలా ఎక్కువ. శివారు ప్రాంతాల్లో ఉండాలన్నా కనీసం నెలకు3400 డాలర్లు చెల్లించాలి. అయితే రెండునెలల తన ఇంటర్న్‌షిప్ కాలంలో సోఫియా వారానికి ఒకరోజే ఆఫీసుకు వెళ్లాలట. దీంతో అద్దెలు భరించలేని ఆమె వినూత్న ఆలోచన చేసింది. కార్లెస్టన్ నుంచి సుమారు 700 మైళ్ల



దూరంలో ఉన్న నూజెర్సీకి వారానికి ఒకరోజు విమానంలో వెళుతోంది. రెండు నెలల్లో మొత్తంగా 8రోజులు ఆమె ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా అందుకు విమాన టికెట్, క్యాబ్ ఖర్చులు అంతా కలిపి 2,250 డాలర్లే ఖర్చవుతుందట. న్యూజెర్సీలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉండటం కంటే తన ఇంటినుంచే వెళ్లడం మంచిదని భావించిన సోఫియా విమానప్రయాణం చేస్తోంది. అయితే ఇందుకోసం తాను తెల్లవారుఝామున 3 గంటలకే లేవాల్సి వస్తుందని, రాత్రి పొద్దుపోయాక ఇల్లు చేరుతున్నానని ఆమె చెబుతోంది. ఈ విషయాన్ని సోఫియా ఇటీవల తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో ఆమె జర్నీ కథ తెలుసుకుని నెటిజన్లు అవాక్కవుతున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుండగా మరి కొందరు మాత్రం అంత ఇబ్బందులు పడటం అవసరమా? అంటూ విమర్శిస్తున్నారు. ఏదేమైనా సోఫియా స్టోరీ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

# గుర్బాని ప్రత్యక్షప్రసారం అనుమతులపై విపక్షాల ధ్వజం

## నేడు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతున్న మాన్ ప్రభుత్వం

**అమృత్‌సర్,జూన్ 19:** పంజాబ్ ప్రభుత్వం హర్మీందగర్‌సాహిబ్‌నుంచి గుర్బానిని నేరుగా ప్రత్యక్షప్రసారం చేసేందుకు అనుమతించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడుతోంది. హర్మిందర్‌సాహిబ్ లేదా స్వర్ణదేవాలయం నుంచి గుర్బానిని నేరుగా ప్రసారంచేసే ప్రతిపాదనను భగవంతసింగ్ మాన్ తొలుత ప్రతిపాదించారు. గుర్బాని ప్రతి ఒక్కరి హక్కు అని ఉచితంగానే ప్రసారంచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంజాబ్ చరిత్రలోనే చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని, అందరు భక్తుల డిమాండ్‌మేరకు సిక్కు గురుద్వారా చట్టం 1925లో కొత్త క్లాజ్‌ను చేరుస్తున్నట్లు మాన్ చెప్పారు. స్వర్ణదేవాలయం నుంచి గుర్బానిని నేరుగా ప్రసారంచేయడానికి నిర్ణయించామన్నారు.ఎలాంటి టెండర్ కూడా అవసరం లేదని, 20వ తేదీ కేబినెట్‌లో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. శిరోమని గురుద్వారా ప్రభందక్‌కమిటీ గుర్బాని ప్రత్యక్షప్రసారానికి హక్కులు మంజూరుచేసిందని పిటిసి నెట్‌వర్క్ గుర్బానిని ప్రసారంచేస్తుందని, ఈ నెట్‌వర్క్ బాదల్ కుటుంబానికి చెందినదేనని తెలుస్తోంది. అంతేకాకుండా పిటిసి గుత్తాధిపత్యాన్ని నిరోధించి అన్ని టెలివిజన్ ఛానళ్ల



ఉచితంగాప్రసారం చేసేందుకు హక్కులు మంజూరు చేస్తోంది. శిరోమణి అకాలిదళ్ పంజాబ్‌లో ఆప్ ప్రత్యర్థిగా ఆధిపత్యంతో ఉంది. అకాలిదళ్‌ను బాదల్ వర్గీయులే పర్యవేక్షిస్తున్నారు. అంతకుముందు మాన్‌చేసిన ప్రతిపాదనను ఎస్‌జిపిసి, బాదల్ వర్గం, అకాలిదళ్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఎస్‌జిపిసి చీఫ్ హర్జీందర్‌సింగ్ ధామి మాట్లాడుతూ సిఎం భగవంత్‌మాన్‌జీ సిక్కుల మతపరమైన అంశాల్లో గందరగోళం సృష్టించకూడదని కోరారు. రాజకీయ లబ్దికోసం సిక్కుల మత స్వేచ్ఛను ముడిపెట్టవద్దన్నారు. గుర్బానిని ప్రసారంచేయడం అంటే సామాన్యవిషయం కాదని, గుర్బాని పవిత్రత, నైతిక నియమావళిని విస్మరించకూడదన్నారు. అకాలిదళ్‌కు చెందిన దల్జీత్‌సింగ్ చీమా పంజాబ్‌సిఎం చేపట్టిన ఈ కార్యాచరణ రాజ్యాంగ వ్యతిరేకమని సిక్కు మత వ్యవహారాల్లో నేరుగా జోక్యంచేసుకోవడమేనన్నారు. సిక్ గురుద్వారా చట్టం పార్లమెంటు పరిధిలో ఉందని, సిక్‌మతస్తులు ఎస్‌జిపిసికి ఓటింగ్‌ద్వారా ఎన్నికవుతారని, గురు ఘర్ ను పార్లమెంటు చట్టం ద్వారానే ఎన్నుకుంటారు. ఈ కమిటీ ఇపుడు మాన్‌నిర్ణయానికి ఏదైనా ప్రత్యేక తీర్మానం తెచ్చిందా అని చీమా ప్రశ్నించారు. కేజ్రీవాల్ పర్యవేక్షణలో ఈ ఉత్తర్వులు అమలయితే సిక్కుమతస్తులు ఎంత మాత్రం సహించబోరన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్లమెంటుచేసిన సిక్ గురుద్వారా చట్టం మార్పులుచేసేందుకు రాష్ట్రప్రభుత్వానికి ఎంత మాత్రం అధికారం లేదన్నారు. కేంద్రచట్టానికి పంజాబ్‌ప్రభుత్వం ఎలా మార్పులు చేస్తుందని కాంగ్రెస్‌కు చెందిన సుఖ్‌పాల్‌సింగ్ ఖైరా ప్రశ్నించారు.

# మతఘర్షణల్లో చనిపోయిన కుటుంబాలకు పరిహారం చెల్లింపుల్లోనూ బిజెపి ప్రభుత్వం వివక్ష: సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 19:** కర్ణాటకలో 2018 నుంచి ఇప్పటివరకూ మతఘర్షణల్లో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థికసాయం చెక్కురూపంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అందచేసారు. ఇకపై రాష్ట్రంలో ఇలాంటి హత్యలు జరగబోవని కఠినంగా అణిచివేస్తామన్నారు. సిద్ధరామయ్య చెప్పిన వివరాలప్రకారం దక్షిణ కన్నడ జిల్లాలో దీపక్ రావు 2018 జనవరి మూడున హత్యకు గురయితే అదేజిల్లాలో మసూద్ 2022 జులై 19వ తేదీ హత్యకు గురయ్యారు. మహమ్మద్‌ఫాజిల్‌ను జులై 28వ తేదీ, అబ్దుల్ జలీల్‌ను డిసెంబరునెలలోను, ఇద్రిస్ పాషా అనే వ్యక్తిని మాండ్యలో 2023 మార్చినెలలోను మతపరమైన ఘర్షణల్లో బలయ్యారు. అలాగే గదగ్ ప్రాంతంనుంచి షమీర్ అనే వ్యక్తిని కూడా 2022 జనవరి 17వ తేదీ ఘర్షణల్లో జరిగిన దాడుల్లో హత్యకు గురయ్యాడని సిద్ధరామయ్య తెలిపారు. సిద్ధరామయ్య సిఎంగా ఉన్న కాలంలోనే దీపక్‌రావు హత్యకు గురయ్యారు. మిగిలిన ఐదుగురు బిజెపి హయాంలో హత్యకు గురయినట్లు తేలింది. పరిహారం చెల్లింపుల్లోను బిజెపి ప్రభుత్వం పక్షపాతం చూపిం



చిందని, బిజెపి నాయకులకుటుంబాలకు మాత్రమే పరిహారం అందించిందని చెప్పారు.

శివమొగ్గ, దక్షిణ కన్నడ జిల్లాల్లో ఇదే అమలయిందన్నారు. ప్రవీన్ నెట్టార్ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సిఎంగా ఉన్న కాలంలోనే హత్యకు గురయ్యారు. బొమ్మై స్వ యంగా ఆయన ఇంటికి వెళ్లి పరిహారం చెక్కు ఇచ్చా రని ఆరోపించారు. అదేసమయంలో మసూద్, ఫాజిల్‌ల ఇళ్లకు కూడా వెళ్లాలని కాని అలాజరగలేద న్నారు. హర్ష, ప్రవీణ్‌నెట్టార్ కుటుంబీకులకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చారని, ముస్లింల కుటుంబాలను మాత్రం విస్మరించారని ఆరోపించారు. అందరినీ సమాన దృష్టితో చూడాలన్న భావనతోనే ఇపుడు అందరికీ పరిహారం చెల్లిస్తున్నామని, అలాగే వారికుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తా మన్నారు. బిజెపి ప్రభుత్వం పరిహారం చెల్లింపుల్లోను పార్టీ వివక్ష చూపించిందని సిద్దరామయ్య ఆరోపించారు. అన్ని మతాలకు చెందిన వారిని పరిరక్షిస్తామని, హిందువులు, ముస్లిమ్‌లు, క్రిస్టియన్లు, సిక్కుల ఎవరైనా సరే సమానత్వంతో చూస్తామని తెలిపారు. చట్టాల్లో వీరికి వివక్ష ఎక్కడా లేదని అందరినీ సమానంగానే చూడాలని ఆదేశించిందన్నారు.

# విద్యార్థులకు అమెరికా వీసా స్లాట్లు విడుదల




**న్యూఢిల్లీ, జూన్19:** అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించేందుకు సిద్ధమయ్యేవారికి ఊరట కలిగించే విషయం ఎంతోకాలంగా వేచి చూస్తున్న విద్యార్థి వీసా ఇంటర్వ్యూల అపాయింట్‌మెంట్ స్లాట్లు విడుదలయ్యాయి. జులై నుంచి ఆగస్టు మధ్య కాలానికి ప్రస్తుతం ఇవి అందుబాటులో ఉన్నాయని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది. యుఎస్ ట్రావెల్ డాట్‌కాం. సందర్శించి అపాయింట్‌మెంట్‌లను బుక్ చేసుకోవచ్చని సూచించింది. అమెరికాలో ఉన్నత విద్యకోసం యేటా వెళ్లేవారిలో భారతీయులే ఎక్కువగా ఉంటున్నారు. గతేడాది 1.25 లక్షల మంది విద్యార్థులకు వీసాలు జారీ చేసింది. మరే దేశానికి ఈ స్థాయిలో వీసాలు ఇవ్వ లేదు. అమెరికాకు వచ్చే ప్రతి అయిదుగురిలో ఒకరు భారతీయ విద్యార్థి ఉంటున్నారని, ఈ యేడాది ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. ఇటీవల జరిగిన వీసా డే వార్షికో త్సవం సందర్భంగా ఒకేరోజు దేశ వ్యాప్తంగా ఉన్న కాన్సులేట్ల ద్వారా 3500 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వ హించినట్లు అమెరికన్ ఎంబసీ వెల్లడించింది. ఇదిలా ఉంటే అమెరికాలోని విద్యాసంస్థలు ప్రతి సంవ త్సరం రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు, డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మనదేశ విద్యార్థులు అధికంగా వెళుతుంటారు. ఇప్ప టికే అనేక మంది భారతీయ విద్యార్థులు వివిధ వర్సిటీల నుంచి 20 ధృవపత్రాలను పొందారు. వీరికి ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంతో బాటు హైదరాబాద్,చెన్నై,ముంబయి,కోల్‌కతాల్లోని కాన్సులేట్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు ఉంటాయి.

# కెనడాలో ఖలిస్థాన్ టైగర్‌ఫోర్స్ చీఫ్ కాల్చివేత


**న్యూఢిల్లీ, జూన్ 19:** ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్, గురునానక్ సిక్ గురుద్వారా సాహిబ్ అధిపతి హర్‌దీప్ సింగ్ నిజ్జర్ (46)ను కెనడాలోని ఓ గురుద్వారాలో కాల్చి చంపారు. ఇద్దరు గుర్తుతెలియని యువకులు గురుద్వారా సాహిబ్ ప్రాంగణంలో ఈ దాడికి పాల్పడ్డారు. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ సభ్యులకు కార్యకలాపాల నిర్వహణ, నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం, శిక్షణ, ఆర్థిక సహకారం వంటివి హర్‌దీప్ సింగ్‌కు సిక్ ఫర్ జస్టిస్ సంస్థతో కూడా సన్నిహిత సంబంధాలున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాలో ఖలిస్థాన్ మద్దతుదారులు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ఇతడి హస్తం ఉంది. హర్‌దీప్ సామాజిక మాధ్యమ ఖాతాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు, చిత్రాలు ఉన్నాయి. గతంలో పంజాబ్ ముఖ్యమంత్రిగా అమరీందర్‌సింగ్ ఉన్న సమయంలో కెనడాకు అప్పగించిన మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఇతడి పేరును కూడా చేర్చారు. 2018లో ఈ జాబితాను కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు అప్పగించారు. పంజాబ్ రాష్ట్రంలో కూడా హర్‌దీప్‌సింగ్‌పై చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే అతడిపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ



అయ్యింది. హర్‌దీప్ పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లోని బహర్‌సింగ్ పుర గ్రామానికి చెందిన వ్యక్తి. అతడికి చెందిన భూమిని పంజాబ్ ప్రభుత్వం సీజ్‌చేసింది. ప్రస్తుతం హర్‌దీప్ సింగ్ కుటుంబీకులు ఎవరూ స్వగ్రామంలో లేరు. ఖలిస్తాన్ లిబరేషన్ ఫోర్స్ నేత అవతార్‌సింగ్ ఖాండా బ్రిటన్‌లోని ఓ ఆసుపత్రిలో గత గురువారం మరణించాడు. వారిస్ పంజాబ్‌దే అధినేత అమృత్‌పాల్‌సింగ్ పరారీ సమ యంలో సాయం చేసింది ఇతడే. తీవ్ర అస్వస్థతతో బర్మింగ్‌హామ్‌లోని ఓ వైద్యశాలలో మృతి చెందాడు.

# ప్రేమికులను కాల్చి చంపి, మొసళ్లకు వేసిన కుటుంబ సభ్యులు!

**భోపాల్, జూన్ 19:** పరువు రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది. ఇద్దరు ప్రేమికులను యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హత్య చేశారు. ఒకేసారి ఇద్దరినీ తుపాకీతో కాల్చి చంపారు. అంతటితో ఆగకుండా ఆనవాళ్లను చెరిపేసేందుకు వాళ్ల మృతదేహాలకు బలమైన రాళ్లు కట్టి, మొసళ్లు తిరిగే నదిలో పడేశారు. ఈ దారుణ ఘటన మధ్య ప్రదేశ్‌లోని మొరేనా జిల్లాలో చోటు చేసుకుంది. జూన్ 3న జరిగిన ఈ పరువుహత్య తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన లుగా తన కుమారుడితో పాటు, పొరుగు గ్రామానికి చెందిన యువత కనిపించడం లేదని రాధేశ్యామ్ తండ్రి పోలీసులుకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగలోకి వచ్చింది. వారిద్దరూ హత్యకు గురైనట్లు అనుమానించిన ఆయన వారిద్దరి మధ్య సంబంధాన్ని కూడా పోలీసులకు చెప్పాడు. అయితే కుటుంబసభ్యులు వ్యతిరేకించడంతో వారిద్దరూ ఎక్కడికో పారిపోయి ఉంటారని పోలీసులు మొదట భావించారు. కానీ వాళ్లిద్దరూ కలిసి వెళ్లినట్లు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో యువతి



వివరాల ప్రకారం రతన్‌బసాయ్ గ్రామానికిచెందిన శివానీ తోమర్ (18), పకక్కనున్న మరో ఊరికి చెందిన రాధేశ్యామ్ తోమర్ (21) గత కొన్నాళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం శివానీ ఇంట్లో తెలియడంతో కుటుంబీకులు ఆమెను హెచ్చరించారు. ఇకపై అతడిని కలవొద్దని. అయినప్పటికీ ఆమె రాధేశ్యామ్‌తో తన బంధాన్ని కొనసాగించింది. దీంతో ఆగ్రహం చెందిన ఆమె కుటుంబీకులు ఊరి పొలిమేరలో సమీపంలో ఇద్దరినీ తుపాకీతో కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. గత కొన్ని రోజు తండ్రిని, అతడి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించడంతో తామే హత్య చేసినట్లు అంగీకరించారు. అంతేకాకుండా మృతదేహాలకు రాళ్లుకట్టి చంబల్‌నదిలో పడేసినట్లు చెప్పారు. దీంతో మృతదేహాలను బయటికి తీసేందుకు గత ఈతగాళ్ల సాయం తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ నదిలో దాదాపు 2500 మొసళ్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ భేటీ

**న్యూఢిల్లీ, జూన్19:** అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చైనా అధినేత జిన్‌పింగ్‌తో సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశం బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో చోటు చేసుకుంది. నిఘా బెలూన్ ఘటన తర్వాత అమెరికా, చైనా సంబంధాల్లో తలెత్తిన ఉద్రిక్తతలను చల్లార్చడానికి ఈ సమావేశం అత్యంత కీలంగా మారింది. తొలుత వీరిద్దరి సమావేశంపై స్పష్టత లేదు. సాధారణంగా అమెరికా విదేశాంగ మంత్రులు చైనాలో పర్యటించే సమయాల్లో చాలాసార్లు వారు దేశాధ్యక్షుడితో భేటీ అయ్యే అవకాశంరాదు. చాలా అరుదుగా మాత్రమే భేటీ జరుగుతుంది. తాజా భేటీ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు పక్షాలు చర్చల్లో పురోగతిసాధించి కొన్ని అంశాలపై ఒప్పందానికి వచ్చాయి. ఇది చాలా శుభపరిణామం. అమెరికా, చైనా బంధం బలోపేతం చేయడానికి బ్లింకెన్ పర్యటన సహాయపడుతుంది. దేశాల మధ్య భేటీలు పరస్పర గౌరవం, చిత్తశుద్ధితో సాధ్యమవుతాయి అని పేర్కొన్నారు. ఈ భేటీకి ముందు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ మూడు గంటలపాటు చైనా విదేశాంగ మంత్రి క్విన్‌గాంగ్ అత్యున్నత దౌత్తవేత్త వాంగ్ యితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వాంగ్ యీ మాట్లాడుతూ దిగజారుతున్న అమెరికా, చైనా సంబంధాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు ఆరోగ్యకరమైన సుస్థిరబంధాన్ని పెంచాలి. సరికొత్త తరంలో చైనా, అమెరికా కలిసి ముందడుగు వేసేందుకు సరైన మార్గం వెతకాలి అని వ్యాఖ్యానించారు. బైడెన్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక చైనాను సందర్శిస్తున్న అత్యున్నత స్థాయి అమెరికా నేత బ్లింకెన్ కావడం గమనార్హం. ఆయన బీజింగ్ పయనం కావడానికి ముందు విలేకరులతో మాట్లాడుతూ చైనాతో ఉన్న పోటీని వివాదంగా మార్చదలుచుకోలేదు అని పేర్కొన్నారు. అపార్థాలకు తావు లేకుండా చూడటానికి ఇరు దేశాల నేతల మధ్య కమ్యూనికేషన్లను మెరుగుపరచుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# రాయ్‌గఢ్‌లో రైల్వే ఓవర్‌బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొన్న ప్రైవేటు బస్సు

## 26మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం

**రాయ్‌గఢ్, జూన్ 19:** చత్తీగఢ్‌లో రాయిగఢ్ జిల్లాలోని ఓ వంతెన రెయింగ్‌ను సోమవారం ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి ఢీకొనగా 26 మంది ప్రయాణికులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. వారిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వారు అన్నారు. ఘర్‌ఘోడ ప్రాంతం సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి దర్రీడిప వద్ద ఉదయం ఎనిమిది గంటలకు ఈ బస్సు ప్రమాదం జరిగిందని పోలీసు అధికారి ఒకరు చెప్పారు. ఓ ప్రైవేటు బస్సు రాయ్‌గడ్ నుంచి లైలుంగాకు వెళుతుండగా డ్రైవర్‌కు బస్సుపై అదుపు తప్పడంతో బస్సు దూసుకెళ్లి రైల్వే ఒవర్‌బ్రిడ్జికి చెందిన రెయిలింగ్ గోడను ఢీకొని అందులో ఇరుక్కుపోయిందిన ఆయన అన్నారు. కాగా ఈ ప్రమాదంలో 26 మంది ప్రయాణికులు గాయపడ్డారని, వారిలో ఎనమిది మందికి రాయ్‌గఢ్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతున్నదని ఆ అధికారి అన్నారు. కాగా మిగితా 18 మంది ప్రయాణికులకు ఘడ్‌ఘోడ వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత డిశ్చార్జి చేశారని అన్నారు. కాగా ప్రమాద స్థలం నుంచి బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదం జరిగిన ఘటనా స్థలం నుంచి పారిపోయిన డ్రైవర్ ఆచూకీ కోసం గాలిస్తున్నారని ఆ అధికారి అన్నారు.

# ఉపగ్రహ ప్రయోగ వైఫల్యం ఓ పెద్ద లోపం: వెల్లడించిన ఉత్తరకొరియా



**న్యూఢిల్లీ, జూన్19:** తమ తొలి ఉపగ్రహ ప్రయోగ వైఫల్యం ఓ పెద్ద లోపమని ఉత్తరకొరియా కీలక అధికారులు పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లోనే మరోసారి ప్రయోగం చేపడతామని వారు వెల్లడించినట్లు ఆ దేశ అధికారిక మీడియా కెసిఎన్ఏ వెల్లడించింది. ఉత్తరకొరియాలోని వర్కర్స్ పార్టీ మూడు రోజులపాటు నిర్వహించిన సమావేశం ముగిసింది. శక్తిమంతమైన అణ్వాయుధాల తయారీని మరింత వేగవంతం చేస్తామని కిమ్‌జోంగ్, ఆయన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో ప్రతిజ్ఞచేశారు. అమెరికా, దక్షిణ కొరియా దళాల కదలికలను గుర్తించేందుకు త్వరగా అంతరిక్ష టెక్నాలజీపై పట్టు సాధించాలన్న కిమ్ ఆశయానికి ఈ వైఫల్యం ఎదురుదెబ్బగా భావించింది. దీంతోపాటు దేశంలోని సాంకేతికత ఆధునీకరణ వంటి అంశాలపై పార్టీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు కెసిఎన్ఏ వెల్లడించింది. ఈ ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించిన ఏర్పాట్లలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన అధికారులను ఈ సమావేశంలో కొరియన్ వర్కర్స్ పార్టీ నిందించింది. ఈ వైఫల్యాల నుంచి వీలైనంత త్వరగా నేర్చుకుని అతి వేగంగా మరో ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టాలని వారికి టార్గెట్ నిర్ణయించారు. కానీ ఈ ప్రయోగాన్ని ఎప్పటిలోగా నిర్వహించాలనే అంశం మాత్రం వెల్లడించలేదు. మరోవైపు దక్షిణ కొరియా నిఘా బృందాలు మాత్రం ఈ ప్రయోగ వైఫల్యానికి ఎవరిని బాధ్యులను చేసిందో మాత్రం వర్కర్స్ పార్టీ వెల్లడించలేదు. వర్కర్స్ పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం సందర్భంగా శత్రుదేశాలైన దక్షిణ కొరియా, అమెరికా తీరు వల్ల ఈ ప్రాంతంలో మారుతున్న పరిస్థితులపై సమీక్షించారు. దీంతోపాటు అమెరికా వ్యతిరేక దేశాలకు సంఘీభావంగా పనిచేయాలని నిర్ణయించారు. 2022 నుంచి ఉత్తర కొరియా దాదాపు 100 క్షిపణి పరీక్షలు నిర్వహించింది. వీటిల్లో కొన్ని నిఘా ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించినవి కూడా ఉన్నాయి.



## గాంధీభవన్‌లో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యే విష్ణు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, నాయకులు హర్కర వేణుగోపాల్, నిరంజన్‌లు పాల్గొన్నారు. కాగా గోషామహల్ జాంబాగ్ డివిజన్‌లో రాహుల్‌గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కేక్ కట్ చేసి చిన్నపిల్లలకు తినిపించారు. అదేవిధంగా టిపిసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. దేశాన్ని ఐక్యం చేసిన ధీశాలి రాహుల్‌గాంధీ అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. నిన్నటి త్యాగలకు వారసుడు, రేపటి భారతావనికి ఆశాజ్యోతి అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మోడీ పాలనలో అవినీతిపరులకు జైలు ఖాయం

### బండి సంజయ్‌పై మాజీ ఎంపి పొన్నం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** దేశంలోని మోడి పాలనలో అవినీతి పరులు జైలుకు వెళ్లడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి.సుభాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.
బండి సంజయ్‌కి ఎవరో హైప్ ఇవ్వాల్సిన అవసరం లేదని, బిజెపిలో ఎవరి ప్రాధాన్యత వారిదే అన్నారు. బండి సంజయ్ పాదయాత్రలతో బిఆర్ఎస్, దాని బి టీం కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ చీకటి ఒప్పందం జగమెరిగిన రహస్యమే అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కెసిఆర్ డబ్బులు పంచారన్నారు. కాంగ్రెస్‌లో గెలిచే ఎమ్మెల్యేలు చివరికు వెళ్లేది బిఆర్ఎస్‌కే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటేస్తే, బిఆర్ఎస్‌కు ఓటేసినట్లే అన్నారు.

### యూనిఫామ్ సివిల్ కోడ్‌తో మరింత పటిష్టంగా దేశం: గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన, పటిష్టమైన ప్రజాస్వామ్యం కోసం భారతదేశానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సివిల్ కోడ్ అవసరం అని బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. యునిఫాం సివిల్ కోడ్ అమలు ఆవశ్యకతపై లా కమిషన్ చర్చను ప్రారంభించిందన్నారు. భారతదేశంలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి మద్దతు ఇచ్చే వారందరూ యుసిసిసికి అనుకూలంగా ఉండాలన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకట విడుదల చేశారు. వాస్తవానికి యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించిన చట్టం చేయాలని భారత అదత్యున్నత న్యాయస్థానం పార్లమెంటు ఆదేశించిందని పేర్కొన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ కలిగి ఉండటం వల్ల కేసులు త్వరగా పరిష్కరించడానికి, న్యాయాన్ని అందించడానికి సహాయం చేస్తుందన్నారు. భారతదేశంలో యునిఫాం సివిల్ కోడ్‌కు మద్దతు ఇవ్వడానికి బలమైన కారణం ఉందని, మతపరమైన విధేయతతో సంబంధం లేకుండా భారతీయులందరూ దీనికి మద్దతు ఇవ్వాలన్నారు.

## కాశీం, విమలక్క, సంధ్యపై ఉపా కేసులు ఎత్తివేయాలి

### కాలంచెల్లిన దేశద్రోహ చట్టాలను ఎత్తివేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ నేత కూనంనేని లేఖ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యలపై పోలీసులు పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కాలం చెల్లిన దేశద్రోహ చట్టం ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపా కేసును ఎత్తివేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సోమవారం లేఖ రాశారు. తాడ్వాయి పరిధిలో ప్రొఫెసర్ హరగోపాల్ సహా పలువురిపై ఉపా(చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం) దేశ ద్రోహ కేసులను ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఉపసంహరించడం అభినందనీయమని కూనంనేని లేఖలో పేర్కొన్నారు.
పౌరసమాజం నుంచి వచ్చిన స్పందనను పరిగణనలోకి తీసుకొని స్వయంగా పరిశీలించి కేసు ఉపసంహారణకు చొరవ తీసుకోవడాన్ని స్వాగతించారు. అయితే తాడ్వాయిలో 152 మందిపై ఉపా, దేశద్రోహం కేసులు పెట్టినప్పటికీ ప్రొఫెసర్ హరగోపాల్‌తో సహా ఆరుగురిపైనే కేసును ఉపసంహరించుకున్నట్టు పోలీసులు ప్రకటించారు. కానీ ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యపై కేసులు ఉపసంహరించబడలేదని లేఖలో పేర్కొన్నారు. వీరంతా ప్రజా జీవితంలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ కాశీం తెలంగాణ ఉద్యమంలో తన ఉపన్యాసాలు, రచనలతో చైతన్యపరిచారని తెలిపారు. కాశీం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చి కష్టపడి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. కాబట్టి వారిపై ఉన్న ఉపా కేసులను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా 22న సంచలనం సృష్టిద్దాం

- రేపటి యోగా డేను విజయవంతం చేయండి
- 27 నుంచి మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ కార్యక్రమాలు
- బిజెపి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్‌లో బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్రంలోని కార్యకర్త మొదలు రాష్ట్ర నాయకత్వం వరకు ప్రతి ఒక్కరు తమతమ పోలింగ్ పరిధిలో సగటున వంద ఇండ్లకు వెళ్లి సంచలన సృష్టించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కోరారు. పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం శక్తి కేంద్రాల వారీగా సమావేశం నిర్వహించి, ఎవరెవరు ఏ ప్రాంతాలలో తిరిగి ప్రజలను కలవాలనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఏ ఇంటికి వెళ్లినా ఆ ఇంటికి నరేంద్రమోడీ పాలనా విజయాలు, ప్రజలకు చేసిన మేలుపై ప్రచురించిన కరపత్రాలను పంచడంతో పాటు 9090902024 నెంబర్‌రు డయల్ చేసి మిస్డ్ కాల్ ఇచ్చేలా చూడాలన్నారు. ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా యోగా డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పోలింగ్ బూత్‌ను శక్తివంతం చేయడమే లక్ష్యంగా మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ పేరుతో ఈనెల27 నుంచి జూలై 5వ తేది వరకు కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 27న కార్యకర్తలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగిస్తారన్నారు. మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్‌లో భాగంగా పార్లమెంటుకు పది మంది చొప్పున తెలంగాణ నుంచి 170 మందిని ఎంపిక చేశామన్నారు. వీరంతా ఇతర రాష్ట్రాలకు వెళ్లి, పోలింగ్ బూత్ కమిటీల బలోపేతంపై దృష్టిసారిస్తారన్నారు. తెలంగాణకు సైతం ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 900 మంది కార్యకర్తలు ఈ నెల 27న వస్తున్నారని, వీరంతా ఏడు రోజులు పాటు ప్రతి శక్తి కేంద్రంలో పర్యటించబోతున్నట్లు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే పెన్షన్ విడుదల చేయండి

- సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

### బండి సంజయ్‌కుమార్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్న మీ ప్రభుత్వం అసలు వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులతో పాటు, పెన్షనర్ల కుటుంబాలు ఎలా ఉన్నాయో, ఎప్పుడైనా అడిగి తెలుసుకున్నారా అంటూ ప్రశ్నించారు. ఉద్యోగులకు నెలనెల సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని, రిటైర్డ్ ఉద్యోగులకు సైతం సకాలంలో పెన్షన్ ఇవ్వకపోవడం దారుణమని మండి పడ్డారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. గత రెండు నెలలుగా చాలా జిల్లాల్లో రిటైర్డ్ ఉద్యోగులను పెన్షన్ ఇవ్వలేదు, రిటైర్డ్ ఉద్యోగులకు వృద్దాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలు ఉంటున్నాయన్నారు. ఔషధులకు, మెడిసిన్, పౌష్టికాహారం కోసం డబ్బులు తప్పనిసరిగా అవసరం అవుతాయన్నారు. ఇది తెలిసి కూడా వారికి పెన్షన్ సకాలంలో చెల్లించకపోవడం అమానవీయం అన్నారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ మీ పాలన కారణంగా అప్పుల కుప్పగా మారిందన్నారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు అదే రోజున రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పిన మీ మాట ప్రకటనలకు పరిమితమైందన్నారు. నెలల తరబడి రిటైర్డ్ ఉద్యోగులంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 460 మంది ఉద్యోగుల పెన్షన్ ఫైళ్లు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులందరిది ఇదే పరిస్థితి అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్‌స్కీంను నిర్వీర్యం చేసి, వారికి వైద్య సేవలు అందకుండా చేశారన్నారు. పదోన్నతులు, పోస్టింగులు మీ వదిమాగదులను నియమించుకుని అర్హులకు అన్యాయం చేశారన్నారు. ఈ ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిషన్ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి ఎన్నో విలువైన సూచనలు చేసినా అమలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. ఇదేనా ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు.
ఈనెలాఖరుతో మొదటి పిఆర్‌ఎసి గడువు ముగియబోతుంది. వచ్చేనెల నుంచి కొత్త పిఆర్‌సి అమలులోకి రావాలన్నారు. కానీ ఇప్పటి వరకు మీరు కనీసం పిఆర్‌సి కమిషన్‌ను నియమించంచకపోవడమంటే ఉద్యోగులను, ఉపాధ్యాయులను దగా చేయడమే అన్నారు. కొత్త పిఆర్‌సిఇ అసలు అవసరమే లేదని, ఉద్యోగులు, పెన్షనర్లు మీకు ఓటేయ్యరని మీరు మీ సన్నిహితులతో అన్నట్లు వాస్తవలు వస్తున్నాయన్నారు. మీకు ఓట్లు, సీట్లే తప్ప ప్రజల బాగోగులు పట్టకపోవడం దుర్మార్గం అన్నారు. తక్షణమే పిఆర్‌సి వేసి ఉద్యోగులు, పెన్షనర్లు ఆశిస్తున్న విధంగా వేతనాలు, డిఏ పెంచాలని బిజెపి తెలంగాణ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యయుల పక్షాన బిజెపి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## జిమ్‌ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్.. ఒకరి అరెస్టు

**హైదరాబాద్ (మూసాపేట), జూన్ 19, ప్రభాతవార్త:** సనత్‌నగర్, ఫతేనగర్ ప్రాంతాల్లో జిమ్ ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి పేరు హరి సేనాపతి. ఒడిశాకు చెందిన హరి, బంజారాహిల్స్‌లో హెల్త్ అండ్ వెల్‌నెస్ పేరుతో ప్రొటీన్ ప్రొడక్ట్స్ అమ్మే షాప్ నిర్వ హిస్తున్నాడు. ఈ షాప్ ముసుగులో అతడు హానికారక స్టెరాయిడ్స్‌ని అమ్ము తు న్నాడు. ఇతనికి ఫేస్‌బుక్ ద్వారా చెన్నైకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. శ్రీనివాస్ వద్ద నుంచి స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో జిమ్ ట్రైనర్లకు అమ్ముతున్నట్లు పోలీసులు సమాచారం అందింది. వెంటనే రంగం లోకి దిగిన సనత్‌నగర్ పోలీసులు హరి సేనాపతిని అరెస్ట్ చేశారు. అతని వద్ద 33 రకాల ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు. కాగా శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ కేసు గురించి డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మెఫెంటరమైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను ఉన్న హరి సేనాపతిని తాము అరెస్టు చేశామన్నారు. అతని వద్ద ఉన్న 288 ఇంజెక్షన్లను తాము సీజ్ చేశామని, వీటిని మార్కెట్‌లో 1000 రూపాయల నుండి 1400రూపాయల వరకు అమ్ముతున్నారని అన్నారు. ఈ ఇంజెక్షన్లను వైద్యులు ఆపరేషన్ థియేటర్‌లో వినియోగిస్తారని, బిపి లెవెల్స్ తక్కు వగా ఉన్నప్పుడు పెంచడానికి ఈ ఇంజెక్షన్ వాడతారని వివరించారు. అయితే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మేరకు వీటిని వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అహ్మద్ ఖురేషి పరారీలో ఉన్నాడన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఇస్తున్న తెలంగాణ



### ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసిన సర్కార్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి విద్య మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావితరాలు ఆరోగ్యంగా ఉననతంగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ ఆశయం.. ఆలోచన. విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం బాగుకోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ స్థానిక సంస్థలకు చెందిన బడులకు ప్రైవేటు విద్యా సంస్థల నుంచి విద్యార్థుల వలసలు పెరుగుతున్నాయి. 2022-23 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది. లక్షకు పైచిలుకు విద్యార్థులు కొత్తగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పొందారు. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్రప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల నమోదు పెరిగింది. విద్యారంగంలో అత్యధిక గురుకులాలను కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో 1002 గురుకుల పాఠశాలల్లో 5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతుంది.
మన ఊరు- మన బడి మరియు మన బస్తీ- మన మడి పథకం కింద దశల వారీగా రూ. 7289 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 26,815 ప్రభుత్వ పాఠశాలల్లో 23,35,952 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సర్వశిక్షా అభియాన్ కింద 44,588 పనులను చేపట్టి 38,182 పనులను పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 3 సంవత్సరాలలో 3 దశలుగా 26,065 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం రూ. 7289 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తం 12 రకాల సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించనున్నారు. మొదటి దశలో 2021-22 విద్యా సంవత్సరానికి గాను 9123 పాఠశాలలు అంటే 35 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బలోపేతానికి రూ. 3497.62 కోట్ల అంచనా బడ్జెట్‌తో పనులు చేపట్టడం జరిగింది. ఇంటర్మీడియట్ కాలేజీల్లో ప్రతి ఏటా 10 శాతం విద్యార్థుల సామర్థ్యం పెంచుతూ వస్తున్నది. 2015-16 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థుల నుంచి ఎలాంటి ట్యూషన్ ఫీజులను వసూలు చేయకుండా ప్రభుత్వం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తుంది. పరీక్షల సమయంలో విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడం కోసం సైకాలజిస్టులను నియమించారు. ఈ ఆఫీసు విధానాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తుంది. రాష్ట్రంలోని 34 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు. అత్యంత పారదర్శకంగా డిగ్రీ కాలేజీలోలన అడ్మిషన్ల కోసం దోస్త్ విధానాన్ని 2016-17 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావం కంటే ముందు 450 మంది ఉన్న అధ్యాపకుల సంఖ్య మార్చి 31, 2023 నాటికి 1940కి పెరిగింది. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించినందుకు 2019-20 సంవత్సరంలో 96 కాలేజీలకు ఐఎస్‌వో సర్టిఫికేషన్ లభించింది. సాంకేతిక విద్యలో 17 కొత్త భవనాలను రూ. 127.33 కోట్లతో నిర్మించారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత 12 కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్థాపించారు. విద్యార్థుల్లో మార్కుల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు గ్రేడింగ్ విధానాన్ని తీసుకొచ్చారు. డిప్లమా పరీక్షల జావాబుపత్రాల మూల్యాంకనాన్ని ఆన్‌స్క్రీన్ డిజిటల్ ఎవల్యూషన్ సిస్టమ్(ఓఎస్‌డీఈఎస్) విధానాన్ని ప్రవేశ పెట్టారు. డిప్లమా కోర్సుల్లో ఓపెన్ బుక్ సిస్టమ్ విధానానిన ప్రవేశ పెట్టారు. సాంకేతిక విద్యాశాఖ తీసుకొచ్చిన సంస్కరణలతో డిప్లమా కోర్సుల పరీక్షా ఫలితాల్లో 39 శాతం పురోగతి సాధ్యమైంది.

## సుస్థిర నగరాల అభివృద్ధికి టి హాబ్, అర్బాంకో భాగస్వామ్యం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** సుస్థిరమైన నగరాల అభివృద్ధికి టి హాబ్, ఆర్బాంకో భాగస్వామ్యంతో ముందుకు వెళ్లనున్నాయి. పర్యావరణ వ్యవస్థ, మాల్దీవులలో అగ్రగామి పట్టణాభివృద్ధి సంస్థ అయి అర్బాంకో వ్యూవహాత్మకంగా భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మాల్దీవు నగరాలను స్మార్ట్, స్థిరమైన పట్టణ కేంద్రాలుగా మార్చాలనే ఆర్బాంకో సహకారం అందించాలన్న టి హాబ్ లక్ష్యం. స్టార్టప్, నెట్‌వర్క్‌ను, మాల్దీవుల ప్రత్యేక పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను అకూకూలించడానికి అమలు చేయడానికి నైపుణ్యాన్ని ఉపయోగించుకోనున్నారు.
టి.హాబ్ సిఈఓ మహాంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ మాల్దీవులలో స్మార్ట్, స్తిరమైన నగరాలను సృష్టించే ప్రయత్నంలో ఆర్బాంకోతో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.
టి హాబ్ శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, ఆవిష్కరణలో లోతైన నైపుణ్యం ఆర్బాంతో విజయన్ రియాలిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. టి హాబ్‌తో భాగస్వామ్యం మాల్దీవులలో స్మార్ట్, స్థితరమైన నగరాల అభివృద్ధిని వేగవంతం చేస్తుందని తాము నమ్ముతున్నామని ఆర్బాంకో మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ లతీఫ్ అన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండి పడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్, ప్రేమలతా అగర్వాల్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు కాకున్నా దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ఆయన కుటుంబం రాష్ట్రాన్ని కొల్లగొట్టారన్నారు. హరితహారం పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నా రన్నారు. హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేశామని కెసిఆర్ చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేస్తే మొక్కలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. చెప్పిన లెక్కలకు వాస్తవానికి చాలా తేడా ఉందన్నారు. హరితహారం కోసం చేసిన



ఖర్చులో 70శాతం డబ్బులను దోచేశారన్నారు. హరితహారంలో విచ్చల విడిగా డబ్బులను దోచుకున్నారన్నారు. సర్కారు చెబుతున్నట్లు నాటిన మొక్కల రాష్ట్ర భూమి సరిపోదన్నారు. హరితహారంలో ప్రభుత్వం చెబుతున్నవన్నీ కాకి లెక్కలన్నారు. కెసిఆర్ చెప్పేవన్నీ వాస్తవాలు అయితే సమగ్ర విచారణకు ఆదేశించాలన్నారు. నీళ్ల దోపిడి, ఇసుక దోపిడి, చెట్ల పేరుతో దోడిపి, ప్రాజెక్టుల పేరుతో దోపిడి, లిక్కర్ దోపిడి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హరితహారం అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. మొక్కమొక్కకు లెక్క తీస్తామన్నారు. సచివాలయంలో అవినీతి జరిగిందని, అమరవీరుల స్థూపంలో కూడా అవినీతి జరిగిందని, దీనిపై నిపుణుల కమిటీ వేసి విచారణ జరిపిస్తామన్నారు.

## ముగిసిన పాలీసెట్ మొదటి విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్

### రేపటి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పాలీసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్‌లోని సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. సోమవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 25,706 మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసినట్టు సాంకేతిక విద్య కమిషనర్ వాకాటి కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతకు సంబంధించి వెబ్ ఆప్షన్లకు రేపటి(బుధవారం) వరకు అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు 12,274 మంది విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు కావాలో పేర్కొంటూ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రేపటితో ముగియనున్న వెబ్ ఆప్షన్ల అనంతరం సీట్ల కేటాయింపును చేపడతారు.



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, విహెచ్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, ఎర్రసత్యనారాయణ తదితరులు

## రూ. లక్ష రుణం అన్ని కులాలకు ఇవ్వాలి

### పెండింగ్‌లో ఉన్న 5.77లక్షల దరఖాస్తులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 19 ,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 14బిసి కులవృత్తులకు లక్షరూపాయల సహాయం ప్రకటించిందని దీనిని బిసి జాబితాల్లోని 130 కులాలకు వర్తింపజేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన బిసిబంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని గత ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న 5లక్షల 77వేల మందికి వెంటనే సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలోని ఓహోటల్‌లో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్‌ల ఆధ్వర్యంలో బిసి సంక్షేమసంఘం స్వర్ణోత్స వాలు నిర్వహించారు. ఈవేడుకల్లో కృష్ణయ్యతో పాటు మాజీ ఎంపి వి.హనుమంతరావుతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిసిలు అన్నివిధాలుగా అన్యాయానికి గురవుతున్నారని 9ఏళ్ల కెసిఆర్ పాలనలో బిసిలకు సబ్సిడీ రుణాలు విడుదల కాలేదని ఆరోపించారు. బిసి కార్పోరేషన్‌లోని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బిసి కులగణన చేపట్టాలని, మండల్ మిషన్ సిఫార్సలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆర్.కృష్ణయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా బిసి కళాకారుడు రామలింగం పాడిన పాటకు విహెచ్ నృత్యం చేసి అందరినీ ఉత్తేజపరిచారు.

# 8వ అంతస్తు పైనుంచి దూకి ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్య



ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### అదనపు కట్నం కోసం నిత్యం భర్త వేధింపులే కారణం!

**హైదరాబాద్ (సికిందరాబాద్), జూన్ 19, ప్రభాతవార్త:** అదనపు కట్నం కోసం భర్త పెడుతున్న వేధింపులు తాళలేక ఓ మహిళ తన ఇద్దరు పిల్లలు సహ ఆత్మ హత్య చేసుకుంది. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సికిందరాబాద్ బన్సీ లాల్‌పేట్ డివిజన్‌లోని జీవైఆర్ బస్తీలో ఈ సంఘటన జరిగింది. కవల పిల్లలైన ఇద్దరిని 8వ అంతస్తు పైనుంచి తోసేసిన మహిళ తాను కూడా దూకి ఆత్మహత్య చేసుకుంది. బన్సీలాల్‌పేట్‌లోని జీవైఆర్ బస్తీలో నివాసం ఉండే సౌందర్య, తన ఇద్దరు రెండు సంవత్సరాల (కుమారుడు, కుమార్తె) నిత్య, నిదర్శన కవల పిల్లలు సోమవారం మధ్యాహ్నం ఎనిమిదవ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అదనపు కట్నం కోసం భర్త నిత్యం పెట్టే వేధింపులు తట్టుకోలేకపోయారు. కొన్నిరోజుల కిందట సౌందర్య కుటుంబసభ్యులకు విషయం చెప్పగా వారు కూడా కోరిన కట్నం కొన్ని రోజుల తరువాత ఇస్తామని చెప్పినప్పటికి వేధింపులు ఆపలేదు. దీంతో సౌందర్య తన పిల్లలను బిల్డింగ్ పైనుంచి తోసేసి తాను కూడా దూకడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులకు సమచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కొద్ది సమయం కిందటి వరకు సౌందర్య తమతోనే చలాకీగా మాట్లాడుతుండగా పిల్లలు ఆడుకుంటుండడం కనిపించిందని, ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవడం ఊహించుకోలేపోతున్నామని స్థానికులు ఆవేదన చెందారు. వారింట్లో తరచుగా గొడవలు జరిగేవని, తాముకూడా వారికి సర్ది చెప్పేవారమని తెలిపారు.

### మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ సంతాపం..

సౌందర్య తన ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సంఘటనకు కారణమైన నిందితుడిపై పోలీసులు కఠినచర్యలు తీసుకుంటారని మంత్రి హామీ ఇచ్చారు. వీరికి ఏరకమైన సహాయం చేయడానికైనా ప్రభుత్వం, మంత్రిగా తాను సిద్ధంగా ఉంటామని శ్రీని వాస్ యాదవ్ తెలిపారు. మృతులకు తన ప్రగాఢసంతాపాన్ని తెలిపారు.

# వ్యవసాయాన్ని, రైతులను కాపాడుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

## నిరంతరాయంగా తాగునీటి కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలి, రుతుపవనాలు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో కెసిఆర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్19:** తెలంగాణ వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పునరుద్ఘాటించారు. వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో పంట సాగుకు అంతరాయం లేకుండా సాగునీటి సరఫరా కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖను సిఎం కెసిఆర్ ఆదేశించారు. అందుకోసం ఎంత ఖర్చు అయినా పర్వాలేదు అని స్పష్టం చేశారు. “పైసలు పోయినా ఫర్వాలేదు పంటలు కాపాడాలి” అని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రుతుపవనాలు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర రైతాంగానికి వానాకాలం పంట సాగునీటి సరఫరాకు ముందస్తు చర్యల కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు,ఇరిగేషన్ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి కెసిఆర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సోమవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలమూరు-రంగారెడ్డి పనుల పురోగతిని కూడా సిఎం కెసిఆర్ సమీక్షించారు. వాతావరణ శాఖ అంచనాల మేరకు జూలై మొదటి వారం దాకా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సూచించారు. ఈ వర్షాభావ పరిస్థితుల రోజుల్లో సాగునీటి కోసం నీటిని విడుదలకు కొద్దిరోజుల పాటు విరామం ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను సిఎం ఆదేశించారు. జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వలను,మిషన్ భగీరథ అవసరాలను సంబంధిత అధికారుల నుంచి సిఎం ఆరా తీశారు. జూలై మొదటి వారంలో వర్షపాతం, రిజర్వాయర్లలో నీటి నిల్వలు తదితర అంశాలను సమీక్షించుకొని, పరిస్థితులకు అనుగుణంగా సముచిత నిర్ణయాలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు.



సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తున్న సిఎం కెసిఆర్

కాళేశ్వరం పరిధిలోని రిజర్వాయర్లలో నీటి నిల్వ వివరాలను సిఎం ఆరా తీశారు. ప్రస్తుతం రంగనాయక సాగర్ జలాశయంలో మూడు టిఎంసీలకు గాను 0.69 టిఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉన్నాయని ఇంజనీర్లు తెలుపగా, రంగనాయకసాగర్ కు రెండు టిఎంసీల నీటిని మిడ్ మానేరు జలాశయం నుంచి తక్షణమే ఎత్తిపోయాలని అధికారులను సిఎం ఆదేశించారు. తద్వారా రంగనాయకసాగర్ జలాశయం కింద ఆయకట్టుకు వానాకాలం పంటకు నీరందించడానికి వీలవుతుందని అన్నారు. ప్రస్తుతం నిజాంసాగర్ జలాశయంలో ఉన్న 4.95 టిఎంసీల నీటి నిల్వలు ఆగస్టు చివరి వరకు 3 తడులకు సరిపోతాయని, ఆ తర్వాత మరో మూడు తడులకు 5 టిఎంసీలు అవసరమని ఇంజనీర్లు సూచించారు. దీని కోసం ఆగస్టులో 5 టిఎంసీలను కొండపోచమ్మ సాగర్ ద్వారా నిజాంసాగర్ కు తరలించాలని సమావేశం నిర్ణయించింది. ఆగస్టు నెలలోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలను సమీక్షించుకొని,కొరత ఏర్పడిన పక్షంలో శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకంద్వారా 30నుంచి 35 టిఎంసీల నీళ్లను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోయాలని నిర్ణయించారు. ఈ ఏడాది మల్లన్నసాగర్ లో మరో 10 టిఎంసీలు నింపాలి ఈ సంవత్సరం మల్లన్నసాగర్ లో మరో 10 టిఎంసీలు నింపాలని నిర్ణయం జరిగింది. వానాకాలం ముగిసి జలాశయాల్లోకి ఇన్ ఫ్లో ఆగిపోయిన తర్వాత అక్టోబర్, నవంబర్ నెలల్లో కాళేశ్వరం వద్ద గణనీయంగా గోదావరి నదుల్లో ప్రవాహంలుంటాయి. రెండో పంట అవసరాల కోసం ఆ నీటిని ఎత్తిపోసి ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్,మిడ్ మానేరు, లోయర్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్,మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్ జలాశయాల్లో తగినంత స్థాయిలో నింపి పెట్టుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. దీని కోసం అన్ని పంపులు,ఏ సమయంలో ఆన్ చేయాలనే విషయంపై ఒక ఆపరేషన్ మాన్యువల్ తయారు చేయాలని సాగునీటి అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సంవత్సరం ఏర్పడినటువంటి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి సాగునీటి శాఖ సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనుల పురోగతిపై సమీక్ష

పాలమూరు రంగారెడ్డి పనులను సిఎం కెసిఆర్ సమీక్షించారు. సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి ఆగస్టు చివరి నాటికి తాగునీటి కోసం నార్లాపూర్,ఏదుల, కరివెన,ఉద్దండాపూర్ జలాశయాలలోకి నీటిని ఎత్తిపోయాలని,అందుకు అవసరమైన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల నుంచి పనులను తొలగించి వాటిని సమర్ధులైన కాంట్రాక్టర్లకు అప్పగించాలని సూచించారు. అదే విధంగా తాగునీటి అవసరాలకు నీటిని మిడ్ మానేరు నుంచి గౌరెల్లి జలాశయంలో కూడా ఎత్తిపోయాలని సిఎం సూచించారు. గౌరెల్లి ఆయకట్టుకు సాగునీటి సరఫరా కోసం కాల్వల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వార్ధా బ్యారేజీ ప్రాజెక్టు పరిపాలన అనుమతి కోసం రూ.4252.53 కోట్లకు ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించామని ఈఎన్సీ మురళీధర్ తెలిపారు. కేంద్ర జల సంఘంలో వార్దా బ్యారేజ్ ప్రాజెక్టు డిపిఆర్ పరిశీలన ప్రారంభమైనందున త్వరలో ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి మంజూరు చేయాలని ఈఎన్సీ సిఎం కెసిఆర్ ను కోరారు. ప్రాజెక్టుకు పరిపాలన అనుమతి ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలని సంబంధిత అధికారులను సిఎం సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, సిఎం ముఖ్య సలహాదారు సోమేశ్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం సెక్రటరీలు స్మితా సభర్వాల్,భూపాల్ రెడ్డి, సిఎం ఓఎస్డీ శ్రీధర్ రావు దేశ్ పాండే, ఎత్తిపోతల సలహాదారు పెంటారెడ్డి, ఈఎన్సీలు మురళీధర్,ఎన్.వెంకటేశ్వర్లు,శంకర్, చీఫ్ ఇంజనీర్లు హమీద్ ఖాన్, రమణారెడ్డి, శ్రీనివాస్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెట్టింపు పెరిగిన రిజిస్ట్రేషన్ల రాబడి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా తెలంగాణ సర్కారుకు ఏటా భారీగా ఆదాయం పెరుగుతోంది. 2014లో 2,707 కోట్ల రూపాయలుగా ఉన్న రిజిస్ట్రేషన్ల ఆదాయం ఇప్పుడు అది 19 వేల కోట్ల రూపాయలకు చేరడం విశేషం. గత ఏడాది రిజిస్ట్రేషన్ల రాబడి 18,787 కోట్ల రూపాయలుగా ఉంది. సవరించిన భూముల మార్కెట్ విలువలు, స్టాంప్ డ్యూటీల సవరణ, లీకేజీలు అరికట్టడం వంటి వాటితో రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ఆదాయంలో పెరుగుదల చోటు చేసుకుంది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా రాష్ట్ర ఖజానాకు 2,589.62 కోట్ల రూపాయల మేర ప్రభుత్వ ఖజానాకు చేరింది. తదుపరి 2014-15లో 2,531.05 కోట్ల రూపాయలు,2015-16లో 3,096.97రూపాయలు,2016-17లో 3,529.97 కోట్ల రూపాయలు, 2017-18లో 4,222 కోట్ల రూపాయలు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 18 వేల కోట్ల రూపాయల చొప్పున రాష్ట్ర ఖజానాకు చేరింది. ఇక డాక్యుమెంట్ల విషయానికి వస్తే 2014-15 ఆర్థిక సంవత్సరంలో 8 లక్షల 26 వేల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కాగా, 2015-16లో 10 లక్షల 62 వేలు, 2016-17లో 10 లక్షల 63 వేలు, 2017-18లో 11 లక్షల 50 వేలు, 2018-19లో 15 లక్షల 32 వేలు, 2019-20లో 16 లక్షల 58 వేలు, 2020-21లో 12లక్షల 11వేలు, 2021-22లో 19లక్షల 88వేలు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 21 లక్షల 22 వేల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయి.

# కిలో చికెన్ రూ.350లు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణలో చికెన్ ధరలు మరోసారి పెరిగాయి. హైదరాబాద్ తోపాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కిలో చికెన్ 300 నుండి 350 రూపాయల వరకూ ధర పలుకుతోంది. ప్రస్తుతం ప్రాంతాన్ని బట్టి స్వల్ప మార్పులతో బతికున్న కోడి కిలో 170 రూపాయల నుండి 200 రూపాయలు, స్కిన్ తో 280 నుండి 300 రూపాయలు, స్కిన్ లెస్ చికెన్ 320 నుండి 350 రూపాయల వరకూ ధర పలుకుతోంది. కొద్ది రోజుల వ్యవధిలోనే రెండు సార్లు దాదాపు 100 రూపాయలు పెరిగింది. అయితే ప్రతీ ఏటా వేసవి కాలంలో అంతంత మాత్రంగా పెరిగిన ఈ సారే ధరలు ఇంతలా పెరిగాయని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా వేసవి ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్న నేపథ్యంలో కోళ్లు మేత సరిగా తినకపోవడంతో వాటి పెరుగుదల రేటు తగ్గిపోతోందని అంటున్నారు. అక్టోబరు నుండి ఫిబ్రవరి నెల వకూ 40 రోజుల్లో 2.5 కేజీలు పెరిగే కోడి, ఇప్పుడు మాత్రం 40 రోజుల్లో 1.70 కేజీలు మాత్రమే బరువు పెరుగుతున్నట్లు చెబుతున్నారు. మరోపక్క కరోనా తర్వాత ఇంత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదైన వేసవి కాలం ఇదే కావడమే కాకుండా, ఈసారి వడగాల్పుల తీవ్రత గతరెండేళ్ల కంటే ఎక్కువ ఉందని పౌల్ట్రీ యజమానులు అంటున్నారు. రవాణా, లోడింగ్, అన్ లోడింగ్ సమయాల్లో కూడా కొన్ని కోళ్లు అత్యధిక వేడి కారణంతో చనిపోయాయని, ఇక షాపుల్లో కోయడానికి సిద్ధంగా ఉన్న కోళ్లు కూడా వేడికి తట్టుకోలేక మరణిస్తున్నాయి. ఈ కారణాల వల్ల ప్రస్తుతం కోడి మాసం ఉత్పత్తి బాగా తగ్గినా డిమాండ్ మాత్రం పెరుగుతోందని, దీంతో వాటి రేట్లు భారీగా పెరిగాయని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

# ఎండ తీవ్రత, వడగాడ్పులతో దెబ్బతిన్న పత్తి చేలు

## ఎండిపోతున్న మొక్కలు,పంటలను పెరికివేస్తున్న రైతాంగం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు రాక, వర్షాలు లేక ప్రతికూల పరిస్థితుల ప్రభావం తెలంగాణలోని రైతాంగాన్ని దెబ్బతీస్తున్నాయి. పెరిగిన ఉష్ణోగ్రతలతో మండుతున్న ఎండలు, తీవ్ర వడగాల్పులతో విత్తన పత్తితో పాటు, సాధారణ పత్తి చేలు దెబ్బతింటున్నాయి. ఈసారి వాతావరణ పరిస్థితి ముందస్తుగా అంచనా వేయకుండా ఎప్పటి వలె రైతులు మే నెలలో పత్తి సాగుకు శ్రీకారం చుట్టారు. అయితే సకాలంలో నీరు అందకపోగా, ఉష్ణోగ్రతలు పెరిగి మొక్కల్లో ఎదుగుదల లోపించింది. కనీసం సగం పంట అయినా చేతికి వస్తుందని ఎదురు చూసినా ఇంత వరకూ తొలకరి చినుకుల జాడ రాలేదు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఇప్పటికే సాగు చేసిన పత్తి, విత్తన పత్తి చేలను ఎక్కడికక్కడ పెరిగి వేస్తున్నారు. రాష్ట్రంలోని గద్వాల తదితరి జిల్లాల్లో విత్తన పత్తిని అధికంగా సాగు చేస్తుంటారు. పత్తి ఎకరానికి ఇప్పటి వరకూ 35 వేల రూపాయల నుండి 40 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టినట్లు పలువురు చెబుతున్నారు. అలాగే 15 నుండి 40 రోజుల వరకూ పంట కాలాన్ని కూడా నష్టపవాల్సి వస్తోందని పలువురు రైతులు కన్నీటి పర్యాంత మవుతున్నారు. వేసిన విత్తన పత్తి పంటను పీకి వేసి మరోసారి విత్తనాలు నాటేందుకు సిద్ధమవుతుతున్నారు. కాగా ముందస్తుగా ఏప్రిల్, మే నెలల్లోనే పత్తిని నాటడం వల్ల ఈ పరిస్థితి ఉత్పన్నమైందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. అధిక ఉష్ణోగ్ర తలు, మండిపోతున్న ఎండలకు తోడు, తీవ్రమైన వడగాల్పులతో మొక్కలకు పోషకాలు అందక ఎర్రబారిపోతాని చెబుతున్నారు. ఇదే సమయంలో నీటి తడులు అందకపోవడం తో మొక్కలు ఎండిపోతున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# హీరోలపై తమిళ ప్రొడ్యూసర్ కౌన్సిల్ సీరియస్ యాక్షన్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తమిళ్ సినీ చిత్ర పరిశ్రమలో తరచూ వివాదాలు జరగడం సర్వసాధారణం. పలువురు నటులు, నిర్మాతలు ఇబ్బంది పెడుతున్నారనే ఫిర్యాదులు ఎక్కువగా వస్తుంటాయి. తమిళ్ సినీ పరిశ్రమ నుండి తాజాగా అలాంటి వివాదమే చోటు చేసుకుంది. అయితే ఇది కాస్తా సీరియస్ కావడం, హీరోలపై చర్యలు తీసుకోవడం జరిగింది. తమిళ్ చిత్ర పరిశ్రమలో పలువురు హీరోలు, నటులు ప్రొడ్యూసర్స్ నుండి డబ్బులు తీసుకుని షూటింగ్ లకు డేట్స్ ఇవ్వడం లేదని పలువురు నిర్మాతలు తమిళ్ నిర్మాతల మండలిలో ఫిర్యాదు చేశారు. ఇందులో పలువురు గతంలో కూడా ఇలా చేసిన దాఖలు ఉన్నాయని భావించిన తమిళ్ నిర్మాతల మండలి వీరిపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని నిర్ణయించింది. ఇందుకు వీరిపై ఎటువంటి యాక్షన్ తీసుకోవాలనే దానిపై వారితో చర్చించి, వారి నుండి వచ్చిన సమాధానం బట్టి తగిన నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. అలాగే అప్పటి వరకూ వారితో సినిమాలు తీయాలంటే ముందుగా తమను సంప్రదించాలని తమిళ్ నిర్మాతల మండలి పేర్కొంది. అయితే ఆ నలుగురు నటులు ఎవరనేది తమిళ్ నిర్మాతల మండలి అధికారికంగా ప్రకటించ లేదు. వారితో చర్చల అనంతరం అధికారికంగా వారి పేర్లను ప్రకటించే అవకాశం ఉందని చిత్ర పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. కాగా హీరో విశాల్, శింబు, ఎస్జె సూర్య, అథర్వ, యోగిబాబు అని తమిళ్ చిత్ర పరిశ్రమలో ప్రచారం జరుగుతోంది.

# నిరాశతో మాట్లాడుతున్న బండి సంజయ్

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చాలా నిరాశతో మాట్లాడుతున్నారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ టికెట్లు కెసిఆర్ డిసైడ్ చేశాడు అని దుర్మార్గంగా మాట్లాడుతున్నారన్నారు. నోట్ల రద్దులో బిజెపికి మద్దతు ఇచ్చింది బిఆర్ఎస్ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ మీద ఎన్నో ఆరోపణలు చేశారన్నారు. కొన్ని నిజం అయ్యాయన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉండి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. పంట నష్టపోతే ఆదుకునే బాధ్యత కేంద్రానికి లేదా అన్నారు. భువనగిరిలో రైతులకు బేడీలు వేస్తే బిజెపి ఏం చేస్తుందని ప్రశ్నించారు. అక్కడ రైతుల భూములు లాక్కుంటుంటే కేంద్రం ఏం పట్టించుకోదా అన్నారు. రాష్ట్రం, కేంద్రం కలిసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం కాదాన్నరు. నవ్వు అధ్యక్షుడు అయ్యాక చేసిన ఆరోపణలు కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పాలన్నారు. మతి తప్పి మాట్లాడవద్దన్నారు.

# రైతు బంధు పోర్టల్‌లో సవరణకు అవకాశం

## ఈ యేడాది కొత్త పాస్ పుస్తకాల నమోదు నిల్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బంధు పోర్టల్‌లో నమోదు చేసుకున్న వవరాలను నవీకణకు వ్యవసాయ శాఖ అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది.గత ఏడాది డిసెంబరు నెల చివరి నాటికి డిజిటల్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించింది. వ్యవసాయ సహాయ విస్తరణ అధికారులకు ప్రత్యేకంగా లాగిణన ఇచ్చి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని నిర్దేశించింది. అలాగే రైతు బంధు పోర్టల్‌లో పంట రుణ ఖాతా కాకుండా వేరే బ్యాంకు ఖాతాను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. దీనికి రైతులు వ్యసాయ సహాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలంచి మార్పునకు ఆమోదం తెలిపనున్నారు. సెల్ ఫోన్ నెంబరును సైతం మార్పిడి చేసుకునే వీలు కల్పించారు. అయితే ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకూ కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులకు పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు తెలంగాణ సర్కార్ ఇంకా అవకాశం ఇవ్వలేదు. రైతు బంధు సొమ్ములు మరి కొద్ది రోజుల్లో పంపిణీ చేసేందుకు గడువు సమీపిస్తున్నా కొత్తగా యాజమాన్య హక్కులు పొందిన రైతులకు మాత్రం పోర్టల్‌లో స్పష్టత కొరవడింది.

# పచ్చదనంతో తెలంగాణ పరవశిస్తోంది

## రవీంద్రభారతిలో జరిగిన హరితోత్సవంలో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా వం తర్వాత జంగల్ బడావో జంగల్ బచావో అనే నినాదంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన హరితహారంలో సత్ఫలితాలనిచ్చాయి. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి రవీంద్రభారతిలోజరిగిన హరితోత్సవంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖల మంత్రి ఇం ద్రకరణ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఇంద్రకరణ్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి మహ్మద్ మహ్మూద్‌అలీ, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రతాప్‌రెడ్డి, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్, అటవీ సంరక్షణ ప్రధానాధికారి ఆర్.ఎం.డోబ్రియాల్, సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, పీసీసీఎఫ్ లోకేష్ జైస్వాల్, అటవీ అభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు, ఎండి చంద్రశేఖర్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి హరితో త్సవాన్ని ప్రారంభించి ప్రసంగించారు. మైదానంలా మారిన అడవులు తెలంగాణ వ్యాప్తంగా గత 9ఏళ్లలో పల్లెలు, పట్టణాలు పచ్చదనంతో ఫరిడవిల్లుతూ పూర్వ వైభవాన్ని సంతరించుకొని పశుపక్షాదులు, జంతువులు తమతమ స్థావరాలకు అభయారణ్యాలకు తరలివెళ్లుతున్నాయన్నారు. హరిహారంలో మొక్కలు, చెట్ల పెంపకంలో తెలంగాణ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచి ఎన్నో జాతీయ అంత ర్జాతీయ అవార్డులు సొంతం చేసుకుందని ఇంద్రకరణ్‌రెడ్డి గుర్తుచేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటడం జరిగిందని, నిర్వహణ కోసం 10,822 కోట్లు వెచ్చించినట్లు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛ వాతావరణం అందించడంతోపాటు హరితహారం దేశానికే ఒక దిక్సూచిగా నిలిచిం దన్నారు. ఈ సందర్భంగా హరిత హారంపై రూపొందించిన లఘుచిత్రం, డాక్యుమెంటరీలను ప్రదర్శించినానంతరం ఇంద్రకరణ్‌రెడ్డి మహ్మూద్‌అలీ, ప్రతాప్‌రెడ్డి, డోబ్రియాల్, చంద్రశేఖర్‌రెడ్డి తదితర అతిథులతో కలిసి హరితహారం ద్వారా సాధించిన ఫలితాలతో కూడిన ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. అడవుల పరిరక్షణకు అవిరళకృషి చేసిన అటవీ అధికారులు, సిబ్బంది, పలు గ్రామపంచాయతీల సర్పంచులు, గ్రామ కార్యదర్శులను ఘనంగా సత్కరించి అవార్డులను ప్రదానం చేశారు.



హరితహార ఫలితాల ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న ఇంద్రకరణ్‌రెడ్డి, మహ్మూద్‌అలీ, ప్రతీప్‌రెడ్డి, డోబ్రియాల్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రియాంక తదితర అతిథులు

# కండలు పెంచే శారీరక ఉత్ప్రేరకాల విక్రేత అరెస్టు

## మూడు లక్షల విలువైన స్టెరాయిడ్స్ స్వాధీనం

## చెన్నై సరఫరాదారుడి కోసం గాలింపు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్) జూన్ 19 ప్రభాతవార్త:** జిమ్‌లో శారీరక ధారుఢ్యానికి యత్నించే యువతను ఆకర్శించి తక్కువ సమయంలో ఖండలు పెంచేవిధంగా డ్రగ్స్‌ను సరఫరా చేసే మందులను విక్రయిస్తున్న ఒ యువకుడిని అరెస్టుచేసి అతడివద్దనుండి సుమారు రూ.లు. మూడు లక్షల విలువైన 33 రకాల డగ్స్‌ను పోలీసులు స్వాదీనపరుచుకున్నారు. బాలానగర్ పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన హరిసేనాపతి ఉపాధికోసం నగర శివారు జీడిమెట్లలో నివాసం ఏర్పరుచుకుని మొట్టమెదట రిలయెన్స్‌లో పనిచేసి తదనంతరం హెల్త్‌ఆండ్ వెల్నెస్ అనే పేరుతో షాపును నిర్వహిస్తున్నాడు. వ్యాపారం లాభసాటిగా లేకపోవడంతో డ్రగ్స్ సరఫరాద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బుసంపాధించవచ్చనే ఉద్దేశంలో చెన్నైకి చెందిన శ్రీనివాస్ అనే డ్రగ్స్ సరఫరాదారుడితో కలిసి సనత్‌నగర్ సమీపంలోని ఫతేనగర్ రామాలయం వద్ద శారీరక దారుఢ్యానికి ఉపయోగించే డ్రగ్స్‌ను విక్రయించడం ప్రారంభించాడు. వైద్యుల సలహాలు, సూచనలతోపాటు వారు అందించే ప్రిస్కిన్షన్‌తో మాత్రమే సరఫరా చేయాల్సిన మత్తుఇంజక్షన్లు(స్టెరాయిడ్స్)ను ఎలాంటి అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లు సనత్‌నగర్ డ్రగ్‌కంట్రోల్ అధికారులతో కలిసి ముమ్మర దాడులు చేశారు. సనత్‌నగర్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్‌టీమ్‌తోపాటు డ్రగ్స్‌కంట్రోల్‌బోర్డు అదికారులతో దాడులు నిర్వహించి ఫతేనగర్ రామాలయం వీధిలో విక్రయిస్తున్న హరిసేనాపతిని అదుపులోకి తీసుకుని విచారించి ఇతడివద్దనుండి సుమారు మూడు లక్షల రూపాయల విలువచేసే 33 రకాల మత్తుపదార్థాలను స్వాదీనం చేసుకున్నారు. మత్తు ఇంజెక్షన్లను సరఫరా చేసే ముఠాను పూర్తిగా పట్టుకునేందుకు పోలీసులు తీవ్రగాలింపు చర్యను చేపడుతున్నట్లు బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీవాసరావు తెలిపారు. లైసెన్స్‌తో పాటు ఈ ఆపరేషన్‌లో బాలానగర్ స్పెషల్‌ఆపరేషన్‌టీమ్, సనత్‌నగర్ డ్రగ్స్‌ఇన్‌స్పెక్టర్ తో కలిసి అక్రమ డ్రగ్స్‌సరఫరాను అరికట్టేందుకు కృషిచేసినట్లు తెలిపారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ శ్రీనివాసరావు

# జూలై 15 వరకూ విత్తేందుకు సమయం

## రైతులకు వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్ సూచన


**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణలో వర్షాలు కురిసిన తర్వాతే వానాకాల సాగుకు విత్తనాలు విత్తాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది. విత్తనాలు నాటేందుకు జూలై 15వ తేదీ వరకూ సమయం ఉందని, ఇప్పుడే రైతులు తొందరపడి విత్తనాలు వేయవద్దని తెలిపారు. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల జాప్యం, భారీగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం వంటి పరిణామాల నేపథ్యంలో వానాకాలం సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ విజయ్‌కుమార్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వర్షాధార, ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు తొందరబడి విత్తనాలను వేయవద్దన్నారు. పత్తి, కంది, పెసర, సోయా తదితర వర్షాధారిత పంటలను అపుడే విత్త వద్దని స్పష్టం చేశారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించకపోవడంతో వర్షాలు ప్రారంభం కాలేదని, దీంతో భూమిలో విత్తనాలు మొలకెత్తేంత తేమ చేరలేదని వివరించారు. ఇందువల్ల సాగుకు భూమి అనుకూలంగా మారలేదని వెల్లడించారు. సరిపడా వర్షాలు కురిశన తదుపరి భూమి చల్లబడి, తగినంత తేమ చేరుకున్నాకే విత్తనాలు వేయాలని సూచించారు. వర్షాలు ఆలస్యం అవుతున్నందున విత్తనాలు ఈ సమయంలో వేయకపోవడమే మంచిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం అన్ని జిల్లాల్లోనూ 38 నుండి 42 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంతో ఈ వేడికి విత్తనం మొలక శాతం తగ్గుతుందని పేర్కొన్నారు.

# ఇండోపసిఫిక్ భద్రతపైనే ప్రధాన అజెండా

## 21నుంచి 24వరకూ మోడీ అమెరికా పర్యటన

## 25న ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసితో భేటీ

**న్యూఢిల్లీ,జూన్ 19:** ప్రధానిమోడీ అమెరికా పర్యటన ఖరారయింది. ఈనెల 21 నుంచి 24వ తేదీవరకూ ఆయన అమెరికాలోర్యటిస్తారు. 21వ తేదీ ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ఆయన ఐక్యరాజ్యసమితిలోని యోగా కార్యక్రమంలోపాల్గొంటారు. 22వ తేదీ శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్‌బైడెన్‌లు ప్రధానిమోడీ గౌరవార్థం ఇచ్చే విందులో పాల్గొంటారు. అలాగే అమెరికా పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారు. అమెరికాలో మోడీ ప్రధానప్రసంగంపైనే ఇపుడు ప్రపంచ దేశాలన్నీ కూడా ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి. వీటికితోడు విదేశాంగ విధానాలతోపాటు ద్వైపాక్షిక భేటీలు, వాణిజ్య ఒప్పందాలుకూడా కొన్ని ఉంటాయి. రక్షణరంగ పరంగా మరింతగా తమ బంధం బలోపేతంచేసుకునేందుకు అమెరికా ముందునుంచి భారత్ తనకు వ్యూహాత్మక మిత్రదేశం అని చెపుతూ వస్తోంది. మోడీ పర్యటనలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపైనే దృష్టిపెడతారని అంచనావేస్తున్నారు. ఇండోపసిఫిక్ స్వేచ్ఛాయుత వాణిజ్యం అన్ని రంగాల మైత్రీబంధంలో భద్రతాపరంగా స్వేచ్ఛగా ఉంచాలన్నది ప్రధాన అంశంగా ఉంది. ఉక్రెయిన్ రష్యాలమధ్య జరిగే యుద్ధం కూడా ప్రస్తావనకు వస్తుంది. ప్రధానిమోడీ ప్రతిష్టాత్మకమైన అమెరికా పర్యటన అమెరికా భారత్ ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతను కూడా తెలియజేస్తుందని భారత విదేశంగశాఖ కార్యదర్శి వినయ్ క్వాత్రా వెల్లడించారు. అలాగే చైనా హిందూ మహాసముద్రంలో పెంచుకుంటూ పోతున్న విస్తరణ, దూకుడు కార్యక్రమాలపైనా దృష్టిపెడతారు. దక్షిణ చైనా సముద్రజలాల్లో చైనా దూకుడు, తైవాన్‌పై చైనా సైనిక చర్య హెచ్చరికలు వంటివికూడా చర్చకువస్తాయి. ప్రధానంగా రక్షణరంగంలో పలు ఒప్పందాలుకూడా చేస్తారని అంచనా. రక్షణరంగంతోపాటు టెక్నాలజీపరంగా కూడా రెండుదేశాలమధ్య ఉన్న భాగస్వామ్యం మరింత ధృడపడేవిధంగా ఉంటుందని అంచనా. ఈ పర్యటనలోనే భారతీయ సంతతి అమెరికా పౌరులతో సమావేశం, పలు కార్పొరేట్ కంపెనీల సిఇఒలతో సమావేశాలు ఉంటాయి ఐక్యరాజ్యసమితిలో పాల్గొన్న తర్వాత అక్కడినుంచి వాషింగ్టన్ డిసికి వెళతారు. శ్వేతసౌధంలో అధికారిక ఆహ్వానంతో ఆయన బైడెన్‌ను కలుసుకుంటారు. అక్కడే బైడెన్‌తో ఉన్నతస్థాయి చర్చలుజరుపుతారు. ప్రథమ మహిళ జిల్‌బైడెన్ ప్రధాని గౌరవార్థం ఇచ్చే విందులో మోడీ పాల్గొన్నారు. అమెరికా కాంగ్రెస్‌ప్రతినిధుల ఆహ్వానంపైనా స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ ఆహ్వావనంపైనా ఉభయసభల నుద్దేశించిచప్రసంగిస్తారు. 23వ తేదీ అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్,విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్‌లు సంయుక్తంగా ఇచ్చే విందులోపాల్గొన్నారు. సిఇఒలు, వృత్తినిపుణులతోసమావేశం అవుతారు. భారతీయ సంతతికుటుంబాలను కలిసి వారితో చర్చలుజరుపుతారు. ఆ తర్వాత 24నుంచి 25 వరకూ ఆయన ఈజిప్టులోపర్యటిస్తారు. అబ్దేల్ ఫత్తా ఎల్‌సిసి ఆహ్వానం మేరకు ఆయన ఈజిప్టుకు వెళుతున్నారు. 11వ శతాబ్దంనాటి మసీదును కూడా ఆయన సందర్శిస్తారు. ఈజిప్టుకు ప్రధాని హోదాలో మొట్టమొదటిసారి ఆయన పర్యటిస్తున్నారు.



# ఇల్లు కట్టా.. పెళ్లి చేశా

## ఎంపీ ల్యాండ్స్ నిధుల వాడకంపై ఎంపీ సోయం బాపూరావు సంచలనం

**ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ఎంపీ ల్యాండ్ నిధుల వినియోగంపై బీజేపీ ఎంపీ సోయం బాపురావు చేసిన వ్యాఖ్యలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా దుమారాన్ని రేపుతున్నాయి. తాజాగా కేంద్రం మంజూరు చేసిన ఐదు కోట్ల నిధుల కేటాయింపుపై ఇటీవల పార్టీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో తన నివాసంలో సోయం బాపురావు అంతర్గత సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో తొలి రెండు విడతల్లో కేటాయించిన నిధులను పార్టీ శ్రేణులకు కేటాయించలేకపోయానని ఎంపీ సోయం తెలిపారు. ఈ క్రమంలోనే ఆ నిధులపై వచ్చిన కమీషన్లతో ఇంటి నిర్మాణంతో పాటు కొడుకు పెళ్లి చేసినట్లుగా చెప్పుకొచ్చారు. ఒక ఎంపీగా సొంత ఇల్లు లేకపోతే గౌరవం ఉండదనే ఎంపీ నిధులను వినియోగించుకుని ఇల్లు నిర్మించుకున్నాను అంటూ ఎంపీ సోయం బాపూరావు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. దీంతో ఆయనపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆయన క్లారిటీ ఇచ్చారు.

# నాలుగు రాష్ట్రాలకు బిపర్జోయ్ ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, జూన్ 19:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీనితో వరదలు సంభవించాయి. తమిళనాడు రాజధాని నగరం చెన్నైవివారుప్రాంతాల్లో నిన్నటినుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అంతేకాకుండా ఉత్తరాదిలో ఈబిపోర్జాయ్ తుపాను ప్రభావం కారణంగా రాజస్థాన్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లోకూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బిపార్జాయ్ తుపాను ప్రభావం ఇప్పటికీ వీడలేదని తేలింది. ఇక తమిళనాడు పరంగా ఆది,సోమవారాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. 102 మిల్లీమీటర్లవర్షపాతం నమోదయినట్లు అధికారులు వెల్లడించారు. మరికొన్ని రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా. చెన్నైసహా చెంగల్‌పట్టు, కాంచీపురం, తిరువల్లూరు,వేలూరు, రాణిపేట్ జిల్లాల్లో సోమవారం స్కూళ్లకు సెలవు ప్రకటించారు. అటు వర్షం కారణంగా చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో రన్‌వేపైకి నీరుచేరింది. దీనితో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఉదయం చెన్నైకు వచ్చే పది విమానాలను బెంగళూరుకు దారిమళ్లించారు. మరికొన్ని విమానాలు ఆలశ్యంగా నడుస్తున్నాయి. అలాగే రాజస్థాన్‌లోకూడా బర్మేర్, సిరోహి, జలోర్‌జిల్లాల్లోని పలు ప్రాంతాలు భారీ వర్షాలకు నీటమునిగాయి.

# ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్19:** కోర్టు ధిక్కరణ కేసులో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మహేశ్ బ్యాంక్ కేసులో ఆదేశాలు పాటించచనందుకు ఈ నోటీసులు పంపింది. పాలన వ్యవహారాలకు అధికారిని నియమించాలని గతంలో ఆర్‌బిఐకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ ఆదేశాలు అమలు కాలేదని మహేశ్ బ్యాంక్ వాటాదారులు కోర్టులో ధిక్కరణ పిటీషన్ దాకలు చేశారు. ఈ మేరకు స్పందించిన న్యాయస్థానం... కోర్టు ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించింది. దీనిపై జూలై 7లోపు వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.

# రాష్ట్ర ప్రభుత్వానికి,జిహెచ్‌ఎంసీకి హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్19:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జిహెచ్‌ఎంసీ) పరిధిలో వార్డు కమిటీలు ఏర్పాటు చేయకపోవడంపై హైకోర్టులో ప్రజా ప్రయోజన పిటీషన్ దాకలైంది. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. వార్డు కమిటీలు లేకపోవడం రాజ్యాంగానికి,జిహెచ్‌ఎంసీ చట్టానికి విరుద్ధమని పిటీషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వార్డు కమిటీల స్థానంలో వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేయటం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం... రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్),మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శికి, జిహెచ్‌ఎంసీ కమిషనర్‌కు నోటీసులు ఇచ్చింది. వార్డు కమిటీలు ఎందుకు ఏర్పాటుచేయలేదో ఆగస్టు 21లోగా వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, జిహెచ్‌ఎంసీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

# మెర్క్యురియల్ రైజ్ ఆఫ్ తెలంగాణ ఆవిష్కరించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్19:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తొమ్మిదేండ్ల కాలంలో అన్ని రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతిని నివేదిస్తూ ఫోటోలు,సమాచారంతో సిఎం కెసిఆర్ సూచనలతో ప్రభుత్వ ప్రధాన కారక్యదర్శి శాంతికుమారి నేతృత్వంలో,తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ‘మెర్క్యురియల్ రైజ్ ఆఫ్ తెలం గాణ’ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సచివాలయంలోని తన ఛాం బర్‌లో సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు టి.హరీశ్‌రావు,వేముల ప్రశాంత్‌రెడ్డి,గంగుల కమలాకర్, ప్రభుత్వ ప్రధానసలహాదారులు రాజీవ్‌శర్మ, సిఎం ప్రధాన సలహాదారులు సోమేశ్‌కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మర్రి జనార్దన్‌రెడ్డి, ఆర్థిక శాఖ ప్రధాన ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ అశోక్‌రెడ్డి, ఐఏఎస్ అధికారులు ముషరఫ్, హరిచందన తదితరులు ఉన్నారు. తొలి కాపీలను ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిలకు సిఎస్ శాంతికుమారి అందజేశారు.

# 'చందమామ' బర్త్‌డే స్పెషల్‌గా 'భగవంత్ కేసరి' ఫస్ట్‌లుక్



నందమూరి బాలకృష్ణ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడిల మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'భగవంత్ కేసరి' షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ప్రధాన తారాగణంపై మేకర్స్ ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. షైన్‌స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. ఈసినిమాలో ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. మేకర్స్ ఎప్పటికపుడు అప్‌డేట్స్‌తో ట్రీట్ ఇస్తున్నారు.. టైటిల్ విడుదల చేసిన అనంతరం టీజర్‌తోపాటు కీలకపాత్రల్లో నటిస్తున్న శ్రీలీల ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. సోమవారం ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాజల్ అగర్వాల్ పుట్టినరోజుసందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో కాజల్ చీరలో హోమ్లీగా కన్పించింది.. సైకాలజీ పుస్తకం చదువుతూ ఫోన్‌లో మాట్లాడుతూ, పెద్ద అద్దాలు ధరించింది ఉంది.. చిరునవ్వుతో కన్పించటం ఆకట్టుకుంది. ఈచిత్రంలో అర్జున్ రాంపాల్ విలన్‌పాత్రలో నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం విజయదశమి కానుకగా థియేట్లలో విడుదల కానుంది.

# 'సత్యభామ' టైటిల్ అనౌన్స్‌మెంట్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న కొత్త సినిమా 'సత్యభామ'..ఈచిత్రం టైటిల్‌ను తాజాగా ప్రకటించారు.. ఈచిత్రన్ని ఆరమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు.. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. అఖిల్ డేగల దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో చిత్రం టైటిల్,ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ప్రముఖ దర్శఖుడు శేఖర్ కమ్ముల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్మాత శ్రీనివాసరావు మాట్లా



డుతూ, ఇవాళ మా సంస్థను ప్రారంభించుకోవటం సంతోషంగా ఉంద్నారు. అరమ్ అంటే బంగారం అని అర్ధమని, ఈచిత్రంతో పాటు మా సంస్థలో రాబోయే చిత్రాలన్నీ బంగారంలా ఉంటాయన్నారు.. సత్యభామ గ్లింప్స్‌కు ఇప్పటికీ మంచి స్పందన వస్తోందన్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, లీడర్ సినిమాకు నా దగ్గర శశికిరణ్ పనిచేశాడని, తను దర్శకుడిగా మారి రెండు చిత్రాలను రూపొందించాడని అన్నారు. మగధీర లో మిత్రవిందగా కాజల్ ఎప్పటికీ మనకు గుర్తుంటుందని అన్నారు.. ఇపుడూ అంతే అందంగా ఉందని. పెళ్లయినా నాయికలు తమ కెరీర్ కొనసాగించాలి అనేందుకు కాజల్ నిదర్శనం అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరోయిన్ కాజల్‌అగర్వాల్ మాట్లాడుతూ, తెలుగు సినిమా నాకు పుట్టినిల్లు లాంటిదని అన్నారు. టాలీవుడ్‌లో మళ్లీనటిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. శేఖర్ కమ్ముల గారి సినిమాల్లో హీరోయిన్‌సను ఎంతో పవర్‌ఫుల్‌గా చూపిస్తారని, ఆయన సినిమాలను ఇష్టపడతానని అన్నారు. నా పుట్టినరోజున మా టీం ఫస్ట్‌గ్లింప్స్‌తో సర్‌ప్రైజ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. మీరు ఇచ్చే ప్రోత్సాహంతో ఎప్పటికీ గుర్తుండే ఒక మంచిసినిమాను అందిస్తామని అన్నారు.

# 'అన్నపూర్ణ ఫొటోస్టూడియో'



టైటిల్, కాన్సెప్ట్‌తో పాటు లిరికల్ పాటలతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచిన చిత్రం 'అన్న పూర్ణ ఫొటోస్టూడియో'.. జూలై 21న విడుదలకు సిద్ధమవుతోంది.. ఈసినిమా విడుదల తేదీని తాజాగా యూనిట్ ప్రకటించింది.. చైతన్యరావ్, లావణ్య జంటగా నటించిన ఈచిత్రంలో మహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర పాత్రల్లో నటించారు ఈచిత్రాన్ని బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్.గంగినేని నిర్మిస్తున్నారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు.. ఈసందర్భంగా యష్.గంగినేని మాట్లాడారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమన్నారు.. పీరియాడిక్ సినిమాగా ఆకట్టుకుంటుందన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా తీర్చిదిద్దారని తెలిపారు. 80వ దశకం నేపథ్యంలోసినిమా ఉంటుందని, మా సంస్థకు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుందన్నారు. జూలై 21న ఈచిత్రం విడుదల కానుందని తెలిపారు.

# నాగశౌర్య మూవీ రిలీజ్‌కు రెడీ



యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'.. ఈ చిత్రం ద్వారా పవన్ బాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఎస్‌ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. తాజాగా పవన్ సిహెచ్ స్కోర్ చేసిన కల కంటూ ..ఉంటే. పాటను విడుదల చేశారు.. శౌర్య, యుక్తి మధ్య ఉన్న అందమైన బంధాన్ని ఈ పాట చూపిస్తోంది.. పార్థక్ కల్యాణ్, వైష్, వోకల్స్ అద్భుతంగా ఉన్నాయి.. కృష్ణకాంత్ సాహిత్యం ఆకట్టుకుంది.. జూలై 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




# గులాబీల మధ్య విరబూసిన అందం

ఒక్క కన్నుకొట్టే వీడియోతో పాపులర్ అయ్యిందీ మలయాళ బ్యూటీ ప్రియాప్రకాష్ వారియర్.. ఓవర్ నైట్‌స్టార్‌గా ఎదిగదిండి.. అంతేకాదు సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌ను కూడ అమాం తంగా పెంచేసుకుంది. చిత్రసీమలో తనవంతు కృషిచేస్తూనే ఉంది.. ఇదిలా ఉండగా సోషల్ మీడియాలో మాత్రం ఈ భామ నిత్యం చలాకీగా ఉంటుంది.. ఎప్పటికపుడు కొత్త ఫొటోలను షేర్‌చేస్తూ అభిమానులతో టచ్‌లోనే ఉంటుంది.. తాజాగా తెలుగు రంగు డ్రెస్‌లో అదరగొట్టింది. పూలతోటలో దిగిన ఫొటోల్లో ఆమె చుట్టూ గులాబీల మధ్య ఓ విరబూసిన అందంలా కన్పిం చింది.. ఆమె క్యూట్ లుక్స్ యువతను ఆకట్టుకుంటున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే తెలుగులో రెండు చిత్రాల్లో నటించింది. నితిన్ సరసన 'చెక్' సినిమాలో మెప్పించింది.. యంగ్ హీరో తేజ సజ్జ తో 'ఇష్క్: నాట్ ఏ లవ్‌స్టోరీ'లో నటించింది..

**లెజండరీ ఫిల్మ్ మేకర్ మహేష్ భట్ సమర్పణలో ఆయన స్వీయ రచనలో రూపొందిన హారర్ మూవీ '1920'.. అవికాగోర్ ప్రధాన పాత్రపోషించిన ఈ చిత్రానికి కృష్ణభట్ దర్శకత్వం వహించారు. విక్రమ్ భట్ ప్రొడక్షన్‌పై రాకేష్ అనేజా. శ్వేతాంబరి భట్, డాక్టర్ రాజ్‌కిషోరన్ ఖత్రే నిర్మించారు.. జూన్ 23న ఈచిత్రం తెలుగు విడుదల కానున్న నేపథ్యంలో అవికాగోర్ ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు.**



## నాగ్‌సార్ నుంచి పాన్‌వరల్డ్ స్టార్ కాంప్లిమెంట్ .. మర్చిపోలేనిది..

**1920లో బాలీవుడ్‌లో మెయిన్‌లీడ్‌గా పరిచయం కావటం ఎలా అన్పిస్తోంది?**

మహేష్‌భట్, విక్రమ్ భట్ లాంటి లెజండరీ ఫిల్మ్ మేకర్స్‌తో పనిచేయటం అనేది నా కల.. ఈ చిత్రంతో అది ఇంత త్వరగా రావటం నా అదృష్టం.. ఇది నాపై ఇంకా బాధ్యత పెంచింది.. ఈ చిత్రం కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశాను.. లుక్, అప్పిరియరెన్స్ ఇలా ప్రతి విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నా.. మహేష్‌భట్‌గారు ఈ కథను అందించారు. ఒక యూనిక్ హారర్ సినిమా ఇది.. వారి నిర్మాణంలో వచ్చే ప్రతి సినిమా ఎంతో ప్రత్యేక మైంది.. ఈ చిత్రం కోసం చాలా ఎక్సయిటింగ్‌తో ఎదురుచూస్తున్నా.

**హారర్ సినిమాలో చేయటం ఎలా అన్పించింది?**

నాకు హారర్ సినిమాలు చూడటం ఇష్టమే.. భయ పడుతూ చూస్తాను (నవ్వుతూ). రాజాగారి గది హారర్ కామెడీ.. కానీ 1920 సీరియస్ హారర్ ఫిల్మ్.. ఇలాంటి హారర్ సినిమా చేయటం నాకు ఇదే తొలిసారి.. చాలా కొత్త అనుభూతి ఇది. ఈసినిమా తర్వాత కచ్చితంగా మరిన్ని హారర్ కథలకోసం సంప్రదిస్తారని భావిస్తున్నాను.

**మీ పాత్ర కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**

నేను నిజజీవితంలో ఎలా ఉంటాను.. ఎలా మాట్లాడతానో అలా ఉంటే సరిపోతుందని దర్శకురాలు చెప్పారు.. అయితే ఈసినిమా షూటింగ్ మాత్రం నాకు కొత్త అనుభవం ఇచ్చింది.. కొత్త టెక్నాలజీ వాడాం. దాని కోసం ఎక్కువగా ప్రిపేర్ కావాల్సి వచ్చింది. చాలా భాగం షూటింగ్ స్టూడియోస్‌లో జరిగింది. టెక్నికల్‌గా చాలా డిఫరెంట్ మూవీ ఇది..

**మహేష్‌భట్,విక్రమ్ భట్ గారితో పనిచేయటం ఎలా అన్పించింది?**

మహేష్‌భట్, విక్రమ్ భట్ గారు అద్భుతమైన వ్యక్తులు చిన్నా పెద్ద తేడా లేకుండా ఒక మనిషికి ఇవ్వాల్సిన గౌరవం, మర్యాద, ఆప్యాయత ఇస్తారు. కంఫర్ట్‌జోన్‌లో ఉంచుతారు.. వారితో మాట్లాడుతున్నపుడు ఒక కుటుంబ సభ్యునితో మాట్లాడుతున్నట్టే ఉంటుంది.. నాగార్జునగారితో కూడ ఈ క్వాలిటీ చూశాను.. ఆ క్వాలిటీ వారి నుంచి కచ్చితంగా నేర్చుకోవాలి.

**నాగార్జున గారు ఈసినిమా ట్రైలర్ లాంచ్ చేయటం ఎలా అన్పించింది?**

నాగార్జునగారు నా మొదటి సినిమా నుంచి ఎంతో ప్రోత్సహిస్తున్నారు.. అయన నా లక్కీ చార్మ్... మొన్న నన్ను పాన్‌వరల్డ్ స్టార్ అని అన్నారు. ప్రేమ, ఆప్యాయతతో చెప్పిన మాట అది.. నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది..

**1920లో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఏంటి?**

ఈచిత్రం కథ, కాన్సెప్ట్ కొత్తగా ఉంటాయి.. ఇందులోకేవలం హారర్ కాకుండా ఫ్యామిలీ డ్రామా... ఎమోషన్ కూడ ఉంది.. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.

**కొత్తగా చేయనున్న ప్రాజెక్టులు?**

తెలుగులో కొన్నిన ప్రాజెక్టులు చేస్తున్నాను.. 'ఇందు' అనే వెబ్‌సిరీస్‌న త్వరలోనే వస్తుంది.. అలాగే ఆది సాయికుమార్‌తో 'అమరన్' మొదలుకానుంది.

# 'ఆదిపురుష్' రామకోటి ఉత్సవం

ప్రభాస్ శ్రీరాముడి పాత్రలో నటించిన ఇతిహాసిక చిత్రం 'ఆదిపురుష్'.. ఈసినిమాను దర్శకుడు ఓంరౌత్ రూపొందించారు. కృతిసనన్ సీతగా కన్పించింది.. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలుగు ప్రేక్షకుల వద్దకు తీసుకొచ్చారు. శుక్ర





వారం విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా అద్భుత విజయం సాధించింది. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో రాజయం, రఘురామ జయం పేరుతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా మాటల రచయిత భీమ్ శ్రీనివాస్, మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్ శశిధర్‌రెడ్డి, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

# షార్ట్‌ఫిల్మ్స్ అవార్డుల ప్రదానం



వికెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ మీడియా సంయుక్తంగా షార్ట్‌ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ప్రసాద్‌ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.. సినిమా ప్రముఖులతో ఈవేడుక కళకళలాడింది.. సీనియర్ నటులు, ఇండస్ట్రీ ప్రముఖులు మురళీ మోహన్, ప్రసన్నకుమార్, దామోదర ప్రసాద్, వల్లభనేని అనిల్ కుమార్, కెవిఎల్ నరసింహారావు, నటుడు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీనందన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రై.లి. ఎండి విజయలక్ష్మి ,సిఇఒ అంజన్ కుమార్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం, సన్మానాలు జరిగాయి.. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ, కొత్తవారిలో చాలా టాలెంట్ ఉంటుందని, దాన్ని బయటకు తీసుకురావటానికి తామె ప్పుడూ వారిని ప్రోత్సహించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సీనియర్ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ, షార్ట్ ఫిల్మ్స్ చాలా మంది యువత కొత్తవాల్లు వాళ్ల టాలెంట్స్‌ను నిరూపించుకోవటానికి తీస్తారని, వారికి ఇలా అవార్డులు ఇవ్వటం గొప్ప విషయం అన్నారు. వికె రమేష్ ఇలాంటి వారిని ప్రోత్సహించటంలో ముందున్నారని అన్నారు. షార్ట్‌ఫిల్మ్‌కి ప్రైజ్ మనీ (ప్రథమ) 'తోడు' రూ,1,00,000, ద్వితీయ బహుమతి 'అంతరం'కు రూ,.50,000, తృతీయ 'టెన్త్‌క్లాస్ పాస్'కు రూ.25,000, బెస్ట్ యాంకర్ వివక్ష, బెస్ట్ యాక్సెస్ ప్లాసిక్ ప్రేమ, బెస్ట్ ఎడిటర్ 'మాన్న అల్కా హాలిక్, బెస్ట్ రైటర్స్–సంభవామి యుగేయుగే, బెస్ట్ డిఒపి ఎఫిల్మ్‌బై కు అందించారు.. కార్యక్ర మంలో అర్జున్‌రాజు, జూ.పవన్‌కల్యాణ్, మూసా ఆలీఖాన్, విష్ణురెడ్డి, వైజాగ్ బ్రాండ్ అంబాసిడర్ ప్రసన్నకుమార్, తుమ్మపల్లి రామసత్యనారాయణ పాల్గొన్నారు.

# సెన్సార్‌బోర్డు సూచనపై 'భారతీయన్స్' నిర్మాత ధ్వజం



భారతదేశం సార్వభౌమత్వానికి భంగం కల్గించేందుకు విఫలయత్నాలు చేస్తూ, అనునితర్యం హేయమైన కవ్వింపు చర్యలకు పాల్పడు తున్న చైనా దురహంకారానికి వ్యతిరేకంగా తెరకెక్కిన తమ భారతీ యన్స్ చిత్రానికి సెన్సార్ పరంగా కలుగుతున్న అసౌకర్యం కలుగుతోందని, ప్రవాస భారతీయుడు, ఆ చిత్రనిర్మాత డాక్టర్ శంకర్ నాయు డు అడుసుమిల్లి విస్మయం వ్యక్తం చేశారు.. మాతృదేశంపై తనకు గల అభిమానం, మమకారంతో లాభాపేక్ష లేకుండా ఎన్నో వ్యయ ప్రయాసల తో నిర్మించిన బహుభాషా చిత్రం భారతీయన్స్‌కు సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయటంలో జాప్యం జరుగుతోందని నిరసన వ్యక్తం చేశారు.. నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్ హీరోలుగా, సమైరా సందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడేన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన చిత్రం భారతీయన్స్ అన్నారు. భారత్ అమెరికన్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించారు.. దీన్‌రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కాగా మాజీ సైనికాధికారుల ప్రశంసలు పొందిన భారతీయన్స్ చిత్రంలోని చైనా పేరును, గల్వాన్ వ్యాలీ పేరును తొలగించాలని సెన్సార్ బోర్డు చేసి సూచనతో తాను విభేదిస్తున్నానని అన్నారు. ఈవిషయంలో తాను ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడబోనని పేర్కొన్నారు.


# 'ఎన్టీఆర్ మాకు దేవుడు'

ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా కలయిక ఫౌండేషన్ చైరమన్ చేరాల నారాయణ, ఎన్టీఆర్ ఇంటర్నేషనల్ క్యారికేచర్ పోయెట్రీ అవార్డుల, సేవాపురస్కారాల ప్రదానం వేడుకను జింఖానా క్లబ్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి కె.పద్మనాభయ్య, నటకిరీటీ రాజేంద్రప్రసాద్, నిర్మాత అట్లూరి నారాయణరావు, భగీరథ, ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. గజల్ శ్రీనివాస్ ఈకార్యక్రమానికి




అధ్యక్షత వహించారు. ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ కన్వీనర్ అట్లూరి నారాయణరావు, భగీరథలక తమ కమిటీ ప్రచురించిన 'శకపురుషుడు', 'ఎన్టీఆర్ శాసన సభ ప్రసంగాలు', 'ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు' పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమలో కె.పద్మనాభయన, జీవన్‌లాల్, రాజేంద్రప్రసాద్, అట్లూరి నారాయణరావు తదితరులు ప్రసంగాల్లో ఎన్టీఆర్ జీవిత విశేషాలను, సాధించిన విజయాలను పేర్కొన్నారు.

# మొహాన్ని మెరిపించే ఫేస్ పీల్స్ !



చర్మం ప్రకాశవంతంగా మారడానికి.. ముఖవర్ఛస్సు మరింతగా ఇనుమడించడానికి షేషియల్స్ వేసుకోవడం సహజం. అయితే వాటితో పాటు అప్పుడప్పుడూ ఫేస్ పీల్స్ కూడా వేసుకుంటూ ఉండాలి. అయితే ఫేస్ పీల్స్ అనగానే.. పార్లర్‌కే వెళ్లక్కర్లేదు. ఇంట్లో లభ్యమయే పదార్థాలను ఉపయోగించే అద్భుతమైన ఫేస్‌పీల్స్ తయారుచేసుకుని, ముఖానికి వేసుకోవచ్చు. మరి ఆ పదార్థాలేంటి?

**కీరాదోస...** అరకప్పు కీరాదోస గుజ్జు తీసుకుని అందులో కోడిగుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని 20 నిమిషాలు అరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న కీరాదోస సిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంతోపాటు ముడతలు సన్నని గీతలు వంటివి కూడా తగ్గుముఖం పట్టేలా చేస్తుంది.

**ఫైనాపిల్+బొప్పాయి....** అరకప్పు ఫైనాపిల్ ముక్కలు పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. తర్వాత అందులో అరచెంచా ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకుని 20 నిమిషలు అరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఓసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడివస్త్రంతో తుడుచుకోవాలి.



**ఓట్స్‌తో...** పాలల్లో కొద్ది ఓట్స్ వేసి ఉడికించాలి. తర్వాత ఇందులో కాస్త పెరుగు తేనె వేసి బాగా కలపాలి. మిశ్రమం కాస్త చల్లబడిన తర్వాత బ్లాక్‌హెడ్స్ ఉన్న చోట అప్లై చేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత మైల్డ్‌క్లెన్సర్‌ఉపయోగించి ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క వేసుకోవడం వల్ల చర్మంపై ఉండే బ్లాక్‌హెడ్స్ సులభంగా తొలగిపోతాయి. బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ చర్మంలోని తేమని అధిక సమయంనిలిపి ఉంచడానికి బాగా తోడ్పడుతుంది.

# ఆషాఢం అమ్మవారికి ఇష్టం



**పూజలూ వ్రతాలతో శ్రావణమాసం ఎంత ప్రత్యేకంగా, విశేషంగా ఉంటుందో ఆషాఢం కూడా అంతే విశిష్టమైంది. రోజూ విందూ వినోదాలతో సందడిగా గడుస్తుంది. అంతకంటే ముఖ్యంగా అమ్మవారి ప్రత్యేక పూజలూ, ఆరాధనలతో ఆనందాలు పంచుతుంది.**

చంద్రుడు పూర్వాషాడ, ఉత్తరాషాడ నక్షత్రాలకు సమీపంగా సంచరించే కాలాన్ని ఆషాడమాసం అంటారు ఏడాదిలో పన్నెండు మాసాలకూ ఒక్కోదానికీ ఒక్కో ప్రత్యేకత ఉంది. ఇది శూన్యమాసమే అయినా ఆధ్యాత్మికవేత్తలు శుచిమాసం అన్నారు. ఆచార సంప్రదాయాలకు ఆషాడం పెట్టింది పేరు. ఈ నెలలో నిషిద్ధ సిద్ధాంతాలు ఎక్కువే కానీ వాటిని పాటిస్తూ జాగ్రత్తగా ఉండే ఆరోగ్య సౌఖ్యం మన సొంతమవుతుంది.

**కలహాల మాసం...** ఆషాఢం ప్రసక్తి వస్తే చాలు.. మన పెద్దలంతా ముక్తకంఠంతో చెప్పే ముఖ్యమైన అంశం. ఈ మాసంలో కొత్తగా పెళ్లయిన జంట కలవకూడదని కారణం. ఈ సంధి సమయంలో స్త్రీలు గర్భం దాల్చడం మంచిది కాదు. అలా జరిగితే అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అంటారు. అలాగే ఈ మాసంలో ప్రసవించడం కష్టమని, గర్భిణులు జాగ్రత్తలు పాటించాలని చెబుతారు. కొన్ని ప్రాంతాల్లో అత్తా కోడళ్లు, మరి కొన్ని చోట్ల అల్లుళ్లు ఈ మాసంలో కలిసి ఉండకూడదని, లేదంటే గొడవలొస్తాయిన బలంగా విశ్వసిస్తూ దూరం పాటిస్తారు. అందుకే ఈ మాసానికి కలహాల మాసమని పేరొచ్చింది.

**అరచేతులు అందాలు...** ఆషాడమాసానికి మన ఆడవాళ్లకీ అవినాభావ సంబంధముంది. ఈ మాసంలో తప్పనిసరిగా గోరింటాకు పెట్టుకోమంటారు. మన సంప్రదాయంలో ప్రతీ ఆచారం వెనుక ఆరోగ్య సిద్ధాతం ఉంటుంది. గౌరీదేవి ఇంటి ఆకు గౌరింటాకు అయ్యింది. అదే కాలక్రమంలో గోరింటాకుగా మారింది. గౌరీమాతకు ఇదెంతో ప్రీతకరమైంది. అరచేతిలో గోరింటాకు ఉంటే గౌరీదేవి అనుగ్రహం తప్పక కలుగుతుందంటారు. ఇది సౌభాగ్య సూచకం కూడా. గోరింటాకు పెట్టుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఒత్తిడి తగ్గి మనోల్లాసం చేకూరుతుంది. ఇది చర్మ రోగాలను నివారిస్తుంది. గాయాలు, ఇన్ఫెక్షన్లను మాన్పుతుంది. గోరింటాకులో ఇన్ని ఔషధ గుణాలున్నాయి. ముఖ్యంగా అరచేతి నుంచి నాభి వరకు ఉండే నరం ఉత్తేజితమై గర్భాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇతర సంగతులు అలా ఉంచితే.. వేసవి వర్షాకాలాల సంధి సమయం ఆషాడం. కనుక వాతావరణ మార్పుతో వచ్చే అనేక అనారోగ్యాలకు ఇది ఔషధంలా పనిచేస్తుంది. ఒంట్లో వేడి తగ్గి, చలువ పొందాలన్నా గోరింటాకు పెట్టుకోవాలి. ఆరోగ్య లాభాలేనా.. చేతులకు విశేష అందాన్నిస్తుంది.



**గోదాదేవి ఆవిర్భావం ...** ఆషాఢమాసం స్త్రీ దేవతలకి ప్రత్యేకమైంది. ముఖ్యంగా అమ్మవారికి ఇష్టమైందని.. ఈ నెలంతా ప్రత్యేక పూజలతో ఆరాధిస్తారు. కొందరు అమ్మవారి వేషం ధరించి వీధుల్లో సందడి చేస్తారు. తెలంగాణలో ముప్పై రోజుపాటు బోనాలు సమర్పించి అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆషాడ శుద్ధ చతుర్దశి నాడు సాక్షాత్తూ లక్ష్మీదేవి, భూదేవిల అంశతో శ్రీ గోదాదేవి ఆవిర్భవించింది. కారణజన్ముడైన విష్ణుచిత్తుడికి జగన్మాత దొరికిన రోజిది. శ్రీవైష్ణవులందరూ ఈ రోజున గోదాదేవికి (అండాళ్‌మాత) అఖండ ఆరాధన చేస్తారు. గోదా ధరించిన పాశురాలను అలపిస్తూ నృత్యం చేస్తూ అమ్మవారికి కైంకర్యాలు సమర్పిస్తారు. విశేషించి సకల జీవరాశికీ ప్రాణాధారమైన గంగమ్మ ఆషాడమాసానికి అధిదేవత. ఆదిపరాశక్తి అయిన ఆ అమ్మకు నమస్సులు. ❑

# పాత్రలపై పసుపు మరకలు వదలాలంటే...

**మనం తయారుచేసే ప్రతి కూరలోనూ పసుపు వేయడం సహజం. ఈ క్రమంలో కొన్నాళ్లకు ఆ పాత్ర లోపలి వైపు పసుపు పచ్చగా మారిపోవడం తద్వారా అది జిడ్డుగామారి మెరుపు కోల్పోవడం. వంటివి గమనిస్తుంటాం. ఇక ఈ మరకలు స్టీల్ స్క్రబ్బర్‌తో ఎంత రుద్దిగా ఓ పట్టాన వదలవు. మరి, ఇలాంటి మొండి మరకల్ని తొలగించాలంటే.. కొన్ని ఇంటిచిట్కాలు ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు.**

- రెండు కప్పుల నీటికి, పావు కప్పు గ్లిజరిన్ మరో పావు కప్పు లిక్విడ్ సోప్‌ను జతచేసి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. ఇందులో ఒక క్లాత్ ముంచి.. దాంతో పసుపు మరక ఉన్న పాత్ర లోపలి భాగంలో ఈమిశ్రమాన్ని పూయాలి. పావుగంట తర్వాత డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో ఒకసారి రుద్ది వేడి నీటితో శుభ్రం చేస్తే మరక వదిలిపోతుంది.



- నిమ్మలోని ఆమ్ల గుణాలకు ఎలాంటి మరకనైనా తొలగించే శక్తి ఉంటుంది. అందుకే దీన్ని న్యాచురల్ క్లీనర్‌గా పరిగణిస్తాం. రెండు వంతుల వేడి నీటికి, ఒక వంతు నిమ్మరసం కలిపి. ఈ మిశ్రాన్ని పసుపు మరక ఉన్న పాత్రలో నింపాలి. రాత్రంతా అలాగే ఉంచి ఉదయాన్నే అన్ని గిన్నెలతో పాటు సాధారణంగా శుభ్రం చేస్తే సరిపోతుంది. ఇక్కడ నిమ్మరసానికిబదులు వెనిగర్ కూడా వాడచ్చు.



- బేకింగ్ సోడాలో కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని పసుపు మరకలున్న పాత్రలోపలి వైపు పూయాలి. అరగంట తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది సాధారణ డిష్‌వాష్ లిక్విడ్‌తో శుభ్రం చేస్తే మరక వదిలిపోతుంది.
- హైడ్రోజన్ పెరాక్సైడ్‌తోనూ పాత్రలపై పడిన పసుపు మరకల్ని తొలగించవచ్చు. ఈ క్రమంలో మరక ఉన్న చోట కొన్ని చుక్కలీ ద్రావణాన్ని వేసి పావుగంట పాటు పక్కన పెట్టేయాలి. ఆపై సాధారణంగా కడిగేస్తే ఫలితం ఉంటుంది.
- . పసుపు మరకలున్న పాత్రల్లో బ్లీచ్-నీళ్ల కలిపి తయారుచేసిన ద్రావణాన్ని నింపాలి. కొన్ని నిమిషాల తర్వాత స్క్రబ్బర్‌తో రుద్ది కడిగేస్తే సరిపోతుంది.



- పాత్రపై పడిన పసుపు మరకను తొలగించడానికి టూత్‌పేస్ట్‌ని కూడా ఉపయోగించచ్చు. ఈ క్రమంలో కొద్ది పేస్ట్‌ను మరక ఉన్న చోట మందంగా పూయాలి. అరగంట తర్వాత పొడి క్లాత్‌తో రుద్ది. సాధారణ డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో శుభ్రం చేయవచ్చు.
- రెండు వంతుల వేడి నీటికి ఒక వంతు వెనిగర్ లేదా బ్లీచ్‌ని కలిపి. ఈ మిశ్రమాన్ని పసుపు మరక ఉన్న పాత్రలో నింపాలి. రాత్రంతా అలాగే వదిలేసి ఉదయాన్నే సాధారణసోప్‌తో కడిగేస్తే ఫలితం ఉంటుంది. ఈ చిట్కా గ్లాస్ సెరామిక్.. వంటి పాత్రలకూ వర్తిస్తుంది.
- అయితే ఒక్కోసారి ఎంత శుభ్రపరిచినా పాత్రలపై పడిన పసుపు మరకలు అస్సలు వదలవు. అలాంటనప్పుడు వాటిని ఎండలో అరబెట్టాలి. తద్వారా ఆ రంగు కొద్దిగా వెలిసిపోయే అవకాశం ఉంటుంది. అపై మరోసారి ఆ పాత్రను శుభ్రం చేస్తే సరిపోతుంది. ❑

## చెలి చిట్కా



**తరిగిన బంగాళాదుంపలు రంగు మారకుండా ఉండాలంటే ఆ ముక్కలపై కొద్ది వెనిగర్ చల్లండి.** ❑

# గాలిని శుభ్రపరిచే ప్లాంట్స్

**జడ్‌జడ్ ప్లాంట్...** ఇది కంప్లీట్ ఇండోర్ ప్లాంట్. ట్రాఫిక్ పొల్యూషన్ నుంచి వచ్చే జిలైన్, థైలైన్, షెమికల్స్ అనే బ్యాక్టీరియాను నిర్మూలించడంలో ఈ మొక్క బాగా ఉపయోగ పడుతుంది. వారనికోసారి నీళ్లు పోస్తే చాలు. వంద చదరపు అడుగుల్లో రెండు మొక్కలు పెంచుకోవాలి. డబల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ 1000 చదరపు అడుగులు అనుకుంటే 20 మొక్కలు పెంచు కుంటే సరిపోతుంది.

**పీస్ లిల్లీ ..** ఇది ఇంట్లో పుస్తకాలు ఉంచే ప్రదేశాల్లో, లైబ్రరీలో పెంచుకోవాల్సిన మొక్క. బుక్స్ దగ్గర పేరుపోయే డస్ట్‌ను క్యాచ్ చేస్తుంది. ఇంట్లోకి ఎలివేషన్ వచ్చే ప్రదేశాల్లో అంటే కిటికీల దగ్గర పెంచుకోవచ్చు. కరెన్స్ దగ్గర పెట్టుకోవచ్చు. చెదలు రాకుండా కాపాడుతుంది.

**స్నేక్ ప్లాంట్..** (మదరిల్లా టాంగ్ ప్లాంట్) చాలామంది ఇళ్లలో, గార్డెన్‌లలో కనిపించే మొక్క ఇది. బెంజిన్ లాంటి హానకర రసాయలను ఈ మొక్క నిర్మూలి స్తుంది. రెండు వారాలకోసారి నీళ్లు లేదా నెలకో సారి నీళ్లు అందించినా సరిపోతుంది.

**రబ్బర్ ప్లాంట్ .. ఇది** ఫర్నిచర్ నుంచి వచ్చే దస్ట, డిటర్జంట్స్ నుంచి వచ్చే కెమికల్స్‌ను నిర్మూ లిస్తుంది. కుక్కలు, ఇతర పెట్స్ నుంచి వచ్చే బ్యాక్టీరియాను క్యాచ్ చేస్తుంది. కలర్స్ నుంచి వచ్చే హానికరమై రసాయనాలను తొలగిస్తుంది. ఇంట్లో పెట్స్ ఉన్న వారు ఈ మొక్కను తప్పక పెంచుకోవాలి. ❑

# అమ్మాయిల కోసమే ఈ ఆహారం!

**కౌమారదశ నుంచే ఆడ పిల్లలకు పోషకాల** అవసరం కాస్త ఎక్కువవుతుంది. ఇలాంటప్పుడు ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా రక్తహీనత, నిస్సత్తువ, జుట్టు రాలడం.. వంటి ఎన్నో సమస్యలు కనిపిస్తుంటాయి. వాటికి చెక్ పెట్టాలంటే ఈ పోషకాలన్నీ మీ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి.

**ఇనుము :** ఈ వయసులోనే రుతుచక్రం మొదలవుతుంది. నెలసరి వల్ల రక్తహీనత ఎదురుకాకుండా ఉండాలంటే. ఐరన్ తప్పనిసరి. ఇది అధిక మొత్తంలో లభించే ఫిష్, లివర్ సజ్జలు, రాగులు, ఆకుకూరలు, సెనగలు, ఉలవలు, పల్లీలు, నువ్వులు, కాయగూరలు, పండ్లను తరచూ తీసుకోవాలి.

**క్యాల్షియం...** తగినంత లభించకపోతే ఎముకలు బలహీనంగా మారతాయి. ముప్పై దాటాక కీళ్ల నొప్పులు బాధించొచ్చు. పాలు, పాల సంబంధిత పదార్థాలను తీసుకోవాలి. వీటితో పాటు తాజా ఆకుకూరలు, నువ్వులు, రాగులు, రాజ్మా, వేరుసెనగ పప్పు, పప్పుధాన్యాల్లో ఇది ఎక్కువగా లభిస్తుంది.



**మేలు చేసే కొవ్వులు :** చాలామంది కొవ్వు పదార్థాల్ని హానికారకం అనుకుంటారు. కానీ వీటిల్లో శరీరానికి మేలు చేసే కొవ్వులూ ఉంటాయి. బిఎంఐ 18 కంటే తక్కువ ఉన్న అమ్మాయిలో పిరియడ్స్ క్రమంగా రాకపోవడానికి కొవ్వులు లోపం కారణమైతే.. స్థూలకాయుల్లో ఇవి ఎక్కువ అవడం మరో కారణం. కాబట్టి వీటిని తగిన మోతాదులో తీసుకోవాలి. ఈ కొవ్వులు సరిగ్గా ఉంటేనే తీసుకునే ఇతర ఎడిఇకె విటమిన్లను శరీరం స్వీకరిస్తుంది. రోజులో కనీసం 35 నుంచి 40 మి.లీ నూనె తీసుకోవచ్చు. వనస్పతి వంటివాటిల్లో శాచురేటెడ్ ఫ్యాట్లు ఉంటాయి. వీటికి బదులు వేరుసెనగ, బాదం, పిస్తా, వాల్‌నట్లు, నువ్వులు వంటివాటి నుంచి అందేలా చూసుకోవాలి. వీటినుంచి మైక్రోన్యూట్రియంట్స్ సైతం అందుతాయి. ఇవన్నీ సుమతులంగా శరీరానికి అందితేనే జీవక్రియలు బాగుంటాయి. ❑

# పిల్లల ఇష్టాలను గుర్తించండి !

**తమ ఇష్టాలను, ఆశయాలను పిల్లల ద్వారా నెరవేర్చుకోవాలి అనుకుంటున్న తల్లిదండ్రులే ఎక్కువ. మరి పిల్లల అభిప్రాయాలు, ఆలోచనలు సంగతేంటి?వాటిని గుర్తించాలి అంటున్నారు నిపుణులు. అప్పుడే వారి ప్రతిభనూ వెలికి తీయొచ్చని చెబుతున్నారు.**

**ఒత్తిడి చెయ్యొద్దు..** బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని, ఆ చిన్న మొదళ్లని ఎక్కువ ఒత్తిడికి గురిచేయకూడదు. అలా చేస్తే చదువును ఇష్టంగా కాకుండా, భారంగా తీసుకునే ప్రమాదం ఉంది. వాళ్లకు ఎప్పుడు చదవాలనిపిస్తే అప్పుడు చదవనివ్వండి.



**పునారాలోచింప చేయండి...** తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగస్తులు అయితే పిల్లలతో ఎక్కువ మాట్లాడే తీరిక ఉండకపోవచ్చు. కానీ సమయం దొరికినప్పుడల్లా పిల్లలతో గడిపితే వారి ఆలోచనలు, ప్రణాళికలను మీతో పంచుకుంటారు. వాటిలో తప్పులు దొర్లితే మార్పులు చేర్పులు చెప్పి వారిని ఇంకి మెరుగ్గా ఆలోచించమని చెప్పండి.

**సృజానాత్మకతను గుర్తించండి..** ప్రతి ఒక్కరిలో ఏదోక ప్రతిభ ఉంటుంది. డాన్స్, పాటలు పాడటం, స్విమింగ్, క్రికెట్ ఆడటం, వాయిద్యాలు వాయించడం ఇలా. వారికి మక్కువ ఉన్న వాటిని ప్రయత్నించమని ప్రోత్సహించండి. అలా చేయడం వల్ల వారిలో నూతన చైతన్యం వచ్చి మరింత ప్రతిభను కనబరచడమే కాకుండా చదువులోనూ చురుగ్గా ఉంటారు. వాటినీ నేర్పాలి.. చాలా మంది అమ్మానాన్నలు తమ కష్టాన్ని పిల్లలకు తెలియకుండా చేస్తారు. అలా కాకుండా వారు తినే ఆహారం, దుస్తులు, నిత్యావసరాలకు ఎంత ఖర్చు అవుతుంది. అది ఎంత కష్టపడితే వస్తుంది. లాంటి అంశాలతో పాటు,ఎలా పొదుపు చెయ్యాలి. అనేదీ వారికి తెలియజెప్పాలి. మనకంటే ఎక్కువ కష్టాల్లో ఉన్నవారి జీవితాలను ఉదాహరణగా చూపించి, వారికి ఆర్థిక సాయాన్ని చేయమని చెప్పండి. ❑

# కరకరలాడే కచోరీలు..

**నాకు కచోరీలంటే** చాలా ఇష్టం కానీ వీటిని ఎలా చేసుకోవాలో తెలియదు. తేలిగ్గా చేసుకొనే పద్ధతి చెబుతారా?

**కావల్సినవి :** మైదా-రెండు కప్పులు, బొంబాయి రవ్వ-కప్పు, ఉప్పు-తగినంత, బేకింగ్ సోడా-చిటికెడు, నూనె డీప్ ఫ్రైకి సరిపడా, బంగాళదుపంలు-నాలుగు ఉడికించి మెదపాలి. అల్లం తురుము-చెంచా, జీలకర్ర, చెంచా, ధనియాల పొడి-చెంచా, ఆమ్ చూర్‌పొడి చెంచా, గరం మసాల చెంచా, కొత్తిమీర-కొద్దిగా.



**తయారీ :** మైదాపిండిలో రవ్వ, ఉప్పు, రెండు చెంచాల నూనె, సోడా వేసి గోరువెచ్చని నీళ్ల పోసిచపాతీ పిండిలా కలపాలి. దీన్ని అరగంట పాటు పక్కన ఉంచాలి. ఇప్పుడు స్టపింగ్ కోసం బాణలీ తీసుకొని దాంట్లో రెండు చెంచాల నూనె తీసుకొని జీలకర్ర పచ్చిమిర్చి, అల్లం కొత్తిమీర, ఆమ్‌చూర్ పౌడర్, మసాల బంగాళదుంపలు, కొద్దిగా ఉప్పు వేసుకొని కలపాలి. మైదాపిండిని నిమ్మకాయ సైజులో ఉండలు చేసుకొని చేతిలో చపాతీల్లా వత్తుకోవాలి. దాని మధ్యలో బంగాళదుంప మిశ్రమం పెట్టి వేళ్లతో చుట్టూ మూసేయాలి. తర్వాత ఈ ముద్దని స్టఫింగ్ యటకు రాకుండా కట్‌లెట్‌లాగా వత్తుకోవాలి. డీప్‌పైకి నూనె కాగనిచి ఒక్కొక్కటీ దాంట్లో వేసుకొని వేగనివ్వాలి.ఎర్రగా తర్వాత తీసుకొని ఇష్టమైన చట్నీతో కరకరలాడే కచోరీలు సర్వ్ చేసుకోవటమే. ❑

# వివరించి ముందుకెళ్లండి..

**ఆడవాళ్లకు ఉద్యోగాలెందుకు..** చక్కగా పెళ్లి చేసుకొని ఇల్లు చూసుకోమంటారు కొందరు. ఇంకొందరైతే మహిళలు వంటగదికే పరిమితమవ్వాలని అంక్షలు పెడుతుంటారు. జీవితంలో పైకి రావాలనే కోరిక ఉన్న మనం ఇలాంటివన్నీ మనసుకు తీసుకొని మొదలుపెట్టిన చోటనే ఆగిపోతుంటాం. కానీ పైకి రావడానికి ఇప్పుడు అనేక అవకాశాలు న్నాయి. ఉత్సాహం అంది పుచ్చుకొని దూసుకెళ్దాం..

**పుట్టింట్లో...** చదువు పూర్తయ్యాక నేరుగా పెళ్లిచేసుకోమని సంబరాలు చేస్తారు తల్లిదండ్రులు. పెళ్లి చేస్తే తమ బాధ్యత తీరిపోతుందంటారు. వారికి తోడు ఉద్యోగం ఎందుకమ్మా చక్కగా పెళ్లి చేసుకోమంటూ సలహాలిస్తారు చుట్టుపక్కల వాళ్లు. ఎంతో ఇష్టంతో చదివి, కెరియర్‌లో స్థిరపడ్డాక వివాహం చేసుకుందామనుకున్న ఆశలు నిరాశలవుతాయి. అతి కష్టంమీద ఉద్యోగం చేయటానికి తల్లిదండ్రులను ఒప్పిస్తే ఇతరుల సూచనల కారణంగా మళ్లీ వెనకడగు వేయాల్సొస్తుంది. అలా జరగకుండా ముందు తల్లిదండ్రులను కూర్చోని ఎట్టి మీ అభిప్రాయం ఏంటో అర్థమయ్యేలా వివరించండి. ఉద్యోగం చేసేందుకు నచ్చజెప్పండి.



**అత్తగారింట్లో..** పెళ్లయ్యాక ఉద్యోగం చేయాలనుకుంటే పెళ్లికి ముందే అత్తింటి వారితో విషయం చెప్పండి సందేహాలుంటే నిష్పత్తి చేసుకోండి. మీరెందుకు ఉద్యోగం చేయాలనుకుంటున్నారు స్పష్టంగా చెప్పండి. మీరు ఎదిగేందుకు వారికెటువంటి సమస్య లేదని చెబితేనే పెళ్లికి అంగీకరించండి. ❑

# తరగడం తేలిక !



జ్యూసులు, సలాడ్లు.. ఇతరత్రా వంటకాల్లో అలంకరణ కోసం, రుచికోసం డ్రైఫ్రూట్స్ వాడకం బాగా పెరుగుతోంది. అయితే వీటిని సన్నగా పలుకుల్లా తరగడం అంత సులభం కాదు. చాకుతో తరగాలంటే చాలా ఓపిక ఉండాలి. ఏ మాత్రం అశ్రద్ధగా ఉన్నా వేళ్లు తెగుతాయి. మనకా కష్టం లేకుండా చేసేందుకు వచ్చిన పరికరమే డ్రైఫ్రూట్ స్లైసర్. సన్నగా గొట్టంలా ఉన్న ఈ పరికరంలో బాదం, జీడిపప్పులు వంటి వాటిని వేసి, అటూ ఇటూ తిప్పితే చాలు. సన్నని పలుకులు క్షణాల్లో సిద్ధమవుతాయి. ❑


# ఆ మ్యాచ్ అహ్మదాబాద్‌లో ఆడబోం..

## వన్డే వరల్డ్‌కప్‌కు బిసిసిఐకి పిసిబి షరతులు!



**కరాచి:** భారత్ వేదికగాజరిగే వన్డే వరల్డ్‌కప్ అహ్మదాబాద్ మ్యాచ్‌ను మేం ఆడబోమని వేదికను మార్చాల్సిందేనని పాకిస్థాన్‌బోర్డు మళ్లీ పట్టుబట్టింది. హైబ్రిడ్‌మోడల్‌లో నిర్వహించాలని పట్టు నిలుపుకున్న పాకిస్థాన్ వన్డే వరల్డ్‌కప్ పరంగా కొన్ని ఆంక్షలుపెడుతోంది. వరల్డ్‌కప్‌కోసం బిసిసిఐ ఇప్పటికే షెడ్యూలు రెడీచేసింది. ఈ షెడ్యూలుప్రకటించేందుకు కూడా బిసిసిఐ సిద్ధంగా ఉంది. ఈ క్రమంలోనే ఐసిసికి షెడ్యూలు పంపింది. దీనిపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు అభ్యంతరాలు తెలిపింది. భారత్‌తో తాము ఆడే మ్యాచ్‌ను గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఆడేందుకు తాము సిద్ధంగాలేమని ఇన్ని రోజులు పిసిబి పట్టుపట్టింది. ఇపుడు మరో వేదికపైకూడా అసంతృప్తి వ్యక్తంచేసింది. వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ జట్టు ఆఫ్ఘనిస్థాన్‌తో మ్యాచ్‌ఆడాల్సి ఉంది. దీన్ని చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. అయితే ఈ వేదిక మార్చాలని పిసిబి అంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌ను చెన్నైలో ఎదురోడానికి తాము సుముఖంగా లేమని పిసిబి చెబుతోంది. ఆఫ్ఘన్ స్పిన్‌బౌలింగ్ బలంగా ఉండటంవల్లనే పిసిబి భయపడుతోందని తెలుస్తోంది. ఈటోర్నీలో బెంగళూరు వేదికగా ఆస్ట్రేలియాను పాక్ ఎదుర్కొంటుంది.

ఈ వేదికను కావాలంటే చెన్నైకి మార్చాలని ఆఫ్ఘన్ మ్యాచ్‌ను బెంగళూరుకు మార్చాలని పిసిబి డిమాండ్‌చేస్తోంది. బిసిసిఐ ఇచ్చిన షెడ్యూలు ముసాయిదాను సెలక్టర్లు, నిపుణులకు పిసిబి పంపించింది. వాళ్లు కొన్ని మ్యాచ్‌లు వేదికల పరంగా అసంతృప్తి వ్యక్తంచేసారని పిసిబి అధికారులు చెపుతున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో చేపాక్‌లో ఆస్ట్రేలియాతో బెంగళూరులోజరిగే మ్యాచ్‌లపై ముఖ్యంగా సెలక్టర్లు అసంతృప్తి వ్యక్తంచేసారు. అందుకే ఈ వేదికలు రెండింటినీ మార్చాలని బిసిసిఐని అడగాలని అనుకుంటున్నట్లు తెలిపారు. పాక్ మ్యాచ్‌ను బెంగళూరుకు, ఆసీస్ మ్యాచ్‌ను చెన్నైకి మార్చాలని అడగాలని వారు సూచించినట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి.



# నేనైతే పాక్‌టీమ్‌ను భారత్‌కు పంపను

## వన్డే వరల్డ్‌కప్‌పై పాక్‌మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్

**రావల్పిండి:** భారత పాకిస్థాన్‌మధ్య చాలా ఏళ్లుగా ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడంలేదు. రాజకీయ ఉద్రిక్తతలే ఇందుకుకారణం. కేవలం ఐసిసి మెగా టోర్నీల్లో మాత్రమే రెండు జట్లు తలపడుతున్నాయి. 2008లో భారత్ చివరిగా పాకిస్థాన్‌లో పర్యటించింది. అనంతరం పాక్‌జట్టు భారత్‌లోరెండుసార్లు పర్యటించగా మన టీమ్ అక్కడికి ఒక్కసారి కూడావెళ్లలేదు. 2023 ఆసియాకప్ పాకిస్థాన్‌లోజరగాల్సి ఉన్నా తాము పాక్‌లో పర్యటించబోమని భారత్ చెప్పింది. దనీఇతో ఆటోర్నిన హైబ్రిడ్‌మోడల్‌లో నాలుగు మ్యాచ్‌లు పాక్‌లోను, తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలోనలు నిర్వహిస్తున్నారు. బిసిసిఐ వ్యవహారశైలి హేతుబద్ధంగా లేదని పాక్‌మాజీ ఆటగాడు జావెద్ మియాందాద్ కీలక వ్యాఖ్యలుచేసాడు.

టీమిండియా పాక్‌లో పర్యటించేందుకు బిసిసిఐ అంగీకరించకపోతే వన్డేప్రనపంచకప్ మ్యాచ్‌లు ఆడేందుకు వెళ్లవద్దన్నాడు. 2012లో పాకిస్థాన్ జట్టు భారత పర్యటనకువెళ్లింది. 2016లో కూడా పర్యటించింది. ఇపుడు ఇక్కడికి రావడం భారత్ వంతు. నాకు నిర్ణయం తీసుకునే అధికారం ఉంటే పాక్‌భారత్‌లో ఏమ్యాచ్ ఆడేందుకు అనుమతించను. ప్రపంచకప్ ఆడేందుకు కూడా వెళ్లనివ్వనని అన్నాడు. మేం భారత్‌లో ఆడేందుకు నిరంతరం సిద్ధంగా ఉంటామని, కానీ వారినుంచే సానుకూల స్పందన ఉండదని అన్నాడు. పాకిస్థాన్ క్రికెట్‌పెద్దదని, ఇప్పటికే నాణ్యమైన ఆటగాళ్లను తయారుచేస్తున్నామని, కాబట్టి మేం భారత్‌కువెళ్లక పోయినా దానివల్ల మాకు ఎలాంటి నష్టం ఉండదని జావెద్ వ్యాఖ్యానించాడు. క్రికెట్ అనేది ప్రజలను ఒకచోట చేర్చేక్రీడ అని క్రీడల్లో రాజకీయ అంశాలు ప్రధానం కాకూడదని ఆన్నాడు.

# ఉదారత చాటుకున్న ఫుట్‌బాల్ కప్ విజేత టీమ్!



**భువనేశ్వర్:** ఇంటర్‌కాంటినెంటల్‌ఫుట్‌బాల్‌కంప్‌గెలిచిన భారత ఫుట్‌బాల్ టీమ్ కప్ గెలవడంతోపాటు తన ఉదారతను కూడా చాటిచెప్పింది. ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్‌కప్ ఫైనల్‌లోభారత్ ఘనవిజయం సాధించడంతో ఒడిశా ప్రభుత్వం సునీల్‌ఛేత్రి జట్టుకు కోటి బహుమతిగా ప్రకటించింది. అయితే ఇదే రాష్ట్రంలో ఇటీవల గోరరైలుప్రమాదంచోటుచేసుకుని 280 మందికిపైగ ఆమృతిచెందా భారీ సంఖ్యలో ప్రయాణీకులు గాయపడ్డ విషయం తెలిసిందే. దీనితో తమకు ప్రకటించిన బహుమతినుంచి 20 లక్షలను రైలుప్రమాద బాధిత కుటుంబాలకు ఇవ్వాలని ఫుట్‌బాల్ జట్టునిర్ణయించిందని టీమ్‌ప్రకటించింది. మాజట్టుగెలిచినందుకు నగదు బహుమతిప్రకటించిన ఒడిశా ప్రభుత్వానికి కృతజ్ఞతలని అయితే ఇదే సమయంలో మేం అందులోనుంచి 20 లక్షలను రైల్వేప్రమాద బాధితులకు అందించాలనుకుంటున్నట్లుడ్రెస్సింగ్‌రూమ్‌నుంచి తీసుకున్న సమిష్టినిర్ణయం అని భారత ఫుట్‌బాల్‌జట్టు ట్వీట్‌చేసింది. ఆదివారం జరిగినఫైనల్స్‌లో 2-0గోల్స్‌తో లెబనాన్‌ను ఓడించింది.



# ఒక్క మ్యాచ్ ఓడితేనే కెప్టెన్సీ మార్చాలా?

## ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ విస్మయం

**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ జట్టు ఓటమితో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను మార్చేస్తారన్న ప్రచారంపై ఆసీస్ మాజీ కెప్టెన్‌మైకేల్‌క్లార్క్ విస్మయం వ్యక్తంచేసాడు. ఒక్క మ్యాచ్ ఓడిపోగానే రోహిత్‌ను చెత్తకెప్టెన్ అనడం కరెక్ట్ కాదని క్లార్క్ అన్నాడు. నేనైతే రోహిత్‌పైనే నమ్మకం ఉంచుతానని ఆతడు మంచి కెప్టెన్ అని అన్నాడు. తన అగ్రెసివ్ విధానం నాకు ఎంతో ఇష్టం అన్నాడు. ఎంత పాజిటివ్‌గా ఉంటాడో అంతే పాజిటివ్‌గా ఆడతాడని అన్నాడు. ఐపిఎల్‌లో కెప్టెన్‌గా ఆతని సక్సెస్ చూడాలని క్లార్క్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా గెలవలేదనే కారణంతో జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ పనికిరాడని అనడం సమంజసంకాదని వరుసగా రెండోసారి భారత జట్టు ఫైనల్‌చేరిందన్న అంశం మరిచిపోకూడదన్నాడు. అదికూడా టెస్టుల్లో ఈఫీట్‌సాధించడం అంత ఈజీ కాదని గత నాలుగేళ్లలో ఈటీమ్ ఆడిన టెస్టులుచూస్తేనే వాళ్లు ఎంతగొప్పగా ఆడుతున్నారో అర్థం అవుతుందని వన్డేవరల్డ్‌కప్ కూడా ఉన్న నేపథ్యంలోజట్టులో నిలకడ ముఖ్యమని క్లార్క్ హితవుచెప్పాడు.

# గాయం చూసికూడా జరిమానా వేస్తారా?

## మొయిన్ ఆలీకి ఫైన్‌పై ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్

**లండన్:** యాషెస్ సిరీస్ తొలిటెస్టులో ఇంగ్లండ్ వెటరన్ ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీపై ఐసిసి భారీ జరిమానా విధించింది. మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా విధించింది. గతంలో టీమిండియా స్పిన్నర్ రవీంద్రజడేజాకు కూడా అలాగే ఐసిసి ఫైన్‌వేసింది. ఈ సిరీస్‌కోసం రిటైర్‌మెంట్ వెనక్కుతీసకున్న మొయిన్ ఆలీ మంచి బౌలింగ్‌తో రెండు వికెట్లు తీసాడు. రెండోరోజు ఆటలో తన వేలికి నొప్పిపుట్టకుండాస్ప్రే కొట్టుకున్నాడు. దీనితో అది ఐసిసి నిబంధనల్లో లెవల్ వన్ తప్పుగా భావించిన అంపైర్లు మ్యాచ్‌ఫీజులో 25శాతం జరిమానా వేసారు. అయితే ఇలా ఆతడికి ఫైన్ వేయడం సరికాదని ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ బ్రాడ్‌హాగ్ అన్నాడు. ఆలీ కావాలంటే డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లి స్ప్రేకొట్టుకని రావచ్చుని, అతనేం కావాలనిక్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఏమీచేయలేదని హాగ్ అన్నాడు.

# రోహిత్ వారసుడి ఎంపిక ఇలాగేనా?

## బిసిసిఐపై మాజీ సెలక్టర్ వెంగ్ సర్కార్ మండిపాటు



**ముంబయి:** ఐసిసి ట్రోఫీ కోసం భారత్ నిరీక్షిస్తోంది. ఇప్పటివరకూ 2013 తర్వాత ఒక్క ఐసిసి టైటిల్‌కూడా నెగ్గలేదు. వరుసగా రెండోసారి కూడా ఓటమి పాలయింది. ద్వైపాక్షిక సిరీస్‌లో సత్తా చాటుతున్నా ఐసిసి నాకౌట్లలో భారత్ జట్టు తడబడుతుండటం పట్ల కొంత కాలంగా చర్చనడుస్తోంది. టీమిండియా మాజీ సెలక్టర్ 1983 వరల్డ్‌కప్ గెలిచిన జట్టులో సభ్యుడయినదిలీప్ వెంగ్ సర్కార్ భారత జట్టు వైఫల్యాల పట్ల జట్టును నడుపుతున్న తీరుపట్ల తీవ్రంగా నిరాశచెందారు. రోహిత్ శర్మకు సరైన వారసుడిని తయారుచేయలేక పోయారంటూ గత కొన్నేళ్లుగా సెలక్టర్ల తీరుపై వెంగ్ సర్కార్ మండిపడ్డారు. దురదృష్టం ఏంటంటే గత ఆరేడేళ్లుగా సెలక్టర్లలో విజన్ ఆటగురించి లోతైన పరిజ్ఞానం క్రికెట్ సెన్స్ కనిపించలేదని, ప్రధాన ఆటగాళ్లు అందుబాటులో లేకపోతే ఒకేసారి ఒకటికంటే ఎక్కువ పర్యటనలు చేయాల్సి వస్తే సీనియర్ ఆటగాడైన శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌చేసారు. భావి కెప్టెన్‌ను తీర్చిదిద్దడం ఇలాగేనా అని వెంగ్‌సర్కార్‌ప్రశ్నించారు. బిసిసిఐ ప్రపంచంలోనే ధనిక క్రికెట్‌బోర్డుఅని సరిగా ముందుకువెళ్లలేకపోయిందన్నాడు. ఎవరినీ తీర్చిదిద్దలేదు. ఒప్రణాళిక లేకుండా వ్యవహరించారన్నాడు. మన బెంచ్ బలం ఎక్కడుంది. ఐపిఎల్ నిర్వహించడం మీడియా హక్కులరూపంలో కోట్లు సంపాదించడం ఇదేనా పెద్ద ఘనత అని వెంగ్ సర్కార్ ఎద్దేవాచేసారు.

# వాణిజ్యం

# నిలకడగా పసిడి ధరలు

**ముంబై, జూన్ 19:** మహిళలకు అత్యధిక ప్రియమైన వాటిలో పసిడి ఒకటి. బంగారం కొనుగోలుకు మహిళలు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. ఇక పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం కొనుగోలు మరింత ఎక్కువైంది. సోమవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.60,110గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,100గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,450గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,490గా ఉంది. న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,260గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,260గా ఉంది. కోల్‌కతాలో బంగారం 22 క్యారెట్ల ధర రూ.55,100లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల బంగారం ధర రూ.55,150గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,610గా ఉంది. హైదరాబాద్‌లో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,100గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,100గా ఉంది. విశాఖపట్నం, విజయవాడలో 22 క్యారెట్ల 55,100లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.60,100గా ఉంది. ఇక వెండి ధర ముంబైలో కేజీ ధర రూ.73,500లుగా ఉండగా, చెన్నైలో రూ.78,800లుగాఉంది. ఢిల్లీలో వెండిధరరూ.73,500లుగా ఉండగా, కోల్‌కతాలో వెండి ధర రూ.73,500లుగా ఉంది. బెంగళూరులో వెండి ధర కేజీ రూ.74,750గా ఉండగా, హైదరాబాద్‌లో వెండి ధర కేజీ రూ.73,500, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి ధర రూ.78,800లుగా ఉన్నాయి.




# లగ్జరీ కార్ల టైర్ల కంపెనీపై నియంత్రణ నిలిపివేత

**చైనా, జూన్ 19:** ఐరోపా సమాఖ్యలోని కీలక దేశమైన ఇటలీకి చెందిన లగ్జరీ కార్ల టైర్ల తయారీ సంస్థ పిరెల్లీ విషయంలో చైనాకు ఎదురుదెబ్బ తగిలింది. చైనా ప్రభుత్వ కంపెనీ సినోకెమ్‌కు మిలన్ కేంద్రంగా పనిచేసే పిరెల్లీలో 37 శాతం వాటాలున్నాయి. ఈ నేపథ్యంలో సినోకెమ్ నియంత్రణాధికారాలను ఇటలీ నిలిపివేసింది. ఇప్పటికే పశ్చిమ దేశాలకు చైనాకు మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరిన నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ చైనాలో పర్యటిస్తున్నారు. అదే సమయంలో ఇటలీ ఈ చర్యను తీసుకోవడం విశేషం. ఈ పరిణామాలపై పిరెల్లీ పెట్టుబడిదారులకు ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం కంపెనీ మాజీ సిఇఒ, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ మార్కో ట్రోంచెట్టీకి చెందిన కామ్‌ఫిన్‌కంపెనీ మాత్రమే సిఇఒ అభ్యర్థులను నామినేట్ చేస్తుందని పేర్కొంది. ఈ కంపెనీలోని కార్పొరేట్ కార్యనిర్వహణలో చేసే ఎటువంటి మార్పులైనా ప్రభుత్వ పరిశీలన తర్వాతే జరగాలని ఆదేశించింది. పిరెల్లీలో చైనాకు చెందిన కంపెనీలకు దాదాపు 49శాతం వాటాలు న్నాయి. కంపెనీ ప్రస్తుత షేర్‌హోల్డర్ విధానాలను మార్చాలని భావిస్తున్నట్లు ప్రధాన వాటాదారు అయిన సినోకెమ్ ఇటలీ ప్రభుత్వానికి మార్చిలో సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇటలీలోని గోల్డెన్ పవర్ ప్రొడ్యూసర్ నిబంధనల కింద ఈ ఒప్పందాన్ని ప్రధాని జార్జియో మిలోని పరీక్షించారు. ఇటలీకి వ్యూహాత్మకంగా కీలకమైన కంపెనీలను రక్షించేందుకు గోల్డెన్‌పవర్ ప్రొడ్యూసర్ నిబంధనలను వాడతారు. పిరెల్లీని 2015లో 7.1 బిలియన్ యూరోలకు కొందరు ఇన్వెస్టర్ల బృందం కొనుగోలు చేసింది. దీనిలో కెమ్‌చైనా, కామ్‌ఫిన్ కంపెనీలు కూడా ఉన్నాయి. ఆరెల్ల తర్వాత కెమ్‌ఫిన్ చైనా ప్రభుత్వ రంగ కంపెనీ సినోకెమ్‌లో విలీనమైంది. దీంతోపాటు ప్రభుత్వ రంగానికి చెందిన సిల్క్ రోడ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు కూడా పిరెల్లీలో 9శాతం వాటా ఉంది.



# పిఎస్‌యుల నుంచి కేంద్రానికి భారీ డివిడెండ్




**ముంబై, జూన్ 19:** 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం 67 లిస్టెడ్ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రికార్డుస్థాయిలో డివిడెండ్‌ను పొందే అవకాశం ఉంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో అందుకున్న రూ.50,583 కోట్ల డివిడెండ్ కంటే ఈ సారి 24.7 శాతం ఎక్కువగా రూ.63,056 కోట్లను పొందవచ్చని బిజినెస్ స్టాండర్డ్ నివేదిక తెలిపింది. ఇది కరోనా మహమ్మారి యేడాదిలో ప్రభుత్వం అందుకున్న రూ.29,049 కోట్ల కంటే రెండింతలు ఎక్కువ కావడం విశేషం. ప్రస్తుతానికి గెయిల్ ఇండియా, హిందుస్థాన్ కాపర్, బాల్మెర్ లారీలతో సహా పలు పిఎస్‌యులు ఇంకా తుది ఈక్విటీ డివిడెండ్‌ను ప్రకటించకపోవడంతో మొత్తం ఎంత డివిడెండ్ కేంద్ర ప్రభుత్వానికి అందనుందనే దానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం అందుకోబోయే మొత్తం డివిడెండ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వాటాయే దాదాపు రూ.18వేల కోట్లు ఉంటుందని అంచనా. ఇది అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో పొందిన రూ.11,525 కోట్ల కంటే 56శాతం ఎక్కువ. కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్ సంస్థలు రూ.45 వేల కోట్ల వరకు అందచేయనున్నాయి. ఇది అంతకుముందు ఇచ్చిన దాని కంటే 15,4శాతం అధికమని నివేదిక పేర్కొంది.

# మార్కెట్లకు ఎఫ్‌పిఐల జోరు

**న్యూఢిల్లీ, జూన్ 19:** భారత్ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు వరుసగా నాలుగో నెలలోనూ పెట్టుబడులను కొనసాగించారు. భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి సానుకూలంగా ఉండడంతో ఎఫ్‌పిఐలు జూన్‌లో ఇప్పటివరకు రూ.16,405 కోట్ల విలువైన నిధులు భారత్ మార్కెట్లలో ఉంచారు. గత నెలలో తొమ్మిది నెలల గరిష్టం రూ.43,838 కోట్లు, అంతకుముందు ఏప్రిల్‌లో రూ.11,631 కోట్లు, మార్చిలో రూ.7,936 కోట్ల విలువైన షేర్లను ఎఫ్‌పిఐలు కొనుగోలు చేశారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతకుముందు



జనవరి-ఫిబ్రవరి మధ్య కాలంలో ఎఫ్‌పిఐలు రూ.34వేల కోట్లకుపైగా వెనక్కి తీసుకున్నారు. ప్రస్తుత ఎఫ్‌పిఐల పెట్టుబడుల ధోరణిని పరిశీలిస్తే ఎఫ్‌పిఐలు మరికొంత కాలం పాటు భారత మార్కెట్లపై విశ్వాసాన్ని కొనసాగిస్తారని ఒక నివేదిక తెలిపింది.


# బెటర్‌డాట్‌కామ్‌లో ఉద్యోగాల కోత

**ముంబై, జూన్ 19:** లేఆఫ్స్ పేరు వింటుంటేనే ఉద్యోగులు హడలిపోతున్నారు. గతంలో కేవలం ఐటి కంపెనీలకే పరిమితమైన ఈ పేరు, ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలనూ వణికిస్తోంది. దిగ్గజ కంపెనీలు కూడా ఆర్థిక మందగమనం పేరిట ఉద్యోగులపై వేటు వేస్తూ, ఖర్చులు తగ్గించుకుంటూనే ఆదాయం పెంచుకుంటున్నాయి. తాజాగా బెటర్‌డాట్‌కామ్ 4వేల మందికి ఉద్వాసన పలికడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బెటర్‌డాట్‌కామ్ సిఇఒ జూమ్ కాల్ ద్వారా ఉద్యోగులను తొలగించిన నెలరోజుల్లోనే కంపెనీలో మళ్లీ లేఆఫ్‌లు ప్రారంభమైనట్లు నివేదికలు వెలువడ్డాయి. ఇప్పటివరకు యుఎస్, ఇండియాలో దాదాపు 4వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు సిఇఒ ప్రకటించారని తెలిసింది. తాజా తొలగింపుల రౌండ్‌లో బెటర్‌డాట్‌కామ్ తన మొత్తం రియల్ ఎస్టేట్ బృందాన్ని తొలగించినట్లు టెక్నాలజీవ్ తెలిపింది. తమ యూనిట్‌ను కూడా మూసివేసినట్లు వెల్లడించింది. అయితే ఈ దఫా ఉద్యోగాల కోతలో ఎంతమందికి పింక్ స్లిప్‌లు ఇచ్చారో మాత్రం స్పష్టంగా తెలియచేయలేదు. ఈ మార్ట్‌గేజ్ సంస్థ కూడా ఇన్-హౌస్ నుంచి భాగస్వామ్య ఏజెంట్ మోడల్‌కు మారాలని యోచిస్తున్నట్లు మీడియా నివేదికలు కూడా స్పష్టం చేశాయి. కొన్ని నెలల క్రితం బెటర్‌డాట్‌కాం సిఇఒ జూమ్‌కాల్ ద్వారా 900 మంది ఉద్యోగులను తొలగించారు. దీంతో ఆయనపై పలు విమర్శలు వచ్చాయి. యేడాది తర్వాత కంపెనీ ప్రతి ఒక్కరికీ స్వచ్ఛందంగా నిష్క్రమించడానికి లేదా తొలగించడానికి ఒక ఆప్షన్ ఇచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా 4వేల మంది వరకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది.




## రేటింగ్ అప్‌గ్రెడేషన్‌కు భారత్ కసరత్తు

**ముంబై, జూన్ 19:** ప్రపంచమంతా ఆర్థిక అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్న వేళ ఇండియా ఓ బ్రైట్ స్పాట్ అంటూ పలు అంతర్జాతీయ సంస్థలు కొనియాడాయి. అయితే ఆ పొగడ్తల వెనుక పలు కారణాలు ఉంటాయనడంలో సందేహం లేదు. కానీ ఇటీవల పలు రేటింగ్ సంస్థలు భారత్‌పై తమ దృక్పథాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రేటింగ్ పెంపు కోసం భారత అధికారులు మూడీస్‌ను సంప్రదించినట్లు కూడా తెలిసింది. అంతర్జాతీయ విపణిలో ఇండియాకు మంచి ఇమేజ్ ఉంది. కానీ దానిని ఉపయోగించి క్రెడిట్ రేటింగ్‌లను అప్‌గ్రేడ్ చేయడానికి ఏజెన్సీలను మాత్రం ఒప్పించలేకపోయింది. భారత బలాలను గుర్తించినప్పటికీ, ఇండియాకు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ బిఎఎ3 రేటింగ్‌ను ఇచ్చింది. ఫిచ్, ఎస్అండ్‌పి కూడా అదే బాటలో బిబిబి-రేటింగ్‌ను నిర్ణయించాయి. ఇది అత్యల్ప పెట్టుబడి గ్రేడ్‌ను సూచిస్తుంది. మూడీస్ ఎగ్జిక్యూటివ్‌లను కలిసినప్పుడు భారత ప్రభుత్వ అధికారులు మరియు చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ రేటింగ్ అప్‌గ్రేడ్ కోసం విజ్ఞప్తి చేసినట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో ఏజెన్సీని ఒప్పించేందుకు బడ్జెట్, పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలు, రుణాలను కీలక అంశాలుగా ప్రస్తావించినట్లు, ఇతర ఆర్థిక వ్యవస్థలు ఇండియా కంటే ఎక్కువగా రేట్ చేయబడడంతో సానుకూల నిర్ణయం వస్తుందని భావిస్తున్నారని పేర్కొంది. 2023లో ఆర్థిక వృద్ధి 7.2 శాతానికి చేరుకోవడం, గత నెల అంచనాలు 6.1శాతాన్ని మించడంతో మూడీస్ తన నిర్ణయం మార్చుకుంటుందని ఆశిస్తున్నారు. అయితే మూడీస్ ఉపయోగించిన గణాంకాలను ప్రశ్నించడం, ఇండియాని ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచూడడం వంటివి చేయలేదని తెలుస్తోంది. నగదు ప్రవాహాన్ని పెంచడానికి క్రెడిట్ రేటింగ్స్ ముఖ్యమని ప్రధాన ఆర్థిక సలహాదారు పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.